సాహితి
గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

25-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 355, పేజీలు : 12 వెల : 6.50

అయోధ్య మందిరంలో మరో రెండు రాముని విగ్రహాలు

పిఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్ పథకాల్లో మార్పులు

9లో

Government of India
5G
మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి
మన సంకల్పం వికసిత భారత్
మోదీ ప్రభుత్వ గ్యారెంటీ
దేశంలోని నలుమూలలకూ వేగవంతమైన హైస్పీడ్ ఇంటర్నెట్ అనుసంధానత
ప్రపంచంలోనే వేగవంతమైన 5G నెట్‌వర్క్ విస్తరణ భారత్‌లో
CBC 22201/13/0211/2324

## డిగ్రీ కాలేజీల్లో 290 పోస్టుల భర్తీ ఆరంభం

### ఫిబ్రవరి 13 దాకా దరఖాస్తులకు అవకాశం

**విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో డిగ్రీ కళాశాలల్లో290 లెక్చరర్ పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానున్నది. అర్హులైన అభ్యర్థులు ఎపిపిఎస్సీ వెబ్‌సైట్ ద్వారా ఫిబ్రవరి 13 అర్ధరాత్రి 11.59 గంటల వరకు హెచ్‌టిటిపిఎస్://పిఎస్‌సి.ఎపి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.గతేడాది డిసెంబర్ 30న మొత్తం240 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా..తాజాగా మరో50పోస్టులను పెంచుతూ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు.
సబ్జెక్టుల వారీగా పోస్టుల ఖాళీలు బయెటెక్నాలజీ 4,బోటనీ,20,కెమిస్ట్రీ23,కామర్స్ 40,కంప్యూటర్ అప్లికేషన్స్ 49, కంప్యూటర్ సైన్స్ 48, ఎకనామిక్స్ 15, ఇంగ్లీష్ 5,హిస్టరీ15, మేథమేటిక్స్ 25, మైక్రో బయోలజీ 4,పొలిటికల్ సైన్స్ 15,తెలుగు7,జువాలజీ 20 చొప్పున మొత్తం290 పోస్టులను భర్తీ చేయనున్నారు.వేతనం పరంగా ఈ పోస్టులకు ఎంపికైన వారికి నెలకురూ.57,700-రూ.1,82,400 వరకు వేతనం ఉంటుంది.వయో పరిమితిని విషయాన్ని గమనిస్తే 2023 జులై1 నాటికి అభ్యరుల వయస్సు 42 ఏళ్లు మించరాదు. ఎస్సీ,ఎస్టీ,బీసీ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్ళు, దివ్యాంగులకు పదేళ్లు,ఎక్స్ సర్వీస్‌మెన్,ఎన్‌సీసీ కేటగిరికి చెందినవారికి మూడేళ్లచొప్పున వయో ≫2

# నిరాటంకంగా ఉచిత విద్యుత్తు

## వ్యవసాయ రంగంలో విప్లవాత్మక సంస్కరణలు

### పంట పెట్టుబడి సాయంతో పాటు ప్రకృతి విపత్తులలో పరిహారం: సిఎం జగన్



**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఇందుకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఆదాయ వనరుల్లో ప్రధానమైనదిగా వున్న వ్యవసాయం మరింత శక్తివంతం కావాలన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించే విధంగా వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. రాష్టానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన ఆర్థిక వనరుగా వ్యవసాయరంగాన్ని తీర్చిదిద్దాలని భావిస్తోంది. ఇప్పటికే రాష్ట్ర ఆదాయ వనరుల్లో అగ్రగణ్యంగా ఉంది.
ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలు,ఇ- క్రాపింగ్, బహు ళార్థక ప్రయోజన కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.విత్తనం నుంచి నాణ్యమైన పంట ఉత్పత్తి,మార్కెటింగ్ బాధ్యతల్లో ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుంది.50శాతం రాయితీపై కిసాన్ డ్రోనులను అందిస్తోంది. కేంద్రీకరించారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంగాన్ని అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలకా సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తుకు ఇబ్బంది లేకుండా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు.ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది. అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు.
గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం చేసిందన్నారు.తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు.ఉచిత విద్యుత్తు,మోటార్లు బిగింపు,రైతులకు అవగాహన తదితరంశాలపై సిఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు. గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తామ్తని ప్రకటించి అందుకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. రైతు అవసరాలకు ఏనాడు సక్రమంగా విద్యుత్తును సరఫరా చేయలేదన్నారు,రాత్రి సమయాల్లో విద్యుత్తు ఇస్తామనడంతో చేలకు నీరు పెట్టేందుకు వెళ్లి రైతులు నానా ఇబ్బందులు పడేవారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ పరిస్థితులను పాదయాత్ర సమయంలో తాను స్వయంగా చూసానన్నారు.ఎన్నికల ప్రణాళికలోను తాము వ్యవసాయానికి పగటి పూట తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును అందిస్తామని ప్రకటించామన్నారు. అన్నట్లుగా ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. రైతులకు గతప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీమొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655కోట్లు ≫2

## లోకేష్ రెడ్‌బుక్ కేసు విచారణ 30కి వాయిదా

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం ప్రభుత్వహయాంలో కుంభకోణాలపై కేసుల దర్యాప్తును ప్రభావితం చేసేలా కీలక సాక్షులను భయభ్రాంతులకు గురిచేసేలా నారా లోకేష్, అధికారులను బెదరిస్తున్నారన్న సిఐడి పిటిషన్‌పై విచారణను విజయవాడ ఎసిబి కోర్టు ఈ నెల 30కి వాయిదా వేసింది. గతంలో ఆయన ఇచ్చిన 41ఏ నోటీసులకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని సిఐడి అధికారులు న్యాయ స్థానంలో పిటిషన్ దాఖలు చేసారు. ≫2

## 'జనసేన'కు గ్లాసు గుర్తు ఖరారు

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీకి గాజు గ్లాసును గుర్తుగా ఖరారు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు విడుదల చేసింది.. ఈ ఉత్తర్వులు ఈమెయిల్ ద్వారా జనసేనపార్టీ కేంద్ర కార్యాలయానికి అందాయి. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేనపార్టీ అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తును కేటాయించాల్సిందిగా ఎపి ఎన్నికలసంఘానికి కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీచేసింది.
గత సార్వత్రిక ఎన్నికలు, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపైనే జనసేన అభ్యర్థులు పోటీ చేసిన సంగతి విదితమే. ఈ ఉత్తర్వు కాపీలను పార్టీ లీగల్ సెల్ చైర్మన్ ఇవన సాంబశివ ప్రతాప్ బుధవారంపార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌కు అందజేశారు.



## పవన్‌తో కొణతాల భేటీ

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీలోకి చేరికలు ఊపందుకున్నాయి.. తాజాగా ఎస్వీబిసి మాజీ చైర్మన్ ప్రముఖ నటుడు పృధ్వీరాజ్, ప్రముఖ సినీ నృత్య దర్శకుడు షేక్ జానీ మాస్టర్ పార్టీలో చేరారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. ≫2

# నీటిలో తేలిన ఆధార్ కార్డులు!

### గిరిజనుల 236 ఆధార్ కార్డులు రాళ్లగెడ్డలో ప్రత్యక్షం

### ఈ ఘటనపై ఉన్నతధికారుల విచారణకు ఆదేశాలు

### హుకుంపేట పోస్టుమాస్టర్‌కు షోకాజ్ నోటీసులు జారీ

### కార్డులను ఆరబెట్టి గిరిజన లబ్ధిదారులకు అందజేత



రాళ్లగెడ్డలో నీటిలో పడేసి ఉన్న వాటిని తీస్తున్న వాలంటీర్

**పాడేరు/ హుకుంపేట,జనవరి24,ప్రభాతవార్త:** గిరిజనులకు సంబంధించిన ఆధార్ కార్డులు పోస్టల్ ద్వారా లబ్దిదారులకు అందించాల్సి ఉండగా హుకుంపేట తపాలా శాఖ పోస్టుమాస్టర్ విధులపట్ల ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాటిని ఆధార్ కార్డులను పంపిణీ చేయకుండా సమీపంలో ఉన్న రాళ్లగెడ్డలో పారేసిన సంఘటనపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ విచారణకు ఆదేశించారు. అంతేకాకుండా విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించిన హుకుంపేట పోస్టు మాస్టర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ సంబందిత వ్యవహారంపై హుకుంపేట మండల తహశీల్దార్ రాజ్యలక్ష్మి విచారణ జరిపించామన్నారు. రాళ్లగెడ్డలో గిరిజనులకు సంబందించిన ఆధార్ కార్డులు పారేయడంపై విచారణ జరిపి ఈ నివేదికను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్,హుకుంపేట పోలీస్ స్టేషన్,తపాలాశాఖ ఉన్నతధికారులను ఫిర్యాదు చేసినట్లు మండల తహశీల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు.వివరాల్లోకి వెళితే హుకుంపేట మండలం దిగుడుపుట్టు,డి.చింతలవీధి,గత్తూం,దాలిగుమ్మడి,జీలుగుపుట్టు,శోభకోట,మర్రిపుట్టు,బారాపల్లి,బారామసి,కుంతుర్ల గ్రామాలకు చెందిన 236 ఆధార్ కార్డులు హుకుంపేట పోస్టల్ బ్రాంచ్ పోస్టాఫీసుకు వచ్చాయి. అయితే వీటిని సంబందిత గిరిజనులకు పోస్టల్ సిబ్బంది ద్వారా ఆయా గ్రామాలకు వెళ్లి డెలివరీ చేయాల్సి ఉంది.
అయితే పోస్టు మాస్టర్ విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడే ఆధార్ కార్డులను కొన్నిరోజులు పోస్టాఫీసులో లబ్దిదారులకు పంపిణీ చేయకుండా ఎవరికీ తెలియకుండా హుకుంపేట రాళ్లగెడ్డలో వీటిని పారేయడంతో గెడ్డలో ప్రత్యక్షం అయ్యాయి. ఈ కార్డులు గెడ్డలో కొట్టుకుపోతాయనుకున్నారు. అయితే మరుసటి రోజు హుకుంపేటకు చెందిన వాలంటీర్ హరి బహిర్భూమికి వెళ్లగా గెడ్డలో కొన్ని కొట్టుకుపోతూ,నీటిలో పడి ఉన్న ఆధార్ కార్డులను గుర్తించి వాటిని కొంతమంది సహకారంతో నీళ్లలో నుంచి బయటకు తీసారు. దీంతో ఆధార్ కార్డులను పరిశీలించగామండలంలో ఉన్న ≫2



బుధవారం విశాఖలో మాట్లాడుతున్న షర్మిల

## ప్రభుత్వ కంపెనీలనూ అమ్మేస్తున్న జగన్

### టిడిపి, బిజెపితో కుమ్మక్కై రాష్ట్రాన్ని నాశనం చేసిన వైఎస్సార్సీ

### జగన్ పార్టీనుంచి కాంగ్రెస్‌లోకి రానున్న 120 మంది

### విశాఖలో మీడియాతో పిసిసి చీఫ్ షర్మిల

**విశాఖసిటీ, జనవరి 24 ప్రభాతవార్త:** బిజెపితో వైఎస్సార్సీ కంటికి కనిపించని పొత్తు అని, టిడిపి అందరికీ చెప్పుకుంటూ పెట్టుకున్న పొత్తు అని రెండు పార్టీల వారు బిజెపికి తొత్తులుగా మారి వారి భుజాలపై మోస్తూన్నారని ఎపిపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. బుధవారం ఆమె ఒక హోటల్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. ముందుగా కొంత మంది వైఎస్సార్సీ నుండి ముఖ్యనాయకులు ≫2

## చంద్రబాబు బెయిలుపై 'సుప్రీం'కు ప్రభుత్వం

**విజయవాడ,జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగు రోడ్డు కేసులో మాజీ ముఖ్యమంత్రి. టిడిపి అదినేత చంద్రబాబు బెయిల్‌పై ఎపి ప్రభుత్వం ఆశ్రయించింది. హైకోర్టు చంద్రబాబుకు బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేసింది.ఈ కేసులో ఆయన సాక్షులను ప్రభావితులను చేసే అవకాశం ఉన్నందున ముందస్తు బెయిల్ రద్దు చేయాలని కోరింది,ఇన్నర్ రింగు రోడ్డు కేసులో చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్నారు.ఆయన ఇన్నర్ రింగ్ రోడ్డు అంశంలో తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొందరు సన్నిహితులకు అనుకూలరీతిలో వ్యవహరించారని సిఐడి ఆరోపణ,ఆ క్రమంలోనే ఆయన ఉండవల్లిలో ఉంటున్న నివాసగృహాన్ని లింగమనేని రమేష్ అనే వాణిజ్య,స్థిరాస్థి వ్యాపారి నుంచి పొందారని సిఐడి అభియోగించింది.ఈ కేసులో ఆయనతో పాటు అప్పటి పురపాలకశాఖ మంత్రి పి,నారాయణ, ఆయన బంధువులు నిందితులుగా ఉన్నారు.ఈ వ్యవహారంలో హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేయడాన్ని సవాల్ చేసూనత సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. బెయిల్ రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం కోరింది.చంద్రబాబు ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో ఎపి హైకోర్టు బెయిల్ ఇచ్చింది.దానిపై సిఐడి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

**కోడికత్తి కేసులో శ్రీను బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్**

కోడికత్తి కేసులో నిందితుడు శ్రీను బెయిల్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. హత్యాయత్నం కేసులో నాలుగున్నరేళ్లకు పైగా నిందితుడు జైల్లో మగ్గుతున్నాడని. బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ గతంలో ఎస్ఐఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.
బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సీఎం జగన్ కోర్టుకు వచినచ సాక్ష్యం చెప్పకుండా విచారణ ప్రక్రియ ఆలస్యం అయ్యేలా చేస్తున్నారని. దీంతో నిందితుడు జైల్లోనే మగ్గుతున్నాడని పిటిషనర్ తరపు న్యాయవాది దర్మాసనం దృష్టికి తెచ్చారు. హత్యాయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యకినత ఇంతకాలం జైల్లో ఉండటం సరికాదని కోర్టును వివరించారు. వాదనలు విన్న దర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

# వేడెక్కుతున్న ఎన్నికల రాజకీయం

### నేడు షర్మిల, 29న చంద్రబాబు, 30న జగన్ ఏలూరు రాక

### వివిధ పార్టీల అగ్రనేతల పర్యటనలతో పెరిగిన ప్రచార హోరు

**ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు :** రాష్ట్రంలో ఎన్నికల రాజకీయం వేడెక్కింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన పార్టీలైన వైఎస్సార్సీ, టిడిపి, జనసేన పార్టీలు పోటా పోటీగా ఎన్నికల వ్యూహాలు అమలు చేస్తూ తమ సత్తా చాటుకుంటుంటే బిజెపి సైతం తనదైన శైలిలో రాష్ట్రంలో పురంధరేశ్వరి ద్వారా ప్రచార కార్యక్రమాలకు పదును పెట్టింది. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ సైతం తామేమి తక్కువ కాదంటూ రాష్ట్ర రాజకీయాల్లో నూతన మార్పులు తీసుకువచ్చేందుకు వైఎస్.రాజశేఖరరెడ్డి తనయు రాలు వైఎస్.షర్మిలను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నియమించి రాష్ట్ర రాజకీయాల్లో రసవత్తర పోరుకు తెరలేపింది. ఈ తరుణంలో రాష్ట్ర రాజకీయాల్లో కీలక భూమిక పోషించే ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఎన్నికల వాతావరణం జోరందుకుంది. ఇందులో భాగంగానే రాజకీయ పార్టీల అగ్రనేతలు ముందస్తు ఏలూరు జిల్లా పర్యటనలు తీవ్ర చర్చకు దారితీసి 2024వ సంవ త్సరం ఏప్రిల్ నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల రణరంగం తీవ్ర పోటీని తలపిస్తుందని చెప్పవచ్చు. ప్రధానంగా ఏలూరు జిల్లాలో ప్రధాన పార్టీల అగ్రనే తలు తరచు పర్యటనలు చేస్తూ బహిరంగ సభలు, సదస్సులు నిర్వహిస్తుండటం రాజకీయ నేతల్లో తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. ఇప్పటికే అధికార పార్టీ జిల్లాలో అసెంబ్లీ బరిలోకి దింపే ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి ఆయా నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పర్యటనలకు శంఖం పూరించి గత నాలుగున్నర సంవత్సరాలుగా వైఎస్సార్సీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పధకాలు ప్రజలకు వివరించి 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి అధికారం చేపట్టే విధంగా కృషి చేస్తుంది.
అదే విధంగా ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు సైతం తమ అభ్యర్థులను అధికారికంగా ఇంకా పూర్తిగా ప్రకటించకపోయినప్పటికీ అసెంబ్లీ నియో జకవర్గ ఇన్‌చార్జిలను నియమించి వారిని సైతం నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ అధికార పార్టీ పాలనపై విమర్శలు గుప్పిస్తూ ప్రజలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తుంది. వీటితో పాటు బిజెపి సైతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తమ పునాదులు వేసేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తుంది. అయితే ఎన్నికల కమీషన్ ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరుగుతాని స్పష్టం చేయడంతో ఏలూరు జిల్లలో పార్టీల అగ్రనేతలు సభలు నిర్వహించడానికి తేదీలు ఖరారు చేశారు. ఇందులో భాగంగానే ఈ నెల 25వ తేదీన ఏలూరు నగరంలో నూతన పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల తొలిసారి పార్టీ ముఖ్య నేతలతో ఎన్నికల సన్నాహక సదస్సు నిర్వహిస్తుండగా, 29వ తేదీన ఏలూరు జిల్లాలోని ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలో గల భీమడోలు గ్రామంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభ నిర్వహణకు టిడిపి నేతలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మరో వైపు ఈ నెల 30వ ≫2



ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు బుధవారం న్యూఢిల్లీలో నిర్వహించిన రిపబ్లిక్‌డే వేడుకలకు హాజరైన ప్రధాని మోదీ

# కాంగ్రెస్ పార్టీవి చెత్త రాజకీయాలు: సిఎం జగన్

**తిరుపతిరూరల్, జనవరి 24 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ చెత్త రాజకీయాలకు నాంది పలుకుతూ, కుటుంబంలోనే చీలిక తెచ్చి డర్టీ రాజకీయాలు చేయడం పార్టీ సాంప్రదాయమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం తిరుపతిలో జరిగిన ఓ మీడియా సంస్థ విద్యాసదస్సుకు ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యారంగంలో తమ ప్రభుత్వం తీసుకున్న అనేక మార్పులను వివరిస్తూ, అభివృద్ధి అంశాలను ప్రస్తావించారు. రాజకీయాల అంశానికివస్తే రాష్ట్రంలో చెత్తరాజకీయాలు నడుస్తున్నాయని, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో చీలిక తెచ్చి, తమ బాబాయిని వివేకానందరెడ్డిని మంత్రిగా చేసి, తమపైకే పోరాటానికి పావులా వాడారని విషయాన్ని గుర్తు చేశారు. చరిత్ర నుంచి గుణపాఠాలు నేర్చుకోని కాంగ్రెస్ మరోసారి తమపై తమ సోదరిని ప్రయోగించిందని, దేవుడే వారికి గుణపాఠం చెబుతారని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. ప్రతి పక్షాలన్నీ ఏకమై తమ ప్రభుత్వంపై కుట్రరాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. పేదరిక నిర్మూలనకు నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలన్న దృఢ సంకల్పంతో విద్యారంగంలో సమూలంగా మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. మనబడి నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రాథమిక విద్య నుండి ఇంగ్లీషు మీడియంను విద్యార్థులకు బోధిస్తున్నట్లు తెలిపారు. అమ్మఒడి ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంగ్లీషు మీడియంను ప్రాథమిక విద్య నుండి అమలు చేయాలన్న ఉద్దేశాన్ని కొందరు పెద్దలు వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. తాము ఎవరిపైన కక్ష పూరిత రాజకీయాలు చేయడం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విషయంలో కూడా చట్టం తన పని తాను చేసుకొంటూ వెళుతుందన్నారు.

# నిరాటంకంగా ఉచిత విద్యుత్తు

విద్యుత్తు రాయితీలను రైతులకు వెల్లడించిందన్నారు.నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు,నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు.ఉచిత సరఫరా,మీటర్ల అమరిక తదితరాంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు,నాలుగు దశాబ్దాలు పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. 10వేలమెగావాట్ల విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళిక, ఒప్పందం తదితరప్రక్రియలు చురుగ్గా ముందుకు సాగుతున్నాయన్నారు..క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు,గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు,మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు.వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రాన రైతులు అదనంగా ఒక్క రూపాయి కూడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు.దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు.విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు,.ఆ తరువాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు.ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారంపడదన్నారు.ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు..ఈ మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు.నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్ధమయ్యే విధంగా చెప్పాలన్నారు.ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ,మండల,డివిజన్.జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

# విచారణ 30కి వాయిదా

గతంలో 41ఏ నోటీస్ కింద సిఐడి విచారణకు హాజరైన సందర్భంగా విధించిన ఆంక్షలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించడం,ఈ కేసుల్లో కీలక సాక్షులుగా ఉన్న అధికారులు,న్యాయస్థానంలో వాంగ్మూలాలు ఇచ్చిన అధికారులు పేర్లను రెడ్‌బుక్‌లో రాసానన్నారు.
వారి సంగతి తేలుస్తానని లోకేష్ పలు మీడియా సంస్థలకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో బెదిరించిన విషయాన్ని ఆధారాలతో సహా నివేదించింది.రెడ్ డైరీ పేరుతో కీలక సాక్షులను బెదిరిస్తున్న లోకేశ్ అరెస్ట్ చేసేందుకు అనుమతించాలని పిటిషన్‌లో అభ్యర్థించింది.ఈ కేసులో జారీ చేసిన నోటీసులను తీసుకునేందుకు లోకేష్ విముఖత వ్యక్తం చేసారు.ఈ నోటీసులు అందించేందుకు వెళ్లిన సిఐడి అధికారులకు అందుబాటులోకి రాలేదు.దాంతో నోటీసులను పోస్టు లోకేష్ నివాసానికి పంపారు.ఆ నోటీసులను తీసుకునేందుకు లోకేష్ నిరాకరించారు.
నోటీసులను లోకేష్ మొబైల్ నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించినా కుడా ఆయన స్పందించలేదన్నారు.దాంతో ఆ విషయాన్ని కుడా సిఐడి అధికారులు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. న్యాయస్థానం ద్వారా నోటీసులు జారీ చేయాలని కోర్టు రిజిస్ట్రార్‌ను న్యాయమూర్తి ఆదేశించారు. లోకేష్‌గాని,ఆయన తరపున న్యాయవాదులుగాని విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని లోకేష్ తరపు న్యాయవాదులు ఏసీబీ న్యాయస్థానాన్ని కోరారు.ఈ కేసులో తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది.

# కొణతాల భేటీ

ఈసందర్భంగా వీరికి పార్టీ కండువాలు కప్పి పవన్ సాదారంగా ఆహ్వానించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ గెలుపుకోసం కృషిచేయాలని, పార్టీ విధానాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పవన్ సూచించారు.ఎన్నికల ప్రచారంలో చురుగ్గా ముందుకు వెళ్లాలని, పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్పంచుకోవాలనిచెప్పారు. ఈసందర్భంగా పృధ్వీరాజ్ తన కుటుంబసభ్యులను పవన్‌కు పరిచయం చేశారు.ఇదిలా ఉండగా మాజీ సీనియర్ నాయకుడు కొణతాలరామకృష్ణ బుధవారం జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించారు.



న్యూఢిల్లీలో రిపబ్లిక్‌డే వేడుకలకు సిద్ధమైన డిఆర్‌డిఒ శకటం

# అణగారిన వర్గాల అస్తిత్వాన్ని నిలిపేందుకే వారికి సంక్షేమంలో భాగస్వామ్యం: సజ్జల

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** అణగారిన వర్గాల అస్తిత్వాన్ని నిలిపేందుకు, సంక్షేమంలో వారిని భాగస్వామ్యులను చేసేందుకు సిఎం జగన్ ఎందరు ఎన్ని అడ్డంకు సృష్టించినా అడుగులు ముందుకు వేస్తుంటారని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్ల సంక్షేమ సంఘం 2024- డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి తన చిత్తశుద్ధి నిరూపించుకున్నారన్నారు.
పథకాలు, సంస్కరణల్లో సీఎం జగన్ బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసారు.అణగారిన వర్గాలను తీర్చిదిద్దిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. టిడిపి హయంలో పథకాలు కొందరికే దక్కేవన్నారు.సిఎం జగన్ అర్హులైన వారిని వెతికి మరీ ఇచ్చారన్నారు.ఈ నాలుగున్నర ఏళ్ళలో జరిగినంత సంక్షేమం స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జరుగలేదన్నారు.ఎన్నికలు జరుగబోతున్నాయి.మీ భవిష్యత్తు మారాలంటే, మీరంతా ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలి,ఏ చిన్న తేడా జరిగినా పేదలకు జరుగుతున్న మంచి దూరరమైపోతుంది.ప్రభుత్వం ఏమీ చేయడం లేదని విపక్షాలు విష ప్రచారం చేస్తున్నాయి.వారి అనుకూల ప్రసారమాధ్యమాలు రెచ్చిపోయి వ్యవహరిస్తున్నాయి. అభివృద్ధికి పబ్లిసిటి అవసరంలేదని సిఎం జగన్ భావించారు. ఎంఎల్‌సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ దళిత,బహుజన బంధువు సిఎం జగన్ ఉన్నారు.

# జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా గ్రామ, వార్డు సచివాలయాలు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా గ్రామ, వార్డు సచివాలయాలను మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. పంచాయతీ కార్యదర్శులు, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలను జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌లుగా గుర్తింపును ఇచ్చింది.

# వైఎస్ వివేకా హత్యకేసు నిందితుడు దస్తగిరికి బెయిల్ మంజూరు

**పులివెందుల, జనవరి 24, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్న షేక్ దస్తగిరికి కిడ్నాప్‌కేసుకు సంబంధించి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ విషయాన్ని దస్తగిరి తరపు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ వెల్లడించారు. ఎర్రగుంట్లలో ఓ ప్రేమ వ్యవహారంలో అమ్మాయిని కిడ్నాప్ చేశారన్న కేసులో దస్తగిరిని పోలీసులు అదుపులోకి తీసుకుని న్యాయస్థానంలో హాజరు పరిచారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు గత 86 రోజులుగా కడప జైలులో రిమాండ్‌లో ఉన్నారు. వేముల పోలీసుస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదైంది. ఈ కేసును అటాచ్ చేశారు. ఈ రెండు కేసులపైన సబ్‌జైలులో రిమాండ్‌లో ఉన్న దస్తగిరికి బెయిల్ మంజూరైంది.

# నీటిలో తేలిన ఆధార్ కార్డులు!

గిరిజన గ్రామాలకు చెందిన 236 మంది గిరిజనుల పేర్లతో ఆధార్ కార్డులు ఉన్నాయి.ఈ విషయంపై సంబంధిత అధికారులకు సమాచారం అందటంతో ఎంతో విలువైన ఆధార్‌కార్డులను లబ్ధిదారులకు అందించ కుండా గెడ్డలో పోస్టు మాస్టార్ పారేయడంతో ఉన్నతధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఈ ఘటనపై తీవ్ర స్థాయిలో స్పందించి విచారణకు ఆదేశించారు. రాళ్లగెడ్డలో పారేసిన ఆధార్ కార్డులను బయటకు తీసి ఈ కార్డులను ఆరబెట్టి సంబందిత గ్రామాలకు వెళ్లి ఆధార్ కార్డులను అందజేసారు.అయితే ఉద్దేశ పూర్వకంగానే పోస్టు మాస్టర్ రాళ్లగెడ్డలో ఆధార్ కార్డులను పారేసారని నిర్ధారణకు వచ్చినట్టు తెలిసింది.ఇదిలా ఉండగా ఆధార్ కార్డులను గెడ్డలో పడేసిన సంఘటనపై తపాలాశాఖ ఉన్నతధికారులు తీవ్రంగా పరిగణిస్తూ ఈఘటనపై బుధవారం హుకుంపేటవచ్చి విచారణ నిర్వహించి వెళ్లినట్టు తెలిసింది.ఆధార్‌కార్డు అన్నింటికీ ఆధారంగా ఉండటమే కాకుండా ప్రభుత్వ పధకాలు పొందటానికి ముఖ్యభూమిక పోషిస్తున్న ఈ కార్డులను పోస్టు మాస్టార్ ఈ విధంగా వ్యవహరించడం పట్ల పలువురు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:24/01/24

| DAY - SINGAM SERIES Dr No:223 | DAY - KUIL SERIES Dr No:223 |
|---|---|
| 1st Prize Rs.100000/- 294972 | 1st Prize Rs.100000/- 963856 |
| 2nd Prize Rs.7000/- 32840 | 2nd Prize Rs.7000/- 34904 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10761 25019 51959 51962 55842 | 09135 09626 21864 41239 47288 |
| 60194 80594 86232 94785 98565 | 49531 60888 65350 66586 96031 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0640 1367 2071 2794 4323 4568 5698 | 0866 4848 6354 6522 7208 7298 7870 |
| 6485 6543 9027 | 8807 9336 9868 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0152 1687 1826 3436 4214 4805 4866 | 1281 2158 2507 4276 4954 7052 7388 |
| 6863 6988 9491 | 8326 8380 8874 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0076 1295 2215 3544 5302 7366 9100 | 0028 1057 2683 5097 6201 7963 9520 |
| 0083 1298 2444 3710 5353 7597 9132 | 0070 1086 2714 5121 6323 8061 9552 |
| 0087 1325 2453 3791 5713 7815 9143 | 0197 1308 2859 5151 6422 8113 9558 |
| 0147 1378 2478 3830 5928 7905 9208 | 0336 1419 2995 5166 6458 8289 9599 |
| 0229 1411 2520 3967 5975 8107 9309 | 0353 1602 3283 5333 6549 8444 9686 |
| 0271 1431 2559 3984 6009 8142 9360 | 0416 1609 3348 5387 6626 8542 9728 |
| 0755 1452 2599 4489 6055 8225 9457 | 0474 1674 3512 5540 6884 8543 9799 |
| 0809 1513 2771 4624 6217 8226 9684 | 0492 1678 3701 5552 7233 8650 9916 |
| 0826 1602 2778 4679 6339 8242 9895 | 0524 1762 3707 5582 7270 8886 9931 |
| 0854 1794 2801 4800 6492 8356 9994 | 0610 1896 4219 5618 7490 9118 9959 |
| 0872 1951 2941 4826 6512 8437 | 0688 1913 4265 5801 7735 9142 |
| 1001 2047 3093 4858 6585 8546 | 0689 2155 4482 6039 7776 9184 |
| 1148 2159 3165 5193 6606 8618 | 0748 2391 4489 6056 7787 9421 |
| 1281 2198 3434 5206 7185 8622 | 0997 2474 4854 6104 7837 9462 |
| 1282 2203 3529 5298 7336 8900 | 1016 2622 4885 6186 7878 9504 |

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:24/01/24

| DAY - ROSA SERIES Dr No:223 | DAY - DEAR SERIES Dr No:223 |
|---|---|
| 1st Prize Rs.100000/- 651177 | 1st Prize Rs.100000/- 469647 |
| 2nd Prize Rs.7000/- 03683 | 2nd Prize Rs.7000/- 92803 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02200 03739 12703 13630 47068 | 07434 38155 38635 41038 48973 |
| 63301 68038 71503 78002 99056 | 54405 61444 62027 71186 86449 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0875 0961 2426 6658 7229 8387 8706 | 0404 2938 4232 4915 5109 5340 6560 |
| 8890 8989 9283 | 6796 8018 8267 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0470 1889 2284 4241 4396 5062 5277 | 1191 1425 3128 3832 4122 4812 7555 |
| 6549 8530 9441 | 8777 8897 9993 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0055 1624 2927 4618 6071 7729 9102 | 0093 1236 2179 3992 5311 6735 8788 |
| 0109 1798 3068 4633 6102 7812 9107 | 0137 1373 2207 4149 5432 6994 8901 |
| 0151 2049 3142 4852 6338 7887 9201 | 0160 1407 2268 4359 5522 7011 8923 |
| 0203 2085 3280 4888 6396 7920 9263 | 0228 1424 2275 4446 5575 7191 8972 |
| 0242 2189 3488 5064 6417 7975 9417 | 0301 1498 2306 4589 5576 7212 9223 |
| 0707 2253 3505 5352 6636 8032 9503 | 0446 1501 2411 4698 5809 7231 9411 |
| 0785 2329 3607 5404 6882 8122 9575 | 0476 1583 2498 4772 6121 7273 9452 |
| 0793 2359 3658 5434 6908 8155 9634 | 0534 1642 2654 4918 6181 7291 9553 |
| 0974 2489 3820 5563 7152 8328 9661 | 0571 1662 2714 4921 6255 7449 9643 |
| 1099 2505 3933 5710 7187 8573 9741 | 0924 1786 2838 4940 6357 7473 9717 |
| 1212 2520 4079 5759 7349 8686 | 0967 1789 3008 4953 6402 7501 |
| 1446 2581 4213 5919 7366 8728 | 0978 1891 3264 5071 6467 7624 |
| 1456 2583 4319 5936 7374 8772 | 1084 1901 3337 5078 6552 7659 |
| 1467 2588 4326 5950 7576 8925 | 1141 2050 3541 5111 6555 8096 |
| 1504 2842 4400 5988 7634 8938 | 1196 2125 3853 5215 6710 8481 |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:24/01/24

| DAY - THANGAM SERIES Dr No:223 | DAY - VAIRAM SERIES Dr No:82 |
|---|---|
| 1st Prize Rs.100000/- 867321 | 1st Prize Rs.50000/- 126117 |
| 2nd Prize Rs.7000/- 15781 | 2nd Prize Rs.7000/- 41708 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21079 38604 38847 49935 62925 | 06945 20366 24791 28512 57640 |
| 65481 67669 89686 97216 99128 | 60479 65805 73073 95986 96574 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0351 2454 3264 3273 4475 4906 5175 | 0189 0800 2207 2706 4026 4358 4548 |
| 5981 8976 9571 | 6464 7379 7990 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0418 2522 2781 4435 4979 5706 6740 | 0148 0238 3621 6528 6745 7007 7772 |
| 8091 8329 8421 | 9230 9263 9995 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0099 1216 2585 4399 5867 7769 8981 | 0247 1960 3876 5371 6731 7726 8937 |
| 0252 1291 2597 4423 6004 7839 9162 | 0351 2075 4038 5645 6770 7774 9021 |
| 0392 1485 2658 4445 6009 7872 9196 | 0522 2089 4092 5702 6779 7776 9305 |
| 0409 1512 2780 4491 6034 7917 9282 | 1049 2134 4115 5751 6901 7817 9477 |
| 0554 1622 2803 4588 6116 8071 9439 | 1072 2258 4286 5773 6953 7855 9562 |
| 0594 1639 3086 4668 6156 8212 9529 | 1125 2505 4360 5793 7102 7892 9636 |
| 0620 1743 3239 4720 6175 8237 9615 | 1178 2512 4574 5876 7114 7971 9705 |
| 0667 1787 3544 4868 6378 8419 9677 | 1188 2779 4614 5960 7171 8037 9722 |
| 0849 1811 3641 5031 6401 8634 9825 | 1226 2830 4672 5988 7326 8207 9897 |
| 0910 2028 3891 5401 6479 8639 9970 | 1300 2911 4704 5998 7380 8251 9951 |
| 0947 2058 3895 5502 6488 8678 | 1308 2994 4934 6046 7436 8257 |
| 0975 2060 4169 5511 6572 8769 | 1539 3025 4989 6258 7643 8580 |
| 0993 2147 4320 5530 7130 8854 | 1819 3152 5112 6263 7651 8648 |
| 1072 2548 4347 5712 7426 8965 | 1900 3418 5182 6379 7675 8673 |
| 1089 2571 4384 5764 7718 8972 | 1947 3860 5315 6639 7676 8840 |

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:24/01/24

| DAY - NALLANERAM SERIES Dr No:223 | DAY - MANI SERIES Dr No:82 |
|---|---|
| 1st Prize Rs.50000/- 335282 | 1st Prize Rs.50000/- 583731 |
| 2nd Prize Rs.7000/- 50602 | 2nd Prize Rs.7000/- 28817 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22792 28315 30490 38817 57658 | 12661 24958 28045 46282 47863 |
| 59121 62706 65445 76484 78485 | 51101 54656 74472 83653 87469 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0353 1644 2913 4355 5756 6437 7908 | 0848 1897 2098 6043 6386 6714 8507 |
| 8322 8365 8691 | 9213 9454 9570 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0152 0839 1025 1431 5517 5816 5965 | 1452 1966 4375 4880 5052 7080 8049 |
| 6132 6512 9938 | 8154 8574 9485 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0205 2075 2981 4440 6478 7997 9324 | 0054 1467 2753 4602 6190 8283 9135 |
| 0240 2104 3041 4484 6558 8249 9342 | 0253 1608 2955 4741 6192 8295 9214 |
| 0479 2114 3136 4491 6588 8379 9628 | 0342 1723 3138 4754 6274 8316 9288 |
| 0634 2197 3140 4512 6831 8447 9643 | 0386 1758 3188 4783 6339 8363 9437 |
| 0796 2240 3230 4522 6868 8511 9648 | 0536 1797 3226 4962 6364 8430 9531 |
| 0993 2252 3311 4696 7011 8519 9694 | 0643 1863 3304 5104 6559 8477 9543 |
| 1028 2320 3340 4745 7231 8582 9719 | 0713 1956 3310 5387 6658 8519 9784 |
| 1112 2327 3636 5138 7484 8656 9751 | 0787 2291 3363 5578 6685 8592 9830 |
| 1147 2485 3667 5376 7687 8940 9867 | 0890 2304 3785 5742 6710 8612 9853 |
| 1273 2642 3722 5443 7701 8973 9887 | 1025 2327 3830 5849 6907 8632 9904 |
| 1407 2682 3847 5660 7729 9066 | 1064 2475 4367 5903 6951 8707 |
| 1805 2685 3910 6096 7787 9119 | 1065 2497 4462 5907 7793 8793 |
| 1860 2709 3928 6216 7927 9129 | 1167 2617 4515 5937 7831 8815 |
| 2044 2716 4317 6268 7948 9132 | 1168 2632 4521 5999 7924 8846 |
| 2058 2944 4333 6303 7954 9176 | 1433 2639 4585 6163 8279 8926 |

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:24/01/24

| DAY - KUMARAN SERIES Dr No:223 | DAY - VISHNU SERIES Dr No:223 |
|---|---|
| 1st Prize Rs.50000/- 155180 | 1st Prize Rs.50000/- 237343 |
| 2nd Prize Rs.7000/- 25571 | 2nd Prize Rs.7000/- 65622 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18689 24192 26750 43327 53333 | 03376 05232 13920 18318 19202 |
| 91143 93936 94183 95980 97645 | 25700 39226 63923 72267 96066 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2254 2410 3226 4727 4817 4857 4887 | 0251 1631 2249 2672 3326 3494 5814 |
| 7304 8479 9445 | 6166 6332 8113 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0726 0753 2038 4859 4955 6010 6379 | 1909 2947 4005 4623 5624 6446 6893 |
| 7319 9008 9851 | 8291 8380 9384 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0235 1829 3131 4429 6107 8009 9357 | 0189 1544 2801 4443 5608 6872 8532 |
| 0306 1880 3416 4553 6167 8036 9440 | 0301 1606 2880 4521 5639 7052 8746 |
| 0594 2013 3520 4580 6329 8199 9482 | 0489 1820 3169 4572 5647 7216 8994 |
| 0700 2087 3552 4835 6619 8246 9541 | 0555 1879 3252 4629 5657 7356 9356 |
| 0968 2148 3691 4928 6785 8362 9621 | 0606 2181 3391 4720 5754 7529 9664 |
| 0974 2198 3827 5044 6802 8388 9694 | 0717 2213 3499 4789 6038 7714 9737 |
| 1110 2226 3976 5427 6823 8441 9753 | 0774 2234 3595 4932 6161 7981 9818 |
| 1114 2435 3992 5523 7088 8454 9774 | 0828 2279 3770 5070 6262 8037 9898 |
| 1188 2488 4055 5565 7179 8518 9879 | 0883 2282 3868 5142 6427 8094 9911 |
| 1208 2494 4100 5636 7226 8739 9915 | 0906 2341 4149 5143 6461 8143 9942 |
| 1229 2670 4136 5686 7545 8891 | 0913 2421 4169 5182 6601 8206 |
| 1265 2703 4343 5703 7677 9062 | 0996 2536 4306 5304 6612 8310 |
| 1404 2861 4349 5785 7721 9081 | 1119 2548 4340 5394 6629 8356 |
| 1601 2923 4391 5799 7950 9084 | 1147 2729 4361 5459 6700 8393 |
| 1640 3049 4406 6086 8008 9286 | 1423 2773 4437 5583 6750 8492 |

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:24/01/24

| SWARNALAXMI SERIES Dr No:223 | DAY - LION SERIES Dr No:82 |
|---|---|
| 1st Prize Rs.50000/- 638896 | 1st Prize Rs.50000/- 237191 |
| 2nd Prize Rs.7000/- 84433 | 2nd Prize Rs.7000/- 26604 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16236 27865 38217 49645 51413 | 15484 26926 37988 48714 59630 |
| 62122 73206 73983 84980 95885 | 61777 72968 83767 83984 94300 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1307 1801 2345 2585 2834 4291 5346 | 0267 2545 3661 4352 4722 6418 6474 |
| 7070 7838 8393 | 6821 7103 7362 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0788 1023 1121 5598 7832 8644 8792 | 0924 0933 1686 4226 4558 4914 5565 |
| 9274 9398 9962 | 8577 8977 9986 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0128 1933 3446 4795 6149 7659 9100 | 0095 1130 2302 3565 5248 7037 9095 |
| 0315 2041 3566 4828 6191 7942 9190 | 0097 1163 2487 3673 5355 7105 9105 |
| 0341 2082 3587 4874 6241 7975 9236 | 0119 1324 2558 3843 5448 7118 9266 |
| 0418 2197 3889 4997 6379 8255 9239 | 0121 1450 2601 3846 5668 7148 9320 |
| 0540 2281 3914 5015 6412 8261 9334 | 0154 1461 2698 3867 5724 7600 9432 |
| 0738 2300 3919 5107 6632 8287 9350 | 0195 1583 2753 3876 5752 7822 9473 |
| 0836 2675 3963 5210 6984 8401 9501 | 0279 1617 2854 3983 6020 8013 9750 |
| 0844 2687 4109 5248 7013 8719 9712 | 0404 1630 2888 4176 6116 8057 9823 |
| 1200 2849 4173 5488 7022 8752 9741 | 0467 1635 2966 4260 6299 8118 9936 |
| 1299 2883 4314 5592 7171 8773 9933 | 0653 1682 3016 4274 6333 8212 9984 |
| 1414 2964 4414 5610 7272 8839 | 0705 1928 3042 4407 6348 8739 |
| 1671 3039 4437 5834 7281 8856 | 0736 1995 3105 4723 6721 8803 |
| 1795 3070 4479 5895 7298 9012 | 0798 2022 3226 4852 6726 8896 |
| 1815 3148 4515 5931 7311 9014 | 1023 2205 3484 4933 6904 8916 |
| 1846 3423 4682 6045 7608 9077 | 1062 2287 3495 4938 7003 8933 |

# పోస్టుల భర్తీ ఆరంభం

సడలింపు కల్పించారు.అభ్యర్థులు దరఖాస్తు రుసుం రూ.250తో పాటు ప్రాసెసింగ్ ఫీజు రూ.120 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఎక్స్‌సర్వీస్‌మెన్, తెల్లరేషన్ కార్డు కలిగిన మహిళలతో పాటు మరికొందరికి ప్రాసెసింగ్ ఫీజు నుంచి మినహాయింపు.పరీక్ష విధానం,మార్కులు కేటాయింపు విధానాన్ని గమనిస్తే, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష ఆబ్జెక్టివ్ రూపంలో ఉంటుంది.మొత్తం 450 మార్కులకు పరీక్ష ఉంటుంది.పేపర్-1జనరల్ స్టడీస్,మెంటల్ ఎబిలిటీతో ఉంటుంది.150 ప్రశ్నలకు 150మార్కులు. ఈపరీక్షకు150 నిమిషాలు కేటాయించారు. అలాగే, అభ్యర్థులు ఎంచుకున్న సబ్జెక్టుపైనే పేపర్-2 పరీక్ష ఉంటుంది.150 ప్రశ్నలకు 300 మార్కులు ఉంటాయి.150 నిమిషాల్లో పరీక్ష పూర్తి చేయాల్సి ఉంటుంది.ఒక్కో తప్పు సమాధానానికి 1/3 నెగెటివ్ మార్కు ఉంటుంది.ఈపరీక్షకు దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులకు ఉండాల్సిన విద్యార్హతలు,సబ్జెక్టుల వారీగా పరీక్ష సిలబస్, కేటగిరీలు, జోన్‌లవారీగా పోస్టులు.. తదితర పూర్తి వివరాలను పిడిఎఫ్‌లో చూడోచ్చని ఎపిపిఎస్సీ అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ కంపెనీలనూ అమ్మేస్తున్న జగన్

కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరే వారికి కండువా కప్పి స్వాగతం పలికారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు గొంపా గోవింద్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకుడు కొయ్యా ప్రసాద్‌రెడ్డి తో పాటు సుమారు 120 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కుమ్మక్కు రాజకీయాలు జరుగుతున్నాయని వాటికి టిడిపి , వైఎస్సార్సీ బిజెపి కుమ్మక్కు రాజకీయాలే నిదర్శనం అని ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రం విడిపోయిన తరువాత పది సంత్సరాలు ప్రత్యేకహోదా కల్పిస్తామని చెప్పితే కాదు 15 సంత్సరాలు ప్రత్యేక హోదా కావాలని మాయ మాటలు చెప్పిన బిజేపీ అధికారంలోకి వచ్చిందని అప్పుడు అధికారంలో ఉన్న టీడీపీ ప్రత్యేక హోదా కోసం మాట్లాడకుండా ఉండి పేకేజీ అని ప్రజల వద్దకు తీసుకుని చంద్రబాబు వచ్చారని తెలిపారు. అదే సమయంలో అధికారం కోసం వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబు ప్రత్యేక హోదా తీసుకొని రాలేరని తాను అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్రం మెడలు వంచి ప్రత్యేకహోదా తీసుకొని వస్తానని చెప్పి తనకు 25 మంది ఎంపీలు కావలని అడిగారని గుర్తు చేసారు. దీంతో ఆంధ్ర ప్రజలు జగన్‌కు ఎన్నుకోవడం తో అధికారంలోకి వచ్చినతరువాత ఒక్క సారైనా ప్రత్యేక హోదా కోసం గాని పేకేజీ కోసం గాని అడిగిన దాఖలాలు లేవని ఆమె విరుచుకుపడ్డారు. అధికారంలోకి రాకముందు జగన్‌మోహన్‌రెడ్డి ప్రతేక హోదా అని రైల్వే జోన్ అని ఎన్నో చెప్పి వాటికి కోసం పోరాటాలు చేసారని ఇప్పుడు ఆ పోరాటాలు ఎక్కడ ఉన్నాయని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ హైయాంలో గంగవరం పోర్టు నిర్మాణం చేపట్టి కొంత వాటా ప్రభుత్వానికి ఉంచి గంగవరం పోర్టుకు అనుమతులు ఇచ్చిన మహానుభావుడు రాజశేఖర్‌రెడ్డి అని ఆమె చెప్పారు. అటువంటి ఆయన కడుపున పుట్టిన కుమారుడు జగన్‌మోహన్‌రెడ్డి ఆ గంగవరం పోర్టు ను సర్వనాశనం చేసి ఆరు వందల కోట్లు రూపాయలకు అమ్మకాలు చేసారని ఆదాని చేతుల్లో పెట్టారని దీంతో ప్రజలకు గంగవరం పోర్టు పూర్తిగా దూరం చేసారని ఆమె ఆవేదన వ్యక్తంచేసారు. ఇందిరాగాంధీ శంఖుస్థాపన చేసిన స్టీల్‌ప్లాంట్‌ను అడ్డగోలుగా అమ్మెస్తానని ప్రకటిస్తే వాటి కోసం మాట్లాడేది లేదని , పోలవరం రాష్ట్రానికి ఒక వరం అని అటువంటి పోలవరం సర్వనాశనం చేసారని , పేకేజీలు తీసుకొనిరాలేరని , ప్రత్యేకహోదా తేలేరని రైతులను ఆదుకోలేరని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. వైఎస్సార్సీ, టిడిపి పోవాలని తిరిగి కాంగ్రెస్ అధికాంలోకి వస్తుందని ఆమె ఆశా భావాన్ని వ్యక్తం చేసారు. అప్పట్లో స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి అన్ని కార్యక్రమాలు చేపట్టారంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రాజశేఖరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఆమె తెలియజేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత మన రాష్ట్రాన్ని తుంగలోకి తొక్కిందని అటువంటి పార్టీని బంగాళఖాతంలో కలిపేందుకు ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త నడుంబిగించి ఒక సైనికుడై పోరాటం చేయ్యాలని ఆమె పిలుపు నిచ్చారు. ప్రతీ కార్యకర్త కూడా రెండు నెలలపాటు కష్టపడాల్సిన సమయం ఆశన్నమైందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం, ఏపీ మాజీ మంత్రి రఘువీరా రెడ్డి , ఆంధ్రప్రదేశ్ పిసిసి మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు. ఎపిసిసి ఉపాధ్యక్షులు వేగి వెంకటేష్, సోడదాసు సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేడెక్కుతున్న ఎన్నికల రాజకీయం

తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి, వైఎస్సార్సీ పార్టీ అధినేత వైఎస్.జగన్మోహనరెడ్డి ఏలూరు జిల్లాలో సభ నిర్వహించడానికి తేదీ ఖరారు చేసి సభను విజయవంతం చేయడానికి ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఈ విధంగా ఏలూరు జిల్లాలో పార్టీ అగ్రనేతల వరుస పర్యటనలు చేయనుండటం ఎన్నికల సభలకు శంఖారావం పూరించినట్లు అయ్యింది. ఈ సభలు తర్వాత ప్రజల నాడి తెలుసుకునేందుకు కొంత వరకు అవకాశం ఏర్పడుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కాగా నెల రోజులు ముందు మాత్రమే ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వనున్న నేపథ్యంలో ఫిబ్రవరి నెలాఖులోగా పార్టీల ముఖ్య నేతలు ప్రాథమిక స్థాయిలో ముఖ్య నాయకులను ఉత్సాహపరిచి ఆయా పార్టీలను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు 25,29,30 తేదీల్లో జరిగే పార్టీల అగ్రనేతల పర్యటనలు పార్టీ కేడర్‌కు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పవచ్చు. ఇదిలా వుంటే ఐదు రోజుల తేడాలో మూడు ప్రధాన పార్టీల ప్రజాకర్షణ కలిగిన అధినేతలు పర్యటించనుండటంతో ఆయా పార్టీల జిల్లా నేతలు ఏర్పాట్లలో తీవ్రంగా నిమగ్నం అవ్వగా మరోవైపు ఆయా సభల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వుండేందుకు పోలీసు శాఖ గట్టి భద్రతా చర్యలు చేపడుతుంది. ఇంత తక్కువ సమయంలోనే మూడు ప్రధాన పార్టీలు ఏలూరు జిల్లాలో సభలు నిర్వహిస్తుండటం బట్టి రాబోయే సార్వత్రిక ఎన్నికలను ఆయా ప్రధాన పార్టీలు ఏ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయనేది అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా అగ్రనేతల వరుస పర్యటనలతో ఏలూరు జిల్లాకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటి నుండి రాబోయే రెండు నెలల కాలం ఎన్నికలకు ముఖ్యపాత్ర పోషించనున్న నేపథ్యంలో ఇప్పటికే అధికార పార్టీ తమ వ్యూహాలకు పదును పెడుతుండగా ప్రతిపక్ష పార్టీ ప్రతి వ్యూహాలు రచిస్తుంది. ఏది ఏమైనప్పటికీ ఏలూరు జిల్లాలో అప్పుడే ఎన్నికల వాతావరణం జోరందుకుందని చెప్పవచ్చు.

## వారం - వర్జ్యం

తేది : 25-01-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
పౌర్ణమి రా.11.24, పునర్వసు ఉ.8.16
వ.సా.5.00-6.44, దు.ఉ.10.35-11.20
2) మ.3.05-3.50, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.7.45-8.30,
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** వృత్తి, ఉద్యోగాల పరంగా అదనపు బాధ్యతలను స్వీకరిస్తారు. దుర్వ్యసనాలకు దూరంగా ఉంటారు.

**వృషభం:** అధిక ధనవ్యయాన్ని కలిగి ఉంటారు. మీ భావజాలంలో మార్పులు చోటు చేసుకుంటాయి.

**మిథునం:** చిరు పరిచయాలు మరింతగా బలపడతాయి. చిరునవ్వును చెరగనివ్వరు.

**కర్కాటకం:** కొత్త వర్గం ఆత్మీయ వర్గంగా పరిణమిస్తుంది. ఆర్థికంగా మెరుగైన ఫలితాలను సాధిస్తారు.

**సింహం:** అభిరుచి కలిగిన పనులను పూర్తి చేయగలుగుతారు. ఋణాలు లభిస్తాయి. ధనలాభం.

**కన్య:** శక్తి సామర్థ్యాలు, పట్టుదల, ఓర్పునేర్పు కలిగి ఉంటారు. పొగడ్తలకు ఏమాత్రం లొంగరు.

**తుల:** ఇతరుల నుండి సలహాలను ఎక్కువగా తీసుకుంటారు. సొంత నిర్ణయాలనే అమలు చేస్తారు.

**వృశ్చికం:** స్థిరాస్తి విషయమై అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. దైవదర్శనం.

**ధనుస్సు:** దైనందిన కార్యక్రమాలతో హడావుడిగా కాలాన్ని గడుపుతారు.

**మకరం:** జీవితం ఒకే చట్రంలో సాగుతున్నట్టుగా భావిస్తారు. కొత్తదనం కోరుకుంటారు.

**కుంభం:** అనుకున్న విధంగా కాకపోయినా పనులను కొంతవరకు పూర్తి చేయగలుగుతారు.

**మీనం:** బంధుమిత్రులను కలుసుకుంటారు. సేవాశ్రమాలను సందర్శిస్తారు. వస్తు కొనుగోలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భరద్వాజ తీర్థంలో తైలమావాస్య తెప్పోత్సవం నిర్వహించండి: హిందూ ధార్మిక మండలి



ధర్మకర్తల మండలి చైర్మన్‌కు ధార్మిక మండలి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 24 ప్రభాతవార్త** పురాణప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సంప్రదాయాలకు,స్థానిక ఆచారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని బుధవారం హిందూ ధార్మిక మండలి సభ్యులు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఆలయ కార్యనిర్వహణాధికారి కె.యస్.రామారావు కు రాతమూలకంగా విన్నవించారు. ఇక్కడ ప్రస్తుతం తై అమావాస్య సందర్భంగా స్వామి అమ్మవార్లకు షోడషాభిషేకాలు నిర్వహిస్తున్నారని వివరించారు.

**తెప్పోత్సవం నిర్వహించండి:**

కాళహస్తీశ్వరాలయానికి సంబందించిన స్థల పురాణంలో ఆలయానికి సంబంధించిన కైలాస గిరుల్లో వెలసిన దేవుళ్ల వారికి నిర్వహించే పూజలు, అభిషేకాలకు సంబంధించి స్పష్టంగా పేర్కొని బడి ఉందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు వివరించారు. కొన్ని ప్రధాన ప్రాంతాల్లో వెలసిన దేవాలయాలకు సంబంధించి వివరిస్తూ అక్కడ ఏడాదిలో ఒక్క రోజే స్వామి అమ్మవార్లను తరలించి అక్కడ పూజలు అభిషేకాలు నిర్వహిస్తారని ధార్మిక మండలి పేర్కొంది.ఈ ఏడాది ఫిబ్రవరి 9న తై అమావాస్య సందర్భంగా భరద్వాజ తీర్థంలో పూజలు నిర్వహిం చుటకుఆలయం సన్నాహాలు చేస్తుందని వివరించారు. భరద్వాజ మహర్షి ఇక్కడ తపస్సు చేసుకొనుటకు తీర్థాన్ని ఏర్పాటు చేసు కున్నారని ఇక్కడ శివలింగాన్ని ఏర్పాటు చేసుకొని తపస్సు చేసుకుంటూ స్నాన మాచరించటానికి కొలను ఏర్పాటు చేసుకున్నారని దాంతో ఇక్కడ వెలసిన స్వామిని భరద్వాజేశ్వరుడని, తీర్థాన్ని భరద్వాజ తీర్థంగా స్థల పురాణంలో పేర్కొన్నట్లు మండలి సభ్యులు గరికపాటి రమేష్‌బాబు వివరించారు.1893లోనే ఇక్కడ తెప్పోత్సవం నిర్వహించేవారని వివరించారు.నేడు భక్తుల సంఖ్య పెరిగిందని పురాతన ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అంతేకాక దేవస్థానం లోబావి పరిసరాలను అభివృద్ధి చేయటం అభినందనీయమని అలాగే తెప్పొత్సవంను నిర్వహిస్తే సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు అవుతుందని వివరించారు.

**ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యత: చైర్మన్**

శ్రీకాళహస్తీశ్వరాలయ గత రెండేళ్ళుగా తాను చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆచార వ్యవహారాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధార్మిక మండలికి వివరించారు.భరద్వాజ తీర్థంలో 1893వరకు తెప్పొత్సవం నిర్వహించినట్లు చెబుతున్నారని ఏ కారణాల చేత ఆపివేసారో తెలియదన్నారు. కానీ తై అమావాస్య రోజు ఇక్కడ స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను తరలించి ఇక్కడ పూజలు అభిషేకాలు నిర్వహించి ప్రజలకు దర్శనం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఇక్కడ తెప్పొత్సవం నిర్వహించుటకు తానుకూడా ఆలయ ఇఓ రామారావు, అర్చకులు,స్థానాచార్యులకు సూచించామన్నారు. అయితే ఆగిన ఉత్సవంను నిర్వహించుటకు సంబంధించిన సాధ్యాసాధ్యాలను పరిశీలించుకోవాల్సి ఉందన్నారు.ప్రయత్నం అయితే చేస్తున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధార్మిక మండలి సభ్యులకు వివరించారు.వినతి పత్రం అందించిన వారిలో ధార్మిక మండలి సభ్యులు గరికపాటి రమేష్,మద్దు వాసుయాదవ్, పుణ్యం ఢిల్లి కుమార్,కన్నా వెంకటేశ్వర్లు,జీవి అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.



# మోడీతో కలిసి నడవడానికి పోటీనా?

## రాష్ట్రానికి అన్యాయం చేసినా బాబు, జగన్, పవన్ మాట్లాడరా?

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ జనవరి 24 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కి ప్రధాని నరేంద్ర మోడీ అన్యాయం చేసినా. చంద్రబాబు, సీఎం వైఎస్ జగన్, పవన్ కల్యాణ్ మాట్లాడరా? అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు నిలదీశారు విజయ వాడలో మీడియాతో మాట్లాడిన ఆయన దేశంలో మత ఘర్షణలు, రెచ్చ గొట్టేలా బీజేపీ కుట్ర చేస్తుందని విమర్శించారు. దేశ ఐక్యత గురించి కాకుండా మతం గురించి ఆలోచన చేసేలా మోడీ విధానాలు ఉన్నాయని దుయ్యబట్టారు. ప్రధాని హోదాలో మోడీ ఒక మతానికి ఎలా కొమ్ముకాస్తారు? అని నిలదీశారు. ఇక ఏపీకి మోడీ అన్యాయం చేసినా బాబు, జగన్ పవన్‌లు మాట్లాడరా? మోడీతో కలిసి నడవడానికి వీరు పోటీ పడుతున్నారా ? అని మండిపడ్డారు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పిన చంద్ర బాబును అవమానించారని వ్యాఖ్యానించారు. శ్రీనివాసరావు. పోలీసులు కూడా చట్ట ప్రకారం పని చేయాలని సూచించిన ఆయన ప్రజలే నా స్టార్లు అంటున్న సీఎం వైఎస్ జగన్ కు ఆ ప్రజలే బుద్ధి చెబుతారు అని హెచ్చరించారు. ఈ రెండు నెలలు ఎన్నికల సంఘం ఏపీని తమ ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆసరా పేరుతో మళ్లీ మహిళలని మాయ చేస్తున్నారు అని విమర్శించారు. అంగన్వాడీ మహిళలపై ఇచ్చిన జీవో నంబర్ 2 ని రద్దు చేయాలి డిమాండ్ చేశారు. ఇక టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామా ఆమోదంపై స్పందించిన ఆయన. మూడేళ్ల స్పీకర్ తమ్మినేని సీతారాం నిద్ర పోయారా? ప్రజాస్వామ్య విలువ ఉందా? గంటా శ్రీనివాసరావు మూడేళ్ల క్రితం రాజీనామా చేస్తే ఇప్పుడు ఆమోదించారు. విలువలు లేని, రూల్స్ పాటించని స్పీకర్‌ను ముందుగా తొలగించాలి డిమాండ్ చేశారు సీపీఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు.

# తిరుమల సమాచారం

## కాంగ్రెస్‌కు మంచిరోజులు రావాలి

### - శ్రీవారి సేవలో మాజీమంత్రి పల్లంరాజు

**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని ప్రజలకు అన్ని విధాలా సంక్షేమపథకాలు అందించి, వారిని ఆదుకునేది కాంగ్రెస్ పార్టీఅని, మళ్ళీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులురావాలని దేవదేవుడు ఏడుకొండలస్వామిని వేడుకున్నట్లు మాజీకేంద్ర మంత్రి పల్లంరాజు తెలిపారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ నాయకత్వం బలపడుతుందని ఆకాంక్షించారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనంలో వెంకన్నను దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు.



రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేసవి సెలవుల దర్శనాలకు ఆన్‌లైన్ టిక్కెట్లకు అనూహ్య స్పందన

### - ఎస్ఇడి, అంగప్రదక్షిణ, బుక్ చేసుకున్న భక్తులు

**తిరుమల, జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండకోటిబ్రహ్మాండనాయకుడు...ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశవిదేశాల్లోని భక్తులు సమయం దొరికినపుడు వ్యయప్రయాసలకోర్చి తిరుమలకు రావడానికి ఉవ్విళ్ళూరుతుంటారు. ఇందుకు తమతమ ప్రయత్నాలు చేసుకుని ఆ దేవుని దివ్యమంగళరూపాన్ని దర్శించుకునేందుకు లక్షలాదిగా తరలివస్తున్నారు. అలాంటిది వేసవిసెలవుల్లో భక్తుల రద్దీ ఏమేరకు ఉంటుందో ఊహించుకోవచ్చు. రానున్న ఏప్రిల్‌నెలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం వేంకటేశ్వరస్వామి దర్శనాలను బుధవారం ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ఇందులో ప్రతిరోజూ 25వేల వరకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు, ఉచితంగా రోజువారీగా జారీచేసే 750 అంగప్రదక్షణ టోకెన్లుతోబాటు వెయ్యిమందికిపైగా దివ్యాంగులు,వయోవృద్ధుల దర్శనాల టోకెన్లును టిటిడి ఐటి విభాగం విడుదల చేసింది. ఉదయం 11గంటలకు విడుదలైన ఈ టిక్కెట్లన్నీ కొన్నినిమిషాల్లో లక్షలాదిమంది భక్తులు బుక్‌చేసుకోవడం విశేషం. వేసవిసెలవులు రానున్న మార్చి 30నుండి మొదలవుతాయి. దీంతో ఏప్రిల్‌నెల పూర్తిగా భక్తుల రద్దీతో ఏడుకొండలు కిటకిటలాడుతాయి. ఆనెలలో వారాంతంలో సిఫార్సులేఖలు కూడా స్వీకరించరు. సామాన్యభక్తులు దేవుని దర్శనానికి వచ్చి కష్టాలు పడకుండా ముందుగానే తమతమ దర్శనాలను వీలున్నరోజు బుక్‌చేసుకునేలా టిక్కెట్లు జారీఅయ్యాయి. ఇందులో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లకు అనూహ్యస్పందన లభించింది. 7.50లక్షల టిక్కెట్లు 2.45గంటల వ్యవధిలో భక్తులు అందుకున్నారు. అంగప్రదక్షణ టోకెన్లను రోజుకు 750 టోకెన్లు లెక్కన (శుక్రవారం మినహాయించి)20వేల టోకెన్లు , వృద్ధులు,దివ్యాంగులుకు అదే రీతిలో దర్శనాల టోకెన్లు ముందుగానే 5నిమిషాల వ్యవధిలో బుక్‌చేసుకున్నారు. దీన్ని బట్టి రానున్న వేసవిసెలవుల ఏప్రిల్ నెలలో రద్దీ ఏమేరకు తిరుమలలో ఉండనుందో అంచనావేయవచ్చు. సాధారణరోజుల్లోనే లక్షమందివరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. సరాసరి 80వేలమందివరకు ఏడుకొండలస్వామిని దర్శించుకుంటున్నారు. వేసవిసెలవుల ముందుగానే విడుదలైన ఆన్‌లైన్‌లో టిక్కెట్లకు మాత్రం అనూహ్యస్పందన కనిపించింది.

## అందరికీ శుభాలు కలగాలి

### - తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలంగాణాప్రజలతో ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు తెలంగాణా తాండూరు ఎమ్మెల్యే బి.మనోహర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రహదారుల అభివృద్ధిలో రాష్ట్రం గణనీయ ప్రగతి

## - నాలుగేళ్లలో 2300 కిమీ నిర్మాణం

**విజయవాడ జనవరి 24 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పటిష్టమై రవాణా.రహదారి వ్యవస్థ విస్తరించింది. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధికి వరుసగా గతేడాది కూడా కేంద్రం నుంచి రికార్డు స్థాయిలో నిధులను సాధించింది. 2022-23 వార్షిక ప్రణాళికలో రాష్ట్రానికి రూ.12,130 కోట్లు రాబట్టింది. కేంద్ర ప్రభుత్వం ఏటా ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో వార్షిక ప్రణాళిక కింద ఆమోదించిన నిధులతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రహదారుల ప్రాజెక్టులను పరిశీలిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వ పనితీరు పట్ల సంతృపినత చెందితేనే ఆ మేరకు ఆర్థిక సంవత్సరం ఆఖరులో నిధులు మంజూరు చేస్తుంది. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వ పనితీరుతో పూర్తి సంతృపినత చెందినందున రికార్డు స్థాయిలో వార్షిక ప్రణాళిక నిధులను కేంద్రం మంజూరు చేసింది. ఉత్తరప్రదేశ్ తర్వాత అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ కే నిధులు మంజూరు చేయడం విశేషం.రోడ్డు రవాణా వ్యవస్థ రోజు రోజుకి విస్తరిస్తోం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ జాతీయ రహదారుల అభివృద్ధికి కావసనిన అన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనికి దేశంలోని రాష్ట్రాలు కూడా సహకరిస్తున్నాయి.

ఇప్పటికే ప్రపంచంలోనే అతిపెద్ద రోడ్ నెట్‌వర్క్ కలిగిన దేశాల జాబితాలో భారత్. చైనాను అధిగమించిందని వరల్డ్ ర్యాంకింగ్ నివేదిక ద్వారా తెలుస్తోంది. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడినడ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా జాతీయ రహదారుల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2019 నుంచి 2023 వరకు రాష్ట్రంలో 2300 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగింది.



## టిడిపి-జనసేన పొత్తుపై జగన్ కుయుక్తులు

### - జగన్‌రెడ్డి తుప్పు వదిలించే జాబితా త్వరలోనే ప్రకటిస్తాం: అచ్చెన్నాయుడు

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** సోషల్ మీడియా వేదికగా కథనాల ప్రచారంలో జగన్‌రెడ్డి గోబెల్స్‌ను మించిపోయారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. టిడిపి-జనసేన సీట్ల కేటాయింపులో నీచ రాజకీయానికి జగన్ తెరలేపారన్నారు. దురుద్దేశ్యంతో తప్పుడు నివేదికలు విడుదల చేస్తూ ప్రజల్లో గందరగోళం రేకెత్తించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.. ఇలాంటి నీచ రాజకీయాలను ప్రజలు సహించరని జగన్‌రెడ్డి గుర్తించాలని అన్నారు. టిడిపి-జనసే సీట్ల కేటాయింపు పేరుతో వైకాపా నేతలు నకిలీ లేఖ విడుదల చేశారని, ఇందులోఎలాంటి వాస్తవం లేదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ శ్రేణులు నమ్మొద్దని పేర్కొన్నారు.. తప్పుడు ప్రచారాలతో బతికే జగన్‌రెడ్డి తుప్పు వదిలించే జాబితా త్వరలో అధికారంగా విడుదల చేస్తామని, అంతవరకు ప్రజలు పార్టీ శ్రేణులు జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

# మంత్రి పెద్దిరెడ్డికి నిరసన సెగ.. కాన్వాయ్‌ని అడ్డుకున్న సొంత పార్టీ శ్రేణులు!

## - అధికార వైఎస్సార్సీలో మంచినీటి బిల్లుల కష్టాలు

**కుప్పం, జనవరి 24 ప్రభాతవార్త** అధికార వైఎస్సార్సీ పెద్ద నేతలకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిల్లుల చెల్లింపు వ్యవహారాలు తీవ్ర ఇబ్బందికరంగా మారుతున్నాయి. దీంతో తలలుపట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఏ ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతలో, కార్యకర్తలో నిరసనలు, ధర్నాలు చేస్తే పర్వాలేదని భావించే అధికార పార్టీ నేతలకు సొంత పార్టీకి చెందిన శ్రేణులే రోడ్లపై వచ్చి



వి.కోటలో మంత్రి పెద్దిరెడ్డి కారును అడ్డుకున్న వైఎస్సార్సీ శ్రేణులు

బిల్లుల కోసం నిరసనలు తెలపడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తాజాగా బుధవారం కుప్పం పర్యటనకు వచ్చిన రాష్ట్ర అటవీ,గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నిరసన సెగ తగిలింది. వి.కోట పట్టణంలో మంత్రి కాన్వాయ్ రాగానే రోడ్డు పక్కన ఉన్న వైఎస్సార్సీ శ్రేణులు పలువురు పోలీసులను తోసుకుని రోడ్డుపై వచ్చి మంత్రి కారుకు అడ్డంగా నిలిచారు. దాదాపు నాలుగేళ్ల గడుస్తున్నా ఇంతవరకు తమకు మంచినీటి బిల్లులు చెల్లించకపోవడంతో తమ పరిస్థితిని మంత్రికి వివరించారు. దీంతో మంత్రి పెద్దిరెడ్డి పూర్తి వివరాలు ఇస్తే బిల్లులు అందేలా చూస్తామని చెప్పి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా వైఎస్సార్సీ అధికారంలో వచ్చిన సమయం నుంచి ఆ పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలు పలువురు గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయడం మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో బిల్లులు అందుతాయనే ఆశతో వీరు గ్రామాల్లో నీటిని సరఫరా చేశారు. అయితే ఏళ్ల గడుస్తున్నా బిల్లులు రాకపోవడంతో వారిలో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. ఒక్క కుప్పం నియోజకవర్గంలోనే సుమారు 17కోట్లు, పలమనేరులో దాదాపు 20కోట్ల దాకా మంచినీటి బిల్లులు సరఫరా దారులకు అందాల్సి ఉందని అధికార పార్టీ నేతలే పేర్కొంటున్నారు. కుప్పం నియోజకవర్గంలో అయితే ఇప్పటికే నీరు సరఫరా చేసిన వైఎస్సార్సీ శ్రేణులు ధర్నాలు, నిరసనలు తెలిపారు. పదిరోజుల క్రితం సైతం శాంతిపురం మండలంలో వీరు వైఎస్సార్సీ సమావేశంకు హాజరు కాకుండా బయట నిరసన తెలిపారు. నెలలు, ఏళ్ల గడుస్తున్నా తమకు బిల్లులు అందకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు తెచ్చి, ఇళ్లల్లో ఉన్న బంగారం తాకట్టు పెట్టి సైతం నీటిని సరఫరా చేస్తే తమకు బిల్లులు రాకపోవడం పట్ల వారు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మంచినీటి బిల్లుల చెల్లింపు వ్యవహారం అధికార పార్టీ పెద్ద నేతలకు తలనొప్పిగా మారిపోయింది. నీటి సరఫరా చేసిన సొంత పార్టీ నేతలకు ఎంత నచ్చజెబుతున్నా వారు అంగీకరించకపోవడంతో ఎక్కడ ఎన్నికల వేళ తంటాలు పడాల్సి వస్తుందోననే ఆందోళనకు సైతం లోనవుతున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం మంచినీటి సరఫరా దారులకు బిల్లులు చెల్లిస్తుందా లేదా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల షెడ్యూల్ లోపే బిల్లులు పడితే పరిస్థితులు చక్కబడుతాయని ఆ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు.

# బాధపడొద్దు టిడిపి అండగా ఉంది!

## - కుటుంబ సభ్యులను కోల్పోయిన వారిని పరామర్శించిన నారా భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 24, ప్రభాతవార్త:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపంతో మృతిచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించారు. కుటుంబ సభ్యులను కోల్పోయి దుంఖంలో మునిగిపోయిన కుటుంబాలను ఓదార్చారు. పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులేనని, వారికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నిజం గెలవాలి మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు జగ్గంపేట, పెద్దాపురం, తుని రూరల్, కాకినాడ సిటీ నియోజక వర్గాల్లో పర్యటించారు. మొదటగా జగ్గంపేట నియోజకవర్గం, జగ్గంపేట మండలం గుర్రప్పాలెం గ్రామంలో పార్టీ కార్యకర్త పడాల వీరబాబు (45) కుటుంబాన్ని పరామర్శించారు. వీరబాబు చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 19న గుండెపోటుతో మరణించారు. వీరబాబు భార్య మహాలక్ష్మి, కుమార్తెలు ఆశాజ్యోతి, హర్షిణి, తల్లి సూర్యాకాంతంలను భువనేశ్వరి ఓదార్చారు. కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థిక సాయం అందించి బాసటగా నిలిచారు. పెద్దాపురం నియోజకవర్గం పెద్దాపురం



మండలం కాండ్రకోట గ్రామంలో పార్టీ కార్యకర్త బుద్దాల సుబ్బారావు ( 70) కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక సుబ్బారావు గత ఏడాది సెప్టెంబర్ 10వ తేదీన గుండెపోటుతో మరణించారు. వారి భార్య చెల్లాయమ్మ, కుమారులు సూరిబాబు, రాజబాబులను భువనేశ్వరి పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెల్సుకున్నారు. సుబ్బారావు కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం తుని రూరల్ నియోజకవర్గం తేటగుంట గ్రామంలో పార్టీ కార్యకర్త ఈసరపు నూకరాజు (63) కుటుంబాన్ని భువనేశ్వరి కలిశారు. నూకరాజు కుమారులు రాజు, సత్తిబాబు, కుమార్తెలు నాగమణి, చిన్న నాగమణి, వరలక్ష్మిలను ఓదార్చారు.

# జగన్ వైనాట్ 175 వెనుక దొంగ ఓట్ల కుట్ర : పురందేశ్వరి




**విజయవాడ జనవరి 24 ప్రభాతవార్త :** సీఎం జగన్ వైనాట్ 175 వెనుక దొంగ ఓట్ల ద్వారా లబ్ది పొందాలనే కుట్ర దాగి ఉందని బాజపా (బిజేపి) రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆరోపించారు. ఈ అంశంలో ఎన్నికల కమీషన్ మరోసారి పరిశీలన చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను సొంత పథకాలుగా జగన్ చెప్పుకుంటూ మోసం చేస్తున్నారు.ఈ వాస్తవాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. విజయవాడలో గావ్ చలో అభియాన్‌ను ఆమె ప్రారంభించారు. ఓటర్ల జాబితాలో వైకాపా ఎన్నో అక్రమాలకు పాల్పడుతోందన్నారు. ఒక్క తిరుపతి ఉప ఎన్నికలోనే 35 వేల దొంగ ఓట్లు వేయించారని మండిపడ్డారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిన్నింటినీ ప్రజలకు వివరించి జగన్ కుట్రలను అడ్డుకుంటామని చెప్పారు. జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.కోట్లు మంజూరు చేసిందన్నారు. కేంద్రం సహకారం లేకుండా రాష్ట్రం చేసిందొక్కటీ లేదని విమర్శించారు . ఎన్నికల్లో పొత్తుల విషయం తమ అగ్రనాయకత్వం ఆలోచిస్తోందని పురందేశ్వరి తెలిపారు. ఏపీలో తమ పార్టీ బలీయంగా ఉందన్నారు.రాష్ట్రంలో అధికార పార్టీ బరి తెగించి వ్యవహరిస్తోందన్నారు. ఎక్కడిక్కడ అరాచకాలు చేస్తోందన్నారు.ఇందుకు తగిన మూల్యం ఆ ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. దేశంలో నరేంద్రమోడీ హ్యాట్రిక్ ప్రధానిగా రికార్డు సృష్టిస్తారన్నారు.



ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీల్లో క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్

# పోటాపోటీగా ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు

**జగ్గయ్యపేట, జనవరి 24, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంకల్పంతో కొనసాగుతున్న ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో పోటాపోటీగా జరుగుతుండటం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. బుధవారం జగ్గయ్యపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూలు క్రీడా మైదానంలో నియోజకవర్గస్థాయి ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో మట్టిలో మాణిక్యాలను వెలికితీసి వారి క్రీడా నైపుణ్యాలను గుర్తించి బంగారు భవిష్యత్తును కల్పించేందుకు ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు స్ఫూర్తిదాయకంగా జరుగుతున్నాయన్నారు.

కాగా కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ కాశీ అనురాధకిశోర్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ నాగమల్లేశ్వరరావు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి జాతీయ కార్యాలయంలో పరిటాల రవి వర్ధంతి

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి పరిటాల రవి 19వ వర్ధంతిని బుధవారం పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జాతీయ కార్యాలయంలో పరిటాల రవి విగ్రహానికి పలువురునేతలు పూలమాలలు వేసి అంజలి ఘటించారు ..శాసన సభ్యునిగా, మంత్రిగా రాష్ట్రవ్యాప్తంగా ఆయన చేసినసేవలు చిరస్మరణీయమని గుర్తుచేసుకున్నారు. పార్టీ సీనియర్ నేతలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, శాసనమండలి సభ్యుడు వెంపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్యేలు కూన రవికుమార్, జీవి ఆంజనేయులు, మాజీమేయర్లు పంతం రజనీ శేషుకుమారి, కోనేరు శ్రీధర్, పార్టీ నాయకులు కొత్త నాగేంద్రబాబు, ఏవీ రమణ,పరుచూరికృష్ణ, శంకర్ నాయుడు, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# కామనగరువులో రైల్వేలైన్ ఏర్పాటుపై నిరసన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 24, ప్రభాతవార్త:** కోటిపల్లి.. నర్సాపురం రైల్వేలైన్ ఏర్పాటులో భాగంగా అమలాపురం మండలం కామనగరువు గ్రామంలో స్థల సేకరణను స్థానికులు నిరసించి రైల్వేలైన్ సర్వే పనులను అడ్డుకున్నారు. కామనగరువు దసరా బుల్లోడు మేజర్ డ్రైన్‌ను ఆనుకుని రైల్వేలైన్‌కు స్థలాన్ని సేకరించడం వల్ల వ్యవసాయ రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు మేజర్ గ్యాస్ పైపులైన్ల మధ్యలో రైల్వేలైన్‌కు స్థలాన్ని సేకరించే తీరును నిరసించారు. తహసీల్దార్ పరమట శ్రీపల్లవి ఆ ప్రాంతానికి చేరుకుని రైతులతో స్థానిక నాయకులతో చర్చించారు.

కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజులపూడి భీముడు, నక్కా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ & ఫైర్ సర్వీసెస్ విభాగం
సీల్డు టెండర్ ప్రకటన
Rc నెం. 07/ADFS/NR/2024 తేది: 22.01.2024
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ మరియు అగ్నిమాపక సర్వీసుల విభాగం వినియోగానికి పనికిరాని, స్వల్ప నిరుపయోగ అగ్నిమాపక ఉపకరణ పరికరాలు/పంపులను విశాఖపట్నం & NTR జిల్లాలో 'ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే' ప్రాతిపదికపై తేది: 28.02.2024 ఉ.10.30గం. మరియు NTR జిల్లాలో 26.02.2024, ఉ.10.30గం. www.fireservices.ap.gov.in నుండి నియమ నిబంధనలు పొందవచ్చును.
సం/-. అడిషనల్ డైరెక్టర్, నార్త్ రీజియన్, విజయవాడ.
DIPR.No. 12564/CL/Advt/1/1/2022-23 తేది: 24.01.2024

వార్త

సహనం కోల్పోవడం అన్నది యుద్ధంలో ఓడిపోవడమే అవుతుంది.

-మహాత్మాగాంధీ

# సంక్షోభంలో యువజన సంక్షేమం!

మేధస్సును పంచేవారు మనిషి, మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా చదువుకున్న చదువులు జీవనోపాధికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడంలో పాలక పెద్దలు విఫలమవుతున్నారనేచెప్పొచ్చు. దేశంలో కోట్లాది మంది యువతీయువకులు నిరాశానిస్పృహలతో నీరసించిపోతున్నారు. వారిలో నూతనోత్సాహాన్ని నింపి జీవితం పట్ల ఆసక్తిని రేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి పెద్దలకు తెలియందికాదు. కానీ ఆవైపు అడుగులు పడడం లేదు. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయే ఎన్నికలగూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్ గురించి మధనపడతారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతికరంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తిపాత్ర అత్యంత కీలకమైందని మన నేతలు ఎప్పుడూ వక్కాణిస్తుంటారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయాల్సిన పవిత్ర బాధ్యత యువజన భుజస్కంధాలపై ఉందని, సమాజాన్ని ముందుకు నడిపేది కొత్త మార్పులకు, జాతి వికాసానికి చేతులు కలిపి దోహదం చేసేది యువజనులేనన్న విషయాన్ని పదే పదే పెద్దలు సెలవిస్తుంటారు. కాగితాలపై కలల విన్యాసంతో సిద్ధించేవికావని, పల్లెపల్లెల్లో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా, సామాజికంగా, సంస్కృతికంగా యువజనులందరూ కృషి చేస్తే ఉజ్వల భవిష్యత్ సుసాధ్యమవుతుందని పదేపదే చెప్తుంటారు. ఇందుకోసం ప్రధానంగా యువజనుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో చర్యలు చేపట్టలేకపోతున్నారు. దేశంలో ఒకరిద్దరుకాదు కోట్లాది మంది విషయంలో చదివే చదువుకు జీవనోపాధి సంబంధం లేకుండాపోతున్నది. ఈ పరిస్థితి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎందరో పోలీసు హోంగార్డు ఉద్యోగాలకు వెళుతున్నారు. ఏదో ఒకరిద్దరు కాదు. వేల సంఖ్యలో ఈ నియామక పరీక్షలకు సంసిద్ధులవుతున్నారు. ఇప్పటికే కొందరు ఇంజినీరింగ్ పట్టభద్రులు, మరి కొందరు పోస్టుగ్రాడ్యుయేషన్ చేసినవారు ఈ ఉద్యోగాలకు ఎగబడుతున్నారు. అంతేకాదు ఈ ఉద్యోగాల కోసం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టేందుకు కూడా సిద్ధపడుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. ఈ ఆశల ఆరాటంలో దళారుల చేతుల్లో మోసపోయిన వారెందరో ఉన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికి ఆరోగ్య, ఆర్థిక సెక్యూరిటీ లభిస్తుందనే ఆశలు పెరిగిపోయాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆవిర్భావం తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుడుతున్నారు. గత ప్రభుత్వం కూడా కొన్ని ఉద్యోగాలు భర్తీచేసినా పేపర్లు లీక్‌కావడం లాంటి సమస్యలతో నియామకాలకు బ్రేక్‌పడింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించింది. దీంతో గ్రామాల్లో ఉన్న యువత పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్ల బాటపడుతున్నారు. వేలాది రూపాయలు వ్యయం చేస్తున్నారు. దీనిని సొమ్ము చేసుకునేందుకు కొన్ని కోచింగ్ సెంటర్లు తమ శక్తికొలది ప్రయత్నాలు చేస్తున్నాయి. పరీక్షలు ఆలస్యమయ్యేకొద్దీ కోచింగ్ సెంటర్లకు అంతగా లక్ష్మి ప్రసన్నం ఉంటుంది. గత యేడాది కొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు లీక్ కావడం, మరికొన్ని ప్రాంతాల్లో వాటిని అమ్ముకోవడం జరిగింది. ఈ కేసుకు సంబంధించి దాదాపు వందమందినిపైగా అదుపులోకి తీసుకొని విచారించారు. అందులో కొందరు ఇప్పటికీ జైళ్లల్లోనే ఉన్నారు. ఈసారి ఎలాంటి అవకతవకలకు, లీక్‌లకు అవ కాశం లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించబోతున్న ట్లు అధికార గణం ప్రకటిస్తున్నది. అయితే లక్షలాది మందికి ఉపాధి దొరక్క రోడ్ల మీద ఉంటే ఒకటో, రెండో లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినంత మాత్రాన ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకదు. ఒక్క తెలంగాణలోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీయువకులు ఉపాధి కోసం రోడ్లపై ఎదురుచూస్తున్నారు. వీరందరికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడమనేది సాధ్యమయ్యే పనికాదు. అలా కోరుకోవడం ఏమాత్రం సమంజసం కాదు. యువత భవిష్యత్‌గూర్చి పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చే నేతలు ఆచరణలో మొండి చేయిచూపుతున్నారు. దీనికితోడు వివిధ పథకాల కింద రుణాలు మంజూరు చేయిస్తామనే దళారుల చేతిలో మోసపోయిన యువజనులు ఎందరో ఉన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. యువతీ యువకుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. కనీసం యువతీయువకుల సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగాల నియామకాల్లో త్రికరణశుద్ధిగా అవినీతికి అవకతవకలకు అవకాశం లేకుండా వ్యవహరించగలిగితే కొంతమేరకైనా ఈ లక్ష్యాన్ని ఛేదించే అవకాశాలుంటాయి.

అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు.



ఆడమ్‌స్మిత్

నమ్మకాన్ని సాధించడం అన్నది ప్రేమించబడడానికి మించిన గొప్ప బహుమతి అవుతుంది.



జె.మెక్‌డొనాల్డ్

# వ్యవస్థనే మార్చుకునే వెలుగుచుక్క ఓటు

**ఓటు హక్కు వినియోగించుకోలేని వారిలో యువతతోపాటు వృద్ధులు, వికలాంగులు కూడా ఉన్నారు. పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 80 ఏళ్ల పైబడిన వృద్ధులు, 40 శాతానికి మించి వైకల్యం ఉన్నవారు ఇంటివద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ విధానాన్ని ఎన్నికల సంఘం ఇప్పటికే పలురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయవంతంగా అమలు చేయగా ఎపిలో త్వరలో జరగబోయే ఎన్నికలలో కూడా అమలుకు చర్యలు చేపట్టింది. ఓటంటే ఇంకు చుక్క కాదు. ఓటంటే వ్యవస్థనే మార్చుకునే వెలుగు చక్కని ప్రతి ఓటరు భావించి విలువైన ఓటును వినియోగించుకున్న నాడు ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.**



రుద్రరాజు

ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ప్రజల చేతిలోనే సార్వభౌమాధికారం ఉంటుంది. అటువంటి ప్రజాస్వామ్య మనుగడకు నవసమాజ నిర్మాణానికి ఓటే పునాది. సమర్థ పాలనకు ఓటు ఆయువు. తమను పాలించే పాలకులను నిర్ణయించడానికి సమర్థులైన వారిని ఎన్నుకోవడానికి, అవినీతిపరులను గద్దె దింపడానికి ఓటు సామాన్యుడి చేతిలో ఉన్న పాశుపతాస్త్రంలాంటిది. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత ప్రజాస్వామ్యానికి మూలస్తంభం ఎన్నికల వ్యవస్థ. 1952లో సాధారణ ఎన్నికల సందర్భంగా 326 అధికరణ కింద భారత రాజ్యాంగం కింద సార్వత్రిక వయోజన ఓటు హక్కును కల్పించింది. దీని ప్రకారం 21 యేళ్ల పైబడిన పౌరులు అందరూ కుల, మత, లింగ, ప్రాంత, ధనిక, పేద, వివక్ష లేకుండా అక్షరాస్యులకు నిరక్షరాస్యులకు సార్వత్రిక వయోజన ఓటు హక్కు కలిపించి ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసే అవకాశాన్ని రాజ్యాంగం పౌరులందరికీ కల్పించింది. అయితే 1988 రాజ్యాంగ సవరణ ద్వారా అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఓటు హక్కు వయోపరిమితిని 21 ఏళ్ల నుంచి 18 యేళ్లకు తగ్గించారు. 18 ఏళ్లు నిండిన పౌరులందరూ ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారాతాము కోరుకున్న పాలనను ప్రజలే తెచ్చుకోవచ్చు. దీని ద్వారా మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందనే విషయాన్ని ఓటు చాటుతుంది. ఈ ప్రజాస్వామ్య క్రతువులో ఓటర్లందరూ భాగస్వాములై ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటుహక్కుకు సార్థకత చేకూరుతుంది. మనం వేసే ఓటే మన భవిష్యత్తు, రాబోయే తరాల మనుగడ నిర్ణయిస్తాయి. ఓటు ఓ బ్రహ్మాస్త్రం అది ప్రభుత్వాల్ని మారుస్తుంది. ఓటు ఓ ఆగ్రహం. దుష్టనేతల్ని దునుమాడుతుంది. ఓటు ఓ వ్యక్తీకరణ, మన ప్రాధాన్యతలు ఏమిటో మనకెలాంటి పాలన కావాలో పాలకులకు అర్థమయ్యేలా ఓటు చెబుతుంది. అంతేకాదు ఓటుఅనేది ఓ బాధ్యత. ప్రజాస్వామ్యాన్ని ప్రేమించేవాళ్లంతా పాల్గొని తీరాల్సిన పవిత్ర ఉద్యమం. మనం ఓటు వేయకపోతే పోయేది ఏముంది? ఎవరో ఒకరు గెలుస్తారు. ఎవరు గెలిచినా ఏం జరుగుతుంది కనుకా 'ఇదీ మనలో చాలా మందిలో ఉన్న నిర్లిప్తత. అంతేకాదు సమకాలీన రాజకీయాల్ని అసహ్యించుకుని కొందరు అవినీతికి రగిలిపోయి, మరికొందరు అభ్యర్థి చరిత్ర తెలిశాక ఇంకొందరు మొత్తం వ్యవస్థంటేనే విరక్తి వచ్చి మరి కొందరు ఇలా ఆలోచించేవాళ్లూ ఆలోచించగలిగేవాళ్లూ కాస్తోకూస్తో బాధ్యతగా ఉండేవాళ్లంతా ఒక్కొక్కరే పోలింగ్‌కు దూరమైపోతే ప్రజాస్వామ్యం మనుగడ ఎలా కొనసాగుతోంది. ఆలోచించగలిగేవాళ్లు ఓటు వేయకపోతే, చట్టసభలు ఆలోచనలేని వాళ్లతో నిండిపోతాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. రాజ్యాంగంలో కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం అనేది మన బాధ్యత. ఓటు వేయడం అనేది మన ప్రాథమిక హక్కు. మన ఓటును వినియోగించుకోవడానికి కొద్దిపాటి సమయంకూడా కేటాయించకుండా పాలనలో రౌడీలు, గూండాలు, దుర్మార్గులు అందలం ఎక్కేస్తున్నారు అని విమర్శించే హక్కు మనకి లేదు. ఓటు వేయకుండా నీతికి, న్యాయానికి, సమర్థతకి, ప్రతిభకి ఈ దేశంలో స్థానం లేదు అని ఘోషించే హక్కు మనకులేదు. ఓటు వేయకుండా రోడ్లు చండాలంగా ఉన్నాయి అని ఫిర్యాదు చేసే హక్కు మనకు లేదు. మనం వేసే ఒక్క ఓటుతో దేశం బాగుపడుతుందా అని ఉదాసీనత వ్యక్తంచేయడంలో అర్థం లేదు. ఎందుకంటే ఒక్క ఓటుతోనే ఓటమి పాలయిన వాళ్లు, ఒక్క ఓటు తేడాతోనే కూలిపోయిన ప్రభుత్వాలు ఎన్నో ఉన్నాయి.




దివ్యాంగులు, వృద్ధులు సైతం పోలింగ్ రోజు క్యూలో నిలబడి ఓట్లు వేస్తూ ఉంటే యువత మాత్రం సెలవు దినమైన పోలింగ్ రోజున కాలక్షేపం చేయడం ఎంతవరకు సబబు. మనంఓటు వేయకపోతే దొంగోట్లు పడే అవకాశం కూడా లేకపోలేదు. అటువంటి అవకాశాన్ని మనం ఇవ్వకూడదు. ప్రభుత్వ ఏర్పాటులో మన అభిప్రాయం ప్రతిబింబించాలి అంటే ఖచ్చితంగా మన ఓటును మనం ఉపయోగించాలి. ముఖ్యంగా నేటి సమకాలీన సమాజంలో యువత ఓటరుగా నమోదు చేసుకోవడానికి నమోదు చేసుకున్నా ఓటు వేయడానికి ఆసక్తి కనబర్చడం లేదు. దేశ భవిత తమ చేతుల్లోనే ఉందన్న వాస్తవాన్ని యువత విస్మరిస్తున్నారు. యువతరం సంఖ్య గణనీయంగా పెరుగుతున్నా ఆ స్థాయిలో ఓటర్ల సంఖ్య పెరగక పోవడమే ఇందుకు నిదర్శనం. భారత్‌లో ముఖ్యంగా పట్టణాల్లో విద్యావంతులైన మధ్యతరగతి ప్రజలు పోలింగ్‌లో పాల్గొనే విషయంలో ఉదాసీనత కనబరుస్తారు. వారు ఓటు వేయకపోవడమే కాకుండా, ఓటింగ్‌లో పాల్గొనలేదంటూ గర్వంగా చెప్పుకోవడమూ కనిపిస్తుంది. ఓటు వేయడంలో నిర్లిప్తత ప్రదర్శించే ఈ యువత రేపుప్రభుత్వం తమఆకాంక్షలను పట్టించుకోవడం లేదని ఎలా ప్రశ్నించగలదు? ఓటు వేయడంలో నిర్లక్ష్యం, అలసత్వం కారణంగా అనామకులను అందలమెక్కించిన వారమవుతాము. ఓటు వేయడం పట్ల మన యువత ఉదాసీనత వల్లే మనదేశంలో 60 శాతం పైబడి పోలింగ్ జరగడం గగనమైపోతూఉంది. ఎందుకంటే మన రాజ్యాంగంలో ఓటు హక్కు కల్పించారే కానీ అది నిర్బంధం కాదు. అదే బెల్జియం, ఆస్ట్రేలియా, బొలీవియా, గ్రీస్, సింగపూర్, పెరూ వంటి దేశాల్లో ఓటు వినియోగం తప్పనిసరి. లేకపోతే శిక్షలు కూడా ఉన్నాయి. మనం అటువంటి విధానాలు అనుసరించకపోవడం వల్లే ఓటింగ్ శాతం తగ్గిపోతుంది అనే విమర్శలున్నాయి. ఈనేపథ్యంలో ఓటు విలువలను వివరించి ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకునేలాచైతన్యవంతం చేసే ఉద్దేశ్యంతో భారత ఎన్నికల కమిషన్ ఆవిర్భవించిన రోజు జనవరి 25నకేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహిస్తోంది. 18 ఏళ్లు నిండిన దేశపౌరుడిని ఓటరు జాబితాలో చేర్పించి గుర్తింపుకార్డు అందచేసి హక్కునుకల్పిస్తోంది. అర్హులైన ప్రజలందరూ తమ ఓటుహక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా 2011 సంవత్సరం నుండి భారత ప్రభుత్వం జాతీయ ఓటర్లదినోత్సవం నిర్వహిస్తున్నది. అర్హులైన ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన పండుగ రోజు. ఆ దిశగా ప్రజల్ని చైతన్యపరచడమే ఓటర్ల దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. ఈ రోజు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో బూత్‌స్థాయి అధికారులు అందుబాటులో ఉంటూ విద్యార్థులతో ర్యాలీలు చేపట్టి ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియచేయడం, విద్యార్థులకు ఆటపాటలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయడంతోపాటు ప్రజలకు మరింత అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఓటు విశిష్టతను తెలియచేసే విధంగా థీమ్ ప్రకటించి ఓటర్లలో చైతన్యకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2024 థీమ్‌లో భాగంగా ఈ సంవత్సరం 'ప్రతి ఓటు గణన, ఏ ఓటరు వెనుకబడి ఉండకూడదు' ఇది ఎన్నికల ప్రక్రియలో ఓటు వేయడానికి ఏఒక్క ఓటరు మిగిలిపోకూడదు. ప్రతి అర్హత కలిగిన ఓటరు ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనే అవకాశాన్ని కలిగి ఉండేలాచూడాలని, ప్రతి ఓటు లెక్కలోనికి రావాలని ఏ ఓటరును విస్మరించకుండా న్యాయమైన, ప్రాతినిధ్య ఎన్నికల వ్యవస్థ పట్ల నిబద్ధత కలిగి ఉండాలని ఈ థీమ్ నొక్కి చెబుతుంది. ఓటింగ్ శాతాన్ని పెంచడానికి ఎన్నికల సంఘం విభిన్నమైన పద్ధతులను అనుసరిస్తూ ఉంది. దానిలో భాగంగా వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటును ఇంటి వద్దే వినియోగించుకునే విధంగా ఓట్ ఫ్రమ్ హోమ్ అనే నినాదాన్ని కూడా తీసుకువచ్చింది. ఓటు హక్కు వినియోగించుకోలేని వారిలో యువతతో పాటు వృద్ధులు, వికలాంగులు కూడా ఉన్నారు. పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 80 ఏళ్లు పైబడిన వృద్ధులు, 40 శాతానికి మించి వైకల్యం ఉన్నవారు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ విధానాన్ని ఎన్నికల సంఘం ఇప్పటికే పలురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయవంతంగా అమలు చేయగా ఎపిలో త్వరలో జరగబోయే ఎన్నికలలో కూడా అమలుకు చర్యలు చేపట్టింది. ఓటంటే ఇంకు చుక్క కాదు. ఓటంటే వ్యవస్థనే మార్చుకునే వెలుగు చక్కని ప్రతిఓటరు భావించి విలువైన ఓటును వినియోగించుకున్న నాడు ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. ●

# తెలంగాణలో భౌగోళిక పునర్విభజన జరగాలి

వేదాంతం హరికుమార్

హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతం 1948లో భారతదేశంలోని డొమినియన్‌లో చేర్చబడినప్పుడు హైదరాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ కలిసి 8జిల్లాలు. 1 అక్టోబర్ 1953న వరంగల్ జిల్లాను విభజించడం ద్వారా ఖమ్మం జిల్లా ఏర్పడింది. 1నవంబర్ 1956న హైదరాబాద్ రాష్ట్రం, ఆంధ్ర రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతాన్ని విలీనం చేయడంతో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. భద్రాచలం డివిజన్ కాగా, అశ్వారావుపేట తాలూకా కొన్ని భాగాలు ఖమ్మంజిల్లాలో విలీనం అయినవి. మెరుగైన పరిపాలన కోసం హైదరాబాద్ జిల్లాను 15 ఆగస్టు1978న హైదరాబాద్ అర్బన్‌జిల్లా, హైదరాబాద్‌రూరల్ జిల్లాగా విభజించారు. హైదరాబాద్ అర్బన్ జిల్లాను చార్మినార్, నల్గొండ, ముషీరాబాద్, సికింద్రాబాద్, అనే నాలుగు తాలూకాలు, ఎమ్‌సిహెచ్ ప్రాంతం, సికింద్రాబాద్ కంటోన్మెంట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాత్రమే రూరల్ జిల్లాగా పరిగణించారు. హైదరాబాద్ రూరల్ జిల్లా తరువాత రంగారెడ్డి జిల్లాగా మార్చబడింది. ఆంధ్రప్రదేశ్ నుండి 10 జిల్లాలతో తెలంగాణ 2జూన్ 2014ఏర్పడింది. భద్రాచలం డివిజన్‌లోని ఏడు మండలాలను తిరిగి తూర్పుగోదావరి జిల్లాకు ఇచ్చారు. 11 అక్టోబర్ 2016న 21 కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం జరిగినది. దీంతో తెలంగాణలో జిల్లాల సంఖ్య 31 చేరినది. హైదరాబాద్‌జిల్లా మినహా అన్నిజిల్లాలు 2 నుండి ఐదు జిల్లాలుగా విభజించబడ్డాయి. ములుగు, నారాయణపేట అనే రెండు కొత్త జిల్లాలు 17 ఫిబ్రవరి 2019 ఏర్పడినవి. ఈ జిల్లాల ఏర్పాటుతో తెలంగాణలోని జిల్లాల సంఖ్య 33కి చేరుకుంది. ప్రత్యేక రాష్ట్రం కోసం దశాబ్దాలపాటు సాగిన ఉద్యమం తర్వాత ఎపి రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదించడం ద్వారా తెలంగాణ ఆవిర్భవించింది.




తెలంగాణ చుట్టూ ఉత్తరాన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, పశ్చిమాన కర్ణాటక, దక్షిణ, తూర్పుదిశలలో ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్గొండ, ఖమ్మం, కరీంనగర్‌లు ప్రధాన నగరాలు. 119 మంది ఎమ్మెల్యేలు, 17 మంది ఎంపిలు కలిగినది తెలంగాణరాష్ట్రం. ముఖ్యంగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదిజిల్లాలతో ఉన్న తెలంగాణను 33 జిల్లాలుగా విభజించే క్రమంలో పారదర్శకత, సమగ్రతకు అవకాశం ఇవ్వలేదని వాదనలు వినవచ్చాయి. జిల్లాల విస్తరణతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది అని భావించినప్పటికీ దీనివల్ల పెద్దగా లాభపడిన దాఖలాలు ఏమీ కనిపంచలేదు. ఈ అశాస్త్రీయమైన విభజన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, భూకబ్జాదారులకు పనికివచ్చిందని అప్పట్లో ప్రజలు మేధావులు గగ్గోలు పెట్టినా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపార్లమెంట్ నియోజకవర్గాన్ని ఒకజిల్లాగా ఏర్పాటుచేశారు. దీంతో ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ నుండి నీటిపారుదల, వ్యవసాయ, పౌరసరఫరా, విద్యుత్‌మొదలైన శాఖలను సమన్వయపరచడంలో సులభతరం అవుతుంది. ప్రస్తుతం తెలంగాణలో ఒక ఎమ్మెల్యే పరిధి రెండు జిల్లాలోనూ, ఎంపి పరిధి ఐదు, ఆరు జిల్లాల్లోనూ ఉన్నది. ఒక ఎమ్మెల్యే ఇద్దరు కలెక్టర్లను సమన్వయపరుచుకుంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధిపరచాలన్న, ఒక ఎంపి ఆరుగురు కలెక్టర్లను సమన్వయపరుస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కష్టంతో కూడుకున్న పని. దీనివలన నియోజకవర్గాల అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రతి జిల్లాకు ఒక పరిపాలన అధికారి ఇందుకు కావలసిన యంత్రాంగం ఎంతో ఖర్చుతో కూడుకున్న విధానం అనవసరపు ఖర్చులు తగ్గించాలి అన్న ఆలోచనలలో ప్రభుత్వంఉంది. కాబట్టి జిల్లాలను కుదించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కేంద్రం కూడా 33 జిల్లాలను ఒప్పుకోకపోగా ప్రస్తుతం అనుకుంటున్న ఒక పార్లమెంట్ నియోజకవర్గం ఒక జిల్లాగా అంటే తెలంగాణలో 17 జిల్లాలకు సుముఖత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రాన్ని భౌగోళికంగా పునర్విభజన చేయవలసిన పరిస్థితులు మన ముందున్నాయి. అందుకే రాష్ట్రప్రభుత్వం పరిపాలన వ్యవహారాలను చక్కదిద్దేందుకుజిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టడంతో నిమగ్నమైందని చెప్పాలి. ●

# జిడిపి పెరుగుదల ప్రజాసమస్యలకు పరిష్కారమా?

డా.కోలాహలం రామ్ కిశోర్

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరుతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం తన పదేళ్ల పాలనా కాలంలో సాధించిన ప్రస్థానాన్ని దేశం మొత్తం తిరిగి వివరించే ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. కేంద్ర మంత్రులు ఈ దిశగా తమ ప్రయత్నాలను ప్రారంభించారు. మనదేశ జాతీయ స్థూల ఉత్పత్తి (జిడిపి) 7శాతం వృద్ధి రేటుతో ప్రగతి పథంలో దూసుకుపోతుందని అంటున్నారు. అంతేకాక 2047 నాటికి గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో 3వఆర్థిక శక్తిగా ఎదుగుతుందని ఆశాభావాన్ని కేంద్ర ప్రభుత్వం ఇటీవల వ్యక్తం చేసింది కూడా. సాధారణంగా జిడిపి వృద్ధి రేటు ఏమేరకు పెరిగిందో చూడాలంటే అంతకుముందు సంవత్సరంతో పోల్చి ప్రస్తుత జిడిపి ఎంత పెరిగిందో ప్రకటిస్తారు. కానీ కేంద్ర ప్రభుత్వం 2021లో కొవిడ్ సందర్భంగా జిడిపి మైనస్ 5.8శాతం మాత్రమే నమోదయింది. దీనితోపోల్చి 2022-23లలో జిడిపి వృద్ధిరేటు ఏడు శాతానికిపైగా వృద్ధికి చేరిందనట్లుగా ప్రభుత్వం లెక్కలు కట్టింది. కానీ వాస్తవాలు పరిశీలిస్తే 2004-14 సంవత్సరాల మధ్య పదేళ్ల కాలంలో జిడిపి వృద్ధిరేటు సగటున 8.1 శాతంగా ఉండింది. అదే పదేళ్ల కాలంలో జిడిప కేవలం 5.4శాతం మాత్రమే ఉంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లు జిడిపి ప్రగతి పథంలో ఉన్నట్లయితే ఆ అభివృద్ధి ఫలాలు సామాన్య ప్రజల నిత్య జీవన విధానంలో ప్రతిబింబించాలి. మరి వాస్తవంగా అలా ఉందా? ఇటీవల ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం ప్రజల మధ్య ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని వెల్లడించింది. అలాగే ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ సంస్థ కూడా తన నివేదికలో గత దశాబ్దకాలంలో దేశంలోని సంపన్నుల ఆదాయం పదిరెట్లు పెరిగిందని స్పష్టంగా వెల్లడించింది. ప్రస్తుతం వారి వార్షికాదాయం నేటి భారతదేశ బడ్జెట్ కంటే అధికమని కూడా తెలిపింది. కేవలం మనదేశ జనాభాలో ఒక్కశాతంగా ఉండే సంపన్న వర్గాలకే మొత్తం దేశ ఆదాయంలో సుమారు 73శాతం పోతుందనీ, ఇక 67 కోట్ల మంది సామాన్య ప్రజల ఆదాయం మాత్రంకేవలం ఒక్క శాతమే పెరిగింది అని పేర్కొంది. మరి దీన్ని ప్రగతి పథం అంటారా? దేశంలో అనునిత్యం విద్యా, వైద్య, నిత్యవసర వస్తువుల




ధరలు పెరిగాయి. ఖర్చులు భారమై కుటుంబాలు రుణ భారంతో ఒరిగిపోయాయి. వడ్డీలు చెల్లించలేక ఉన్న కొద్దిపాటి ఆస్తులు కూడా అమ్ముకుంటున్నారు. దేశంలో ప్రతి యేటా 6.3 కోట్ల మంది దారిద్ర్యంలోకి నెట్టబడుతున్నారని ఈ సంస్థ స్పష్టంగా పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లు దేశంలో జిడిపి వృద్ధి రేటు బాగా ఉంటే, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలి కదా! నిజానికి అలా పెరుగుతున్నాయా? కేంద్ర ప్రభుత్వ హామీ ప్రకారం యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఈ పాటికే ఈ పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇచ్చి ఉండాలి. మరి ఇచ్చారా? లెక్కలు ఉన్నాయా? ప్రస్తుతం దేశంలో నిరుద్యోగిత రేటు 10 శాతం పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. నిజానికి కొత్త కొలువులు రాకపోగా ఉన్న ఉద్యోగాలే ఊడిపోతున్నాయి. ఇప్పటికే దేశ జనాభా కుల, మత, ప్రాంత, లింగ వివక్షలతో కునారిల్లుతుంది. దానికితోడు ఈ ఆర్థిక అసమానతలు కూడా చేరడంతో భారత భవిష్యత్తు ఆందోళనకరంగా ఉందని జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక నిపుణులు వెల్లడిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన జన్‌ధన్ అకౌంట్లలో డబ్బులే లేవు. సామాన్య ప్రజలు తీవ్ర ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారు. 74.1 శాతం భారతదేశ పౌరులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోలేకపోతున్నారని ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ తన నివేదికలో తెలిపింది. జిడిపి వృద్ధిరేటు సాధించడంలో విశేషమైన పాత్ర పోషిస్తున్న కార్మికులు, రైతుల జీవన స్థితిగతులు ఏమైనా మెరుగుపడ్డాయా? అంటే అదీలేదు. ప్రభుత్వ సంస్థల్లోకెల్లా అతిపెద్దదైన రైల్వేలతోసహా ఉద్యోగ నియామకాలను కేంద్రప్రభుత్వం దాదాపు నిలిపివేసింది. ఎటువంటి ఉద్యోగ భద్రతలేని, అత్యంత తక్కువ వేతనాలకు ఈ రోజు కార్మికులు పని చేయవలసి వస్తోంది. కొద్దిగావస్తున్న కొద్దిపాటి ఉపాధి కూడా కాంట్రాక్టు, అసంఘటిత రంగాలనుండే వస్తుంది. వీరికి నెలకు పదిహేను వేలకుమించి ఆదాయం లేదు. మహిళాభివృద్ధి, బేటి పడావో అని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ అంగన్‌వాడి, ఆశ, మిడ్ డే మీల్స్ వంటిరంగాల్లో పనిచేస్తున్న సుమారు కోటి మందికిపైగా మహిళా కార్మికులకు ఉద్యోగ భద్రతలేదు. వేతనాలు కూడా అత్యంత తక్కువ. అవి కూడా సకాలంలో విడుదల కావు. నేడు దేశం వికసిత భారత్ ఏమోకానీ అత్యధికపేద, మధ్యతరగతి ప్రజానీకాన్ని అభివృద్ధి ఫలాల నుండి గెంటివేసే భారత్‌గా రూపాంతరం చెందుతోంది. ఇది ఇలాగే కొనసాగితే 2047కల్లా భారతదేశం ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే ఆందోళన కలుగుతుంది. ●

# ప్రజావాక్కు



## ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్

**ఇప్పుడు** దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా అందరి నోట ఒకటే మాట. అదేమంటే ప్లాస్టిక్ వాడకానికి చరమ గీతం పాడాలిఅని. ముఖ్యంగా పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడంద్వారా జపాన్‌దేశం అత్యంత విజయవంతం కావడాన్ని మనదేశవాసులు, కేంద్ర ప్రభుత్వంవారు తప్పనిసరిగా స్ఫూర్తిగా తీసుకోవాలి. ఎందుకంటే టోక్యో 2020 ఒలింపిక్స్‌లో ఆ దేశానికి చెందిన ప్లాస్టిక్ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి ఒలింపిక్ విజేతలకు పతకాలు తయారు చేసింది అంటే ఆదేశ ప్రభుత్వం ప్లాస్టిక్‌కు ముకుతాడు వేసేందుకు ఎంతటి పక్కా ప్లానింగ్‌తో ముందుకు వెళ్లిందో మనంఇట్టే ఊహించవచ్చు. అంతేకాదు ఒలింపిక్స్‌లో పాల్గొనే అథ్లెట్‌లకు పడుకునేందుకు కార్డ్‌బోర్డు మంచాలను, వాటిపై పరుపులను సైతం రీసైక్లింగ్ ద్వారా తయారు చేసింది అంటే వారి గొప్ప ప్రయత్నానికి హ్యాట్సాఫ్ చెప్పి తీరాల్సిందే. ఎందుకంటే ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా యేటా ఉత్పత్తి అవుతున్న ప్లాస్టిక్‌లో కేవలం గరిష్టంగా పది శాతమే రీ సైక్లింగ్ అవుతుండగా మిగిలినది చెత్త కుప్పల్లో చేరుతున్నది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## బస్సుల సంఖ్యను పెంచాలి

**విజయవాడ** నుంచి రాయచూర్‌కుఎక్కువ బస్సులు నడుపుటకు చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం చాలాతక్కువ సంఖ్యలో బస్సులు నడుస్తున్నాయి. కర్ణాటక ప్రాంతమైన రాయచూర్ ప్రాంతంలోఉన్న ప్రజలసత్సంబంధాలు దృష్టిలో ఉంచుకొని బస్సుల సంఖ్యను అధికంగా పెంచాలి. రాత్రిపూట విజయవాడనుంచి అధిక బస్సులునడపాలి. ప్రజలు విజయవాడకుఎక్కువగా ప్రయాణంచేస్తారు. కాబట్టి రాయచూర్‌కు అధిక బస్సులు నడుపుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## నిధులు కేటాయించాలి

**తెలంగాణ** రాష్ట్రంలో చాలా శాఖలు నిధులలేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. కనీసం కార్యాలయ నిర్వహణ కూడా నిధులు అందుబాటులో లేవు. కొన్ని శాఖలలో స్టేషనరీ కొనుగోలకు అవసరమయ్యే కనీస నిధులను కేటాయించలేకపోతున్నారు. గతంలో ఎక్కువ నిధులతో నడిచిన శాఖలు ప్రస్తుతం నిధుల లేమితో ఉండటం బాధాకరం.

-ఎం.రాజేష్‌కుమార్, నల్గొండ జిల్లా

## అలుపెరగని పోరాటం

**రెండు** తెలుగురాష్ట్రాలలోవాణిజ్య, వ్యాపార కేంద్రాలు, మాల్స్, దుకాణాల నామఫలకాలు 70 శాతం తెలుగు అక్షరాలు కనపడాలన్న నిబంధనల చట్టంతేవాలి. అన్ని షాపులు మాతృభాషను హైలైట్ చేయాలి. మన సంస్కృతి, సంప్రదాయాల్ని ముందుకు తీసుకెళ్లాలి. ప్రాచీన హోదా కలిగిన తల్లిభాష మనుగడ కోసమై అహర్నిశలు అలుపెరగని పోరాటం చేసిన ఎందరో దిగ్గజాల అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ఆర్. వెంకటేష్ చరన్, బెంగళూరు

## కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న

**బీహార్** జన్‌నాయక్ కర్పూరి ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రకటించింది. బీహార్ మాజి సిఎంగా పనిచేసిన ఆయన సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేశారు. విద్యార్థి దశ నుంచే సోషలిస్టు భావాలుకలిగిన ఆయన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. ఉపాధ్యాయులుగా వృత్తిజీవితాన్ని ప్రారంభించి ముఖ్యమంత్రిగా ఎదిగారు. నిరాడంబరంగా జీవించి సామాన్య ప్రజలతో మమేకమై సమాజ న్యాయం కోసం పరితపిస్తూ ఓటమి ఎరుగని నేతగా గుర్తింపు పొందారు. ముఖ్యమంత్రి ఆయన విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత కల్పించారు. మాతృభాషలోనే విద్యాబోధన ఉండాలని సూచించారు. ఆయన పేరును పలుమార్లు భారతరత్నకు సిఫార్సు చేయగా కేంద్రం శతజయంతి వేళ భారతరత్న ప్రకటించారు.

–చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## రైల్వేలైన్ల అనుసంధానం జరిగేనా?

**గత సుమారు** నాలుగు దశాబ్దాల కాలంగా కాకినాడ పోర్టు పిఠాపురం రైల్వేమెయిన్ లైన్ అనుసంధానం చేయాలని కోరిన ప్రయాణికుల కోరిక ఎండమావిగానే ఉన్నది. ప్రస్తుతం కాకినాడ ప్రాంతం స్మార్ట్‌సిటీగా ఎంతో అభివృద్ధి చెందుతున్నది. నిత్యం వేలాది ప్రయాణికులు తూర్పుప్రాంతాలకు అనగా విశాఖపట్నం, ఒడిశా, బెంగాల్ ప్రాంతాలకు ప్రయాణం చేస్తున్నారు. కానీ కాకినాడ పోర్టుకు ప్రయాణికులు చేరుటకు రైళ్లు లేవు. సామర్ల కోట స్టేషన్‌లో రైళ్లు మారి దూర ప్రాంతాల నుంచి కాకినాడ చేరవలసి వస్తున్నది. కావున 2024 బడ్జెట్‌లో ఈ రైల్వేలైన్ల పునఃపరిశీలనకు హెచ్చు నిధులు కేటాయించాలి. రైల్వే మెయిన్‌లైన్స్ ఆరంభం అయ్యేవరకు ప్రత్యామ్నాయంగా కాకినాడపోర్టు నుండి రైళ్లు నడపాలి.

-జె.సుధాకర్ పట్నాయక్, కాకినాడ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'దేశానికి ఆదర్శం మన సంక్షేమ పథకాలు'

కంచికచర్ల జనవరి 24 ప్రభాత వార్త : రాష్ట్ర అభివృద్ధి కాక ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని నందిగామ శాసనసభ్యులు డాక్టర్ జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. గొట్టుముక్కల, కునికినిపాడు, చెవిటికల్లు గ్రామాలలో ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలతో మమేకమైన జగనన్న ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాల ద్వారా అందిన



లబ్ధినిగురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి సంక్షేమ పథకాలుఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్రంలో ప్రవేశపెట్టి వాటి ద్వారా ప్రజలు లబ్ధి చేకూరే విధంగా పలు పథకాలను రాష్ట్ర ప్రజలకుఅందించడం జరుగుతుంది అని అన్నారు. మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పలుదేశాలకు ఆదర్శగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దారన్నారు. మరలా రేపు రాబోయేఎన్నికల్లో జగనన్నకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సచివాలయం వాలంటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పరిటాల రవి వర్ధంతి

నందిగామ జనవరి 24 ప్రభాత వార్త : ఫ్యాక్షనిర్మలనే ప్రధాన ధ్యేయంగా రాజీలేని పోరాటం సాగించి అసువులు బాచిన నేత మాజీ ఎమ్మెల్యే పరిటాల రవి అనినందిగామ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య తెలిపారు. మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం నేత మాజీ



ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం నేత మాజీ ఎమ్మెల్యే పరిటాల రవీంద్ర వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాస్థానిక పార్టీ కార్యాలయంలో దేశం కార్యకర్తలునాయకుల నడుమ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యేల సౌమ్య మాట్లాడుతూ రాయలసీమ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన మహానయకుడు పరిటాల రవి అని మాజీ ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కౌన్సిలర్లులతో పాటు దేశం కార్యకర్తల నాయకులు పాల్గొన్నారు.

## దుర్మార్గపు పాలనను అంతమొందిద్దాం : తంగిరాల

నందిగామ. జనవరి 24 ప్రభాతవార్త : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలన అంతమొందించేందుకు ప్రజల సమయత్తాంకావాలని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాలసౌమ్య పిలుపునిచ్చారు. నందిగామ 13వ వార్డు నందు శ్రీ సాయి దుర్గ రెసిడెన్సి అపార్ట్మెంట్ నందు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, దేశ నాయకులు కార్యకర్తలు కలిసి బాబు షూరిటీభవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందిగామ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చంద్రబాబునాయకుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు మాజీ ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు అవినీతిపరాకాష్టకుచేరుకున్నాయన్నారు. కులాలు



మతాలు ప్రాంతాల మధ్య చిచ్చులు పెడుతూ జగన్ మోహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టిస్తు బడుగు బలహీన వర్గాల వారిని అణగదొక్కటమే పనిగా పెట్టుకున్నారాని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి నోచుకో పోగా రాష్ట్రంలో రోడ్లు గుంతల మాయంగా మారాయి అన్నారు. జగన్ రెడ్డి ఈ నాలుగున్నర ఏళ్ల రాష్ట్రాన్ని ఉద్ధరించింది ఏమీ లేదన్నారు. మళ్లీ రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేద్దామని ప్రజలకు మాజీఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కౌన్సిలర్లతో పాటు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా 'జగనన్న ఆరోగ్య సురక్ష'

నందిగామ,జనవరి 24 ప్రభాత వార్త : నందిగామ పురపాలక సంఘ పట్టణ పరిధిలో ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపడుతునన జగన్న ఆరోగ్య సురక్షా - 2 కార్యక్రమమును 9వ సచివాలయం డి వి ఆర్ కాలని నందు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డాక్టర్ యస్ జయరాం మాట్లాడుతూ జగనన్న ఆరోగ్యసురక్ష పథకం ఇప్పుడు ప్రతి ఒక్కరి ఆరోగ్యం



గురించి వాకబు చేసి, ముందస్తుగానే వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి ప్రభుత్వ సిబ్బంది వాకబు చేస్తారని, ఆ తర్వాత వైద్య శిబిరాల్లో పరీక్షలు చేసిన అవసరమైనవారికి మెరుగైన వైద్యం అందిస్తారని వెల్లడించారు. దీని ద్వారా ఆరోగ్య సమస్యలు మరింత పెద్దవై, చికిత్సకు లొగని దశకు చేరకుండా ముందుగానే గుర్తించి, వైద్య అందించి,ఆరోగ్యవంతులుగా చేయడం ఈ కార్యక్రమమ యొక్క ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమములో మెడికల్ ఆఫీసర్లు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీల ప్రారంభం

నందిగామ జనవరి 24 ప్రభాత వార్త : ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఉజ్వల భివష్యత్తు అందించే లక్ష్యంతో ఆడుదాం ఆంధ్ర నిర్వహణ నందిగామ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల (జడ్పిహెచ్‌యస్)లో నిర్వహిస్తున్న నియోజకవర్గం జగన్ మోహన్ రావు బుధవారం ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో పరిచయం చేసుకొని, కొద్దిసేపు వాలీబాల్ మ్యాచ్‌నువీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని చెప్పారు. గ్రామీణ స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీసి వారికి ఉజ్వల భవిష్యత్ అందించే లక్ష్యంతో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు



శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఉరుకుల పరుగులజీవితంలో దేహదారుఢ్యం, శారీరక వ్యాయామం విలువను చాటి చెప్పడంతో పాటు. ప్రతిభగల క్రీడాకారులను ఉన్నత వేదికలకు పరిచయం చేసేలా టోర్నిలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికేగ్రామస్థాయి మండల స్థాయి పోటీలు పూర్తయి. నియోజకవర్గస్థాయిలో పోటీలు జరుగుతున్నా యని. అనంతరం జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయని. విజేతలైన క్రీడాకారులకు ప్రభుత్వంప్రత్యేక ప్రోత్సా ప ాకాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఏఈ, వైస్ చైర్మన్, పలు పాఠశాలల పీఈటీలు, పీడీలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త



## 'మంచినీటి సరఫరాలో లోపాలు లేకుండా చూడండి'

విజయవాడ కార్పొరేషన్,జనవరి 24,ప్రభాతవార్త: ప్రజలకు త్రాగునీటిలో ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా చూసుకోవాలని, నీటిని శుద్ధి చేసే ఫిల్ట్రేషన్ బెడ్స్‌ను తరచూ శుభ్రపర్చి,శుభ్రమైన నీటిని ప్రజలకు అందించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన 38వ డివిజన్ లోని కెఎల్ రావు హెడ్ వాటర్ వర్క్స్‌లో జరుగుతున్న



నీటి శుద్ధతను పరిశీలించారు. కృష్ణానది నుండి వచ్చే నీళ్ళలో ఆల్గే ఎక్కువగా ఉడటం వలన నీటని శుభ్రపర్చే ఫిల్టర్ బెడ్స్‌ని తరచూ శుభ్రపర్చి,మరింత శుద్ధి చేయాలని, ఫిల్టరేషన్ బెడ్స్‌ను శుభ్రపర్చే క్రమంలో అవసరమైతే లేబర్ని పెంచాలని ఆదేశించారు. నగర పౌరులకు త్రాగునీరు అందించే క్రమంలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలన్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు,ఎస్ఇ (ప్రాజెక్ట్స్) రామ్మోహనరావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అతావుల్లా దర్బార్ అండ్ దర్గాను సందర్శించిన హాషిముద్దీన్

ఎ కొండూరు, జనవరి 24 ప్రభాతవార్త :ప్రపంచ ప్రఖ్యాత సూఫీ క్షేత్రం ఇరాక్ దేశంలోని బాగ్దాద్ షరీఫ్‌లో వేంచేసి ఉన్న హజరత్ గౌసెపాక్ బడేపీర్ మహాత్ముల వారి ఆధ్యాత్మి వారసులు ప్రపంచ ప్రఖ్యాత సూఫీ పీఠాధిపతి హుజూర్ షేక్ సయ్యద్ హషిముద్దీన్ అల్ గీలాని ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె బాబె ఎ బాగ్దాద్ ప్రఖ్యాత సూఫీ ఆధ్యాత్మిక క్షేత్రం దక్షిణ భారతదేశ సూఫీ చక్రవర్తి అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ అల్ బొగ్దాది బాబా వారి దర్బార్ అండ్ దర్గాను మంగళవారం రాత్రి సందర్శించారు. ఈ



సందర్భంగా బాబా ఆధ్యాత్మిక వారసుడు పీఠాధిపతి పీర్‌జాదా ముహమ్మద్ మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా వారు నిర్వహించిన పవిత్ర గ్యార్వీ షరీఫ్ ధార్మిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అతావుల్లా బాబా దివ్య సమాది వద్ద బాబా వారి ధర్మపత్ని అమ్మాజాన్‌ల పవిత్రాత్మకు శాంతి చేకూరాలని వీరు దువా చేసి కులమతాలకతీతంగా వచ్చిన బాబా వారి భక్తులను దీవించారు. అతావుల్లా బాబా సుమారు 63 సంవత్సరాలకు పైగా నిర్వహిస్తున్న లంగర్ షరీఫ్ కార్యక్రమం ఆఖరి ప్రపంచం (ప్రళయదినం) వరకు దిగ్విజయంగా కొనసాగాలని సర్వేశ్వరుడైన అల్లాకు దువా (వేడుకోలు) చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ వాస్తు శాస్త్ర నిపుణులు దైవజ్ఞ జిఎం జాఫర్ షరీఫ్, విజయనగరం దర్గా పీఠాధిపతి డాక్టర్ ఎండి ఖలీల్ బాబు బొగ్దాది తాజ్ ఖాదర్ బాబు ఎంఎంఎ ఖాద్రీ వేమూరు మండలం జంపని ఎఎబిఎస్‌టిఎ దర్బార్ ఫౌండర్, అతావుల్లా బాబా ప్రియశిష్యుడు అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషాతాజ్ ఖాదరీ, విసన్నపేట కుమార్ ఎడ్యుకేషన్ సొసైటీ అధినేత అప్పికట్ల కుమార్, ఫైరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## 'జావా 350 పునర్నిర్మాణం'

విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త : జావా యెజ్డి మోటార్‌సైకిల్స్ సగర్వంగా పునర్నిర్మించిన జావా 350 కాలాతీత అందం పటిష్టమైన ఇంజనీరింగ్‌తో కొత్త జావా 350 అందుబాటులోకి వచ్చిందని సంస్థ పేర్కొంది. భారతదేశంలో ఉన్న అత్యంత వేగవంతమైన ఉత్తమ నిర్వాహణ ఉత్తమ బ్రేకింగ్, సురక్షితమైన మెరూన్, నలుపు, మిస్టిక్ ఆరెంజ్ రంగుల్లో అందుబాటులో ఉందని తెలిపారు.

## మొదటి జీవిత హామీ

విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త : మొట్టమొదటి యాన్యుటీ ప్లాన్‌తో కొనుగోలు చేసిన తేదీ నుండి ఎప్పుడైనా ప్రీమియంలో వాపసు సౌకర్యం కల్పించినట్లు తెలిపింది. 100శాతం వాపసుతో ఎన్‌హాన్సర్ బెనిఫిట్‌తో ఐసిఐసిఐ ప్రూ గ్యారెంటీడ్ పెన్షన్ ప్లాన్ ఫ్లెక్సీని ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రారంభించింది. ప్రీమియం మినహాయింపుతో జాయింట్ లైఫ్‌ను కస్టమర్‌లు ఎంచుకోవచ్చని సంస్థ పేర్కొంది.

## 'విస్తృత సేవా కార్యక్రమాలే తెదేపాకు వెన్నుదన్ను'

ఎ కొండూరు, జనవరి 24 ప్రభాతవార్త :విజయవాడకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు నందెపు జగదీష్ ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో ట్రస్ట్ విస్తృత సేవా కార్యక్రమాల్లో భాగంగా తిరువూరు నియోజకవర్గంలోని తిరువూరు, ఎ కొండూరు, విస్సన్నపేట, గంపలగూడెం



మండలాల్లో పేదలకు సేవా కార్యక్రమాలు ఆర్థిక సాయం అందిస్తూ తిరిగి తన సేవా కార్యక్రమాలను ఇటీవల ప్రారంభించడం పట్ల దళిత గిరిజన బిసి మైనార్టీ వర్గాల పేద ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ ట్రస్ట్ చైర్మన్ గతంలో కిడ్నీ రోగులు ఎక్కువగా ఉన్న దళిత గిరిజన ప్రాంతాల్లో పర్యటించి వారికి పౌషికాహారం, ఆర్థిక సాయం అందించి తన మానవతను నిరూపించడం పట్ల బాధితులు అభినందిస్తున్నారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయడం తిరిగి చంద్రబాబును సిఎంగా ఎన్నుకోవడం ద్వారా రాష్ట్రాభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలా ఉంటాయని అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువతకు రోల్ మోడల్‌గా నిలవడం ఎంతో ప్రశంసించదగ్గ విషయమని తెలుగుదేశం పార్టీ గెలుపే నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని, ప్రాజెక్టుల నిర్మాణం ప్రత్యేక హోదా లిఫ్ట్‌ల నిర్మాణం ద్వారా నవ్యాంధ్రప్రదేశ్ పాడి పంటలతో అభివృద్ధి సంక్షేమంతో కళకళలాడే రోజులు దగ్గరలో ఉన్నాయని జగదీష్ బుధవారం మీడియాకు తెలిపారు.

## 'స్పెల్‌బీ విజేత ఆర్ మీరా'

విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త :జీవిత భీమా సంస్థల్లో ఒకటైన ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారంచుట్టిందఇ. నగరంలో తమ స్పెల్‌బీ – స్పెల్ మాస్టర్స్ ఆఫ్ ఇండియా 13వ ఎస్‌బిఐ లైఫ్ స్పెల్‌బి 2023 ఎడిషన్ రీజనల్ ఫైనల్‌ను విశాఖ వ్యాలీ స్కూల్‌కు చెందిన ఎనిమిదవ తరగతి చదువుతున్న ఆర్ మీరా గెలుచుకుంది. 2024 ఫిబ్రవరి గ్రాండ్ ఫినాలేలో నగరంలోని 10 పాఠశాలలకు చెందిన 4043 మంది విద్యార్థులలో ఎంపిక కాబడిన 37మంది విద్యార్థులతో పోటీపడనుంది.

## 'మహీంద్రా నూతన వేరియంట్లు'

విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త : మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్, డీజిల్, సిఎన్జీ డ్యుయో వేరియంట్లలో లభ్యమయ్యే కొత్త సుప్రో ప్రాఫిట్ ట్రక్ ఎక్సెల్ సిరీస్‌ను విడుదల చేసినట్లు ప్రకటనలో వెల్లడించింది. సుప్రో ప్లాట్‌ఫారమ్ విజయంపై ఆధారపడి ప్రాఫిట్ ట్రక్ ఎక్సెల్ సిరీస్ రూపొందించబడింది.

## అభివృద్ధి దశలో కండ్రిక ఇన్నర్ రోడ్ జంక్షన్

విజయవాడ కార్పొరేషన్,జనవరి 24,ప్రభాతవార్త: విజయవాడకు మరింత శోభను,అందాన్ని పెంచే ప్రాజెక్ట్ అయిన కండ్రిక ఇన్నర్ రోడ్ జంక్షన్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బుధవారం ఆయన కండ్రిక ఇన్నర్ రోడ్ జంక్షన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కండ్రిక ఇన్నర్ రింగ్ రోడ్ జంక్షన్



అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడానికి రోడ్లు,భవనాల శాఖ,విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త చర్యలు చేపట్టాలన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బందిని అక్కడున్న భౌగోళిక స్థితిగతులను బట్టి ఒక ప్రణాళిక సిద్ధం చేయనున్నారు. త్వరితగతిన ఆ ప్రణాళికను పూర్తి చేసి ఒక నివేదికను సమర్పించి జంక్షన్ అభివృద్ధిని వెంటనే మొదలుపెట్టాలన్నారు. ఈ పర్యటనలో నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్,ఎసిపి మోహన్‌బాబు,రోడ్డు,భవనాల శాఖ డిఈ శశిభూషన్ తదితరులు పాల్గొన్నారు.

## బెజవాడలో 144 సెక్షన్

విజయవాడ క్రైం,జనవరి 24,ప్రభాతవార్త: బెజవాడలో 144 సెక్షన్ సిఆర్‌పిసి క్రింద నిషేదాజ్ఞలు అమలు చేయనున్నట్లు సిపి క్రాంతి రాణా టాటా బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా ఉండేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఈ సెక్షన్‌ను అమలు చేయనున్నట్లు ఆయన రపకటించారు. ఈ నెల 26 నుండి మార్చి 15 వరకు 50 రోజుల పాటు ఈ నిషేదాజ్ఞలు అమల్లో ఉంటాయని తెలిపారు.ఈ సమయంలో పోలీస్ కమీషనరేట్ పరిధి లోని ఇబ్రహీంపట్నం,భవానీపురం,ఒన్‌టౌన్,టుటౌన్,ఎస్‌ఎన్‌పురం,ఏఎస్‌నగర్,నున్న,గవర్నర్‌పేట,సూర్యారావుపేట,కృష్ణలంక,మాచవరం,గుణదల,పటమట పోలీస్ స్టేషన్ల పరిధిలో నలుగురు లేదా అంతకు మించి ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో గుమిగూడరాదని, కర్రలు,రాళ్ళు,ఇతర మారణాయుధాలు పట్టుకుని సంచరించరాదని, నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## మొక్కుబడిగా కంచికచర్ల మండల పరిషత్ సమావేశం !

కంచికచర్ల జనవరి 24 ప్రభాత వార్త : కంచికచర్ల మండల పరిషతునత కార్యాలయంలో బుధవారం నాడు ఎంపీపీ మలక బషీర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంనకు కొందరు ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు మరియు కొందరు అధికారులు గైర్హాజరయ్యారు. హాజరైన ఎంపీటీసీ




సభ్యులు సర్పంచులుకొంతమంది అధికారులతోనే తూ తూ మంత్రంగా అధికారులు సమావేశాన్ని జరిపిముగించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, వైస్‌ఎంపీపీలు బండి మల్లికార్జునరావు, మాధవి, కంచికచర్ల ఎంపీటీసీ సభ్యులు వేమా రోజా రమణి, గుగులోతు ఇందిరా, వెంపరాల వెంకటేశ్వరరావు, మండలంలోని కొంతమంది ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు అధికారులు మాత్రమే పాల్గొన్నారు.


### శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్ల దేవస్థానం
**శ్రీశైలం-518101, నంద్యాల జిల్లా-ఆంధ్రప్రదేశ్**

SRISAILA DEVASTHANAM

**ప్రకటన**

ఆర్.సి.నెం. SBMSD-ADMN0ACM/1/2024-ACMD(F1)-SBMSDLM తేది : 20.01.2024

శ్రీశైల దేవస్థానమునకు "కుటీర నిర్మాణ పథకము" క్రింద కాటేజీలు / గదులు నిర్మించిన దాతలు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు సందర్భముగా తేది : 01-03-2024 నుండి 11-03-2024 వరకు వసతి కావలసిన వారు తేది : 15-02-2024 లోపు ఈ కార్యాలయమునకు లిఖిత పూర్వకముగా లేఖలు పంపవలెను. తదుపరి వచ్చిన అభ్యర్థనలు పరిశీలించు అవకాశము ఉండదు మరియు అలాంటి దాతలకు వసతి గదులు కెటాయించుటకు వీలుకాదు. ఈ విషయములో దాతలు సహకరించవలసినదిగా కోరడమైనది.

**డి.పెద్దిరాజు**, యం.ఎ. డిప్యూటి కలెక్టర్ & కార్యనిర్వహణాధికారి, శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం.



### విజయవాడ నగరపాలక సంస్థ
### షార్టు టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు

ఆర్.సి.యన్ 1-110676/2023 - E.No.43301 తేది.24-01-2024

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కాకరపర్తి భావన్నారాయణ కమర్షియల్ కాంప్లెక్స్‌పై నూతనముగా 2వ అంతస్తు నందు 25 షాపులకు గుడ్‌విల్ ప్రాతిపదికన నిర్మించుటకు టెండరు-కం-బహిరంగ వేలము ప్రక్రియ ద్వారా లీజుకు కేటాయించుటకు టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

షెడ్యూలు వివరములు:

కాకరపర్తి భావన్నారాయణ కమర్షియల్ కాంప్లెక్స్, 2వ అంతస్తు నందలి షాపులు

| వ. నెం. | కేటగిరి | షాపు నెం. | ఒక్కొక్క షాపు విస్తీర్ణము చ॥అ॥లలో | ఆఫీసువారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ గుడ్‌విల్ రూ. | ధరావత్తు (ఇ.ఎమ్.డి.) రూ. | నెలసరి అద్దె రూ. | షెడ్యూలు ఖరీదు + జి.యస్.టి. ఒక్కొంటికి రూ. | లీజు కాల పరిమితి |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | జనరల్ వారికి | 1,3 & 4 | 134 | 5,14,828/- | 1,28,710/- | 5,494/- | 3,000/- + 540 (GST) = 3,540/- | 3 సం॥లు |
| | | 5&9 | 126 | 4,84,092/- | 1,21,030/- | 5,166/- | | |
| | | 10 | 263 | 10,10,446/- | 2,52,620/- | 10,783/- | | |
| | | 11, 12, 13 & 14 | 100 | 3,84,200/- | 96,050/- | 4,100/- | | |
| | | 15, 18, & 19 | 94 | 3,61, 148/- | 90,290/- | 3,854/- | | |
| | | 17 & 20 | 196 | 7,53,032/- | 1,88,260/- | 8,036/- | | |
| | | 21 | 175.57 | 6,74,540/- | 1,68,640/- | 7,198/- | | |
| | | 23 | 79.29 | 3,04,632/- | 76,160/- | 3,251/- | | |
| | | 24 | 83.79 | 3,21,921/- | 80,480/- | 3,435/- | | |
| 2 | షెడ్యూల్ కులములకు (SC) | 2 | 134 | 5,14,828/- | 1,28,710/- | 335/- | | |
| 3 | | 7 | 126 | 4,84,092/- | 1,21,030/- | 315/- | | |
| 4 | | 16 | 94 | 3,61,148/- | 90,290/- | 235/- | | |
| 5 | | 22 | 79.29 | 3,04,632/- | 76,160/- | 198/- | | |
| 6 | షెడ్యూల్ తెగలకు (ST) | 8 | 126 | 4,84,092/- | 1,21,030/- | 315/- | | |
| 7 | | 25 | 83.79 | 3,21,921/- | 80,480/- | 210/- | | |
| 8 | దివ్యాంగులకు (PHC) | 6 | 126 | 4,84,092/- | 1,21,030/- | 315/- | | |

టెండరుదారుడు ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తములో 25% టెండరు ఆమోదము పొందిన వెంటనే, తదుపరి 25% బేస్ మెంట్ నిర్మాణము పూర్తి అయిన వెంటనే, తదుపరి 25% శ్లాబ్ నిర్మించు రోజున, మిగిలిన 25% షాపు అప్పగించునపుడు చెల్లించవలయును.

**టెండరు షెడ్యూల్ జారీ చేయు కాల వ్యవధి:** ది.25-01-2024 నుండి 07-02-2024 వరకు (ఉ.11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు)

**టెండరు దాఖలు చేయు సమయము** : ది.08-02-2024 ఉ.11.00 గం.ల నుండి మ.2.00 గం.ల వరకు

**బహిరంగ వేలము నిర్వహించు సమయము** : ది. 08-02-2024 సా. 4.00 గం.లకు

ఇతర వివరముల కొరకు సత్యనారాయణపురంలోని సర్కిల్-II కార్యాలయము ఆవరణలో గల ఎస్టేట్ సెక్షన్ నందు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

గమనిక: టెండరు తేది, సమయము, ప్రదేశము మార్చుటకు, టెండరు ఆమోదించుటకు, తిరస్కరించుటకు కమీషనరు గారికి అధికారము కలదు.

సం/- ఎస్టేట్ ఆఫీసర్

## ఎస్ఆర్‌కెటి కాలనీలో రూ.3.5 కోట్లతో అభివృద్ధి : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, జనవరి 24 ప్రభాతవార్త : పట్టణానికి శివారు కాలనీగా ఉన్న ఎస్ఆర్‌కెటిలో రూ.3.5 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కాలనీలో ఇంటింటికి వెళ్ళి వారి సమస్యలను అధికారులతో కలిసి అడిగి తెలుసుకున్నారు. గడిచిన నాలుగున్నరేళ్ళ కాలంలో వైకాపా ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా వారికి వివరించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ అడుగు ముందుకు వేస్తున్నారని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ మంచి మెజార్టీతో తిరిగి ఆయనను సిఎంగా చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశంపార్టీ చెప్పేవన్నీ అబద్దాలని చేసేవన్నీ మోసాలన్నారు. ప్రస్తుతం ఎన్నికల సందర్భంగా ప్రతిపక్షపార్టీలు చెప్పే అబద్దాలను, ప్రచారం చేస్తున్న అసత్యాలను నమ్మవద్దన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ కార్యక్రమంతో మంచి జరిగిందా లేదా అనేది మాత్రమే చూడాలని తెలిపారు. కాలనీలో సి.సి.రోడ్లు, డ్రైన్లు రూ.3.5 కోట్లతో నిర్మించామన్నారు. అదే విధంగా రూ.73 లక్షలతో ఇంటింటికి మంచినీటి కుళాయి పథకాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## పది రూపాయల కాయిన్స్‌ను వినియోగించుకోవచ్చు : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, జనవరి 24 ప్రభాతవార్త : ప్రజలు పది రూపాయల కాయిన్స్‌ను వినియోగించుకోవచ్చని, ఇందుకు ఎటువంటి అభ్యంతరాలు లేవని గమనించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. బుధవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో రూ.10ల కాయిన్స్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ రూ.10ల కాయిన్‌లపై ఎటువంటి అపోహలు వద్దన్నారు. రూ.10ల నోట్లు ఏ విధంగా చలామణిలో ఉన్నాయో అదే విధంగా రూ.10ల బిళ్ళలు సైతం వినియోగించుకోవచ్చన్నారు. ప్రస్తుతం రూ.10ల నోట్లు దొరకని పరిస్థితి ఉందన్నారు. వ్యాపారులకు ఎంతో ఇబ్బందిగా ఉందన్నారు. ఇవ్వడం, తీసుకోవడం మొత్తం పూర్తిగా అధికారికంగా ఉంటుందన్నారు. రిజర్వుబ్యాంక్ వారి అనుమతితో రూ.10ల కాయిన్స్ చెల్లుబాటులో ఉన్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.



## జనవరి 26న ఉచిత మెడికల్ క్యాంప్



నరసరావుపేట, జనవరి 24 ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండవీడు ఇ.యన్.టి.హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు. బుధవారం వైద్యశాలలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పుట్టిన పిల్లలకు ఎటువంటి వినికిడి ఇబ్బందులు ఉన్నా కాంక్లియర్ ఇంప్లాంటేషన్ సౌకర్యం వైద్యశాలలో ఉందన్నారు. వైద్యశిబిరంలో ముక్కు, చెవి, గొంతు సమస్యలకు సంబంధించి ఉచిత వైద్య పరీక్షలు, అవసరమైన వారికి మందులు అందజేస్తామన్నారు. అదే విధంగా ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నా లేకున్నా ఎంపికైన చేసిన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలను నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్యసేవలను పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీవర్షిణి, డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, సిఈవో మస్తాన్‌రెడ్డి, మేనేజర్ మహేష్, అశోక్, ఫార్మసిస్ట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో అంజిరెడ్డి హాస్పటల్ రికార్డు


నరసరావుపేట, జనవరి 24 ప్రభాతవార్త : రెండు తెలుగు రాష్ట్రాల్లో డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్స్ పుట్టుకతో మూగ, చెవిటి పిల్లలకు ఉచితంగా ఆరోగ్యశ్రీ శస్త్ర చికిత్సలను నిర్వహించి రికార్డు సృష్టించిందని హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం వైద్యశాలలో



జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలను తెలియయజేశారు. 13 మంది చిన్నారులకు ఉచిత ఆరోగ్యశ్రీ, సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. సర్జన్ డాక్టర్ రాజేష్ 50 సర్జరీలు పూర్తి చేసినట్లు చెప్పారు. శస్త్ర చికిత్సల అనంతరం ఎటువంటి ఫిర్యాదులు లేకుండా విజయవంతమైనట్లు తెలియజేశారు. సమావేశంలో మేనేజర్ సత్య తదితరులు పాల్గొన్నారు.

## నాగబాబును కలిసిన జనసేన నాయకులు

నరసరావుపేట, జనవరి 24 ప్రభాతవార్త : సినీనటులు, జనసేన నాయకులు కొణిదల నాగేంద్రబాబును జనసేన నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వ్యక్తిగత పర్యటనలో భాగంగా నరసరావుపేటకు వచ్చిన ఆయనను జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి సయ్యద్ జిలానీ, నాయకులు షేక్.అష్రూఫ్, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, ఆర్కే యాదవ్ తదితరులు



కలిసిన వారిలో ఉన్నారు. ఆయనను పూలమాలలు, బొకేలతో సత్కరించారు. ఆయన రాక తమకు ఎంతో సంతోషాన్ని కలుగజేసిందన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గంలో చేస్తున్న వివిధ కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించడం జరిగిందని సయ్యద్ జిలానీ తెలియజేశారు. కాగా కొణిదల నాగేంద్రబాబు తొలుత జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుండి వచ్చినటువంటి కాపు సామాజికవర్గ నాయకులు, యువతతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జనసేన పార్టీకి అండగా నిలవాలని, ఎన్నికల్లో మద్దతు తెలపాలని నాగబాబు కోరారు.


## ఠాకూర్‌కు భారతరత్న పురస్కారం పట్ల హర్షం

నరసరావుపేట టౌన్, జనవరి 24 ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమరయోధులు కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న పురస్కారం లభించింది. ప్రభుత్వం ఆయనకు ఈ పురస్కారాన్ని ప్రకటించడం పట్ల ఏపి బిసి సమాఖ్య సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు బొందిలి శ్రీనివాససింగ్, జి.సాంబశివరావు, డాక్టర్ జోగేశ్వరబాబు, బొందిలి సీతారామసింగ్‌లు మాట్లాడారు. బిసి నాయకులకు సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు. బీహార్‌లో వ్యవసాయ కుటుంబంలో జన్మించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు ఠాకూర్ సేవలు అందించారని తెలిపారు. బిసిల కోసం 26 శాతం రిజర్వేషన్ కల్పించారని తెలిపారు. 1952లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన 1988 వరకు ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చారని నాయకులు తెలియజేశారు.

## ఘనంగా డ్రైవర్స్ డే

నరసరావుపేట టౌన్, జనవరి 24 ప్రభాతవార్త : నరసరావుపేట ఆర్టీసీ డిపోలో బుధవారం ఘనంగా డ్రైవర్స్ డే ను నిర్వహించారు. జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్.వి.శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి, అసిస్టెంట్ మేనేజర్ అన్నపూర్ణ కార్యక్రమానికి హాజయ్యారు. డ్రైవర్లకు గులాబీ పూలను ఇచ్చి వారి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. జిల్లా అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలన్నారు. తప్పనిసరిగా రోడ్డు నిబంధనలను పాటించాలని, ప్రయాణికులను గమ్యాన్ని సురక్షితంగా చేర్చడంతో పాటు వారి క్షేమాన్ని పరిగణలోకి తీసుకొని బస్సులను నడపాలని కోరారు.

# పల్నాడు జిల్లా వార్త



## అమరావతి ఉసురుతీసిన పాపం జగన్‌కు ఊరికేపోదు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జనవరి24,ప్రభాతవార్త: ఆంధ్రుల ఆశల సౌధం ప్రజారాజధాని అమరావతి ఉసురు జగన్‌కు ఊరికేపోదని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం తన నివాసంలోఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం కోసం, రేపటితరం భవిష్యత్‌కోసం చంద్రబాబు ఒక్క పిలుపుతో 33వేల ఎకరాల బంగారు భూములను రాజధానికి ఇచ్చిన రైతుల త్యాగాన్ని స్వార్ధ రాజకీయాలకు జగన్ బలిపెట్టారని ప్రత్తిపాటి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆంధ్రజాతి ఆలనాటి వైభవదీప్తులకు ప్రతిరూపంగా నిర్మించతలపెట్టిన అమరావతిని ఈ పరిస్థితులలో చూస్తే కడుపు తరుక్కుపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌చేసిన ఈ పాపానికి వచ్చే ఎన్నికలలో ప్రజాతీర్పురూపంలో తగిన శిక్ష అనుభవించకతప్పదని, వైకాపా మట్టికొట్టుకొని పోవడం ఖాయమని ప్రత్తిపాటి తెలిపారు. గొప్ప ఆశయంతో తలపెట్టిన రాజధాని అమరావతి పరిరక్షణకు రైతులు అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు. నేటికి ఆ ఉద్యమం 1500వ రోజులకు చేరిన సందర్భంగా వారికి సంఘీభావాన్ని ప్రకటించారు. మరికొన్ని రోజులలో రాష్ట్రానికి జగన్‌శని వదిలిపోవడంతో పాటు అమరావతికి మంచి రోజులు రానున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్ర భవిష్యత్, రైతుల త్యాగాల విలువ తెలియని వ్యక్తి ఐదేండ్లు ఈ రాష్ట్రాన్ని పాలించడమే అతిపెద్ద దురదృష్టం అని ప్రత్తిపాటి అన్నారు. అమరావతికి సంబంధించి తెలుగుదేశం, జనసేన కూటమి విధానం ఇప్పటికే స్పష్టంగా ప్రకటించామని, తమ ప్రభుత్వం రాగానే అమరావతిని అద్భుతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ దిశగా ముందడుగు వేసేందుకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైకాపాకు ఒక్కసీటు కూడా దక్కనీయకుండా చూసుకోవాల్సిన భాధ్యత ప్రజలు, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలపై ఉందని ప్రత్తిపాటి తెలిపారు. అది గ్రహించే ఇప్పటికే అధికార వైకాపా తరుపున పోటీచేయటానికి కూడా ఎవరూ సాహసం చేయడంలేదని ప్రత్తిపాటి ఈ సందర్భంగా వివరించారు.



## రామ్మోహన్‌బాబుకు ఘననివాళి



చిలకలూరిపేట,జనవరి24,ప్రభాతవార్త: వైసిపి సీనియర్ నాయకులు నిమ్మల మురళీకృష్ణ అన్నయ్య నిమ్మల రామ్మోహన్‌బాబు ఈ నెల14వ తేదీన మరణించారు. కాగా ఆయన దశదిన కర్మ సందర్భంగా వారి స్వగ్రామమైన గోనెపూడిలో వారి నివాసానికి శాసనమండలి సభ్యుడు, కృష్ణ,గుంటూరు,ఎన్టీఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ వెళ్లి రామ్మోహన్‌బాబు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తోపాటు వైసిపి నాయకులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, సోమేపల్లి వాసు, హిదయతుల్లా, రత్నారెడ్డి, సాతులూరి కోటి, హనుమంతురావు, రవీంద్రరెడ్డిలు పాల్గొని నివాళులు అర్పించారు.

## పేదలకు అండగా సిఎం సహాయనిధి :'మల్లెల'

చిలకలూరిపేట,జనవరి24,ప్రభాతవార్త: పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని, బాదితులకు నాణ్యమైన వైద్యం అందుతుందని చిలకలూరిపేట నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు అన్నారు. పట్టణంలోని 34వ వార్డుకు చెందిన రమావత్ రాంసింగ్ నాయక్‌కు ముఖ్యమంత్రి సహాయనిధిద్వారా వచ్చిన రూ 40వేల చెక్కును బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాజేష్‌నాయుడు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, 34,35 వార్డుల కౌన్సిలర్లు కోటానాయక్, రమణీబాయి, వైసిపి నాయకులు షేక్ దరియావలి, శొంఠిశ్రీను, మీసాలరవి, నరసింహనాయక్, మంత్రునాయక్ తదితరలు పాల్గొన్నారు.



## పేట ఇన్నర్‌వీల్ క్లబ్‌కు జాతీయ పురస్కారం

చిలకలూరిపేట,జనవరి24,ప్రభాతవార్త: ఇన్నర్‌వీల్ జిల్లా 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా 100 కార్యక్రమాలు చిలకలూరిపేట క్లబ్ ఇప్పటికే పూర్తిచేసుకున్న సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు మారెళ్ల ఇందిరకు ఇన్నర్‌వీల్ 315 జిల్లా చైర్మన్ కోలా విజయలక్ష్మి నేషనల్ అవార్డును



బుధవారం పట్టణంలోని శ్రీకన్వెన్షన్‌లో జరిగిన జిల్లా కాన్ఫరెన్స్‌లో అందచేశారు. ఈ కాన్ఫరెన్స్‌లో తెలంగాణా రాష్ట్రంలోని అన్నిజిల్లాలు, ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని అన్ని జిల్లాలకు చెందిన ఇన్నర్‌వీల్ క్లబ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రానున్న సంవత్సరానికి ఇన్నర్‌వీల్ జిల్లా కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా చైర్మన్‌గా నిజామాబాద్‌కు చెందిన ప్రేమలతను ఎన్నుకున్నారు. అదేవిధంగా ఎగ్జిక్యూటివ్ కమిటిని కూడా ఈ సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు మారెళ్ల ఇందిర మాట్లాడుతూ 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా 100 ప్రాజెక్టలతోపాటు చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్‌లో 100మంది సభ్యులు చేరినందుకు ఎంతో సంతోషంగా ఉందని వివరించారు. ఈ జిల్లా కాన్ఫరెన్స్‌కు కన్వీనర్లగా గట్టు సరోజని, పుప్పాల రమాదేవిలు వ్యవహరించారు. కో కన్వీనర్‌గా కరణం విజయలక్ష్మి, క్లబ్ అధ్యక్షురాలు మారెళ్ల ఇందిర, క్లబ్ సభ్యులు వ్యవహరించారు. కాన్ఫరెన్స్ ప్రారంభంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. క్లబ్ అధ్యక్షురాలు మారెళ్ల ఇందిర నేతృత్వంలో స్వయంగా ఆమె టీంతో చేసిన కోలాటం విశేషంగా ఆకట్టుకుంది. రోటరి3150 జిల్లా గవర్నర్ డాక్టర్ బి శంకరరెడ్డి పాల్గొని అభినందనలు తెలియచేశారు.

## గణపవరం క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు

నాదెండ్ల,జనవరి24,ప్రభాతవార్త: గణపవరంలో జరిగిన నైట్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు మంగళవారం రాత్రి జరిగిన సభలో షీల్డ్‌తో పాటు నగదు బహుమతులను మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్‌లు అందచేశారు. మొదటిబహుమతిని గణపవరం గ్రామానికి చెందిన ఈగిల్‌టీం గెలుచుకొనగా ఆ బహుమతి 20వేలు నగదు, షీల్డ్‌ను గంగా రామరారావు జ్ఞాపకార్ధం వారి కుమారుడు గంగా శ్రీనివాసరావు అందచేశారు. రెండవ బహుమతిని గణపవరం ఆర్‌జెసి బాయ్స్ గెలుచుకొనగా వారికి15వేలు నగదు, షీల్డ్‌ను తోట రాజారమేష్ అందచేశారు. 3వ బహుమతి వైఎంసిఎ వేలూరు వారు గెలుచుకొనగా వారికి 10వేలు నగదు, షీల్డ్‌ను జనసేన నాయకులు మల్లా కోటేశ్వరరావు అందచేశారు. అనంతరం కమిటి సభ్యులు అతిధులందిరిని ఘనంగా సత్కరించారు.



## నాగం గిరి కుటుంబ సభ్యులకు ఆర్ధికసాయం



చిలకలూరిపేట,జనవరి24,ప్రభాతవార్త: పట్టణంలోని 25వ వార్డుకు చెందిన నాగం గిరి అనారోగ్యంతో బుధవారం మరణించారు. అది తెలుసుకున్న జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, జనసేన యువనాయకుడు మండవనేని చరణ్‌తేజలు రూ10వేలు ఆర్ధిక సహాయాన్ని వారి కుటుంబసభ్యులకు అందచేశారు. జనసేన నాయకులు మునీర్‌హసన్, భాష, చల్లా వెంకయ్య, యం ప్రసాద్, యం నాగరాజు, పి వెంకటేశ్వర్లు, శ్రీను, శేఖర్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్ధికసాయం

చిలకలూరిపేట,జనవరి24,ప్రభాతవార్త: పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు వడ్డాని సుబ్బారావు ఇటీవల మృతిచెందిన సంగతి విదితమే. కాగా వారి కుటుంబ సభ్యులకు బుధవారం ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పిల్లి లెనిన్ ద్వారా రూ10వేలు ఆర్ధిక సహాయాన్ని అందచేశారు. ఆ వార్డుకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లూర్ధు కుటుంబానికి సాయం



నాదెండ్ల,జనవరి24,ప్రభాతవార్త: మండలంలోని సంక్రాంతిపాడు గ్రామానికి చెందిన టి పెదలూర్ధు ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తన ప్రగాఢ సానుభూతని వ్యక్తం చేశారు. కాగా ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా బుధవారం లూర్ధు కుటుంబసభ్యులకు మండల పార్టీ నాయకులు యం సాంబశివరావు,యం పోతురాజు, టి రాయలు, యం భాస్కరరావు, యం వెంకటపోతరాజు, కె బాలయ్యలు వారి నివాసానికి వెళ్లి రూ10వేలు ఆర్ధిక సహాయాన్ని అందచేశారు.

## చిన్నయ్య కుటుంబానికి రూ.20వేల ఆర్ధికసాయం



చిలకలూరిపేట,జనవరి24,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టిడిపి ఎస్‌సిసెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జరుగుమల్లి చిన్నయ్య ఇటీవల గుండెపోటుతో మరణించారు. వారి కుటుంబానికి మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. కాగా బుధవారం వారి కుటుంబసభ్యులకు పార్టీ నాయకులు జి ఆంథోని, పిల్లి లెనిన్, జి మాణిక్యరావు, కొప్పుల రాంబాబు, దార్ల చినసుబ్బారావు, యన్ రాజేష్, కిరణ్‌ల ద్వారా రూ 20వేలు ఆర్ధిక సహాయాన్ని అందచేశారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం

నరసరావుపేట టౌన్, జనవరి 24 ప్రభాతవార్త : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించారు. అన్ని స్థాయిలలో ఈ కార్యక్రమం కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం జరుగుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ కాకాని సుధాకర్ తెలిపారు. అదే విధంగా వినుకొండ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, అధ్యాపకులు కోటేశ్వరావు, ఎస్.శ్రీనివాసరావు, డి.నాగేశ్వరరావు, బాలయేసు, జగదీష్, రాజశేఖర్ తదితరులు హాజరయ్యారు. వ్యాసరచన, వకృత్వం, డ్రాయింగ్, క్విజ్ పోటీలలో విజేతలైన వారికి 25వతేదీన కలెక్టరేట్‌లో జరిగే కార్యక్రమంలో బహుమతులను అందజేస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవ జిల్లా స్థాయి పోటీలు

నకరికల్లు, జనవరి 24 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశాల మేరకు 14వ నేషనల్ ఓటర్స్ డే కార్యక్రమం సందర్భంగా జిల్లా స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు ఉప విద్యాశాఖాధికారి కె.వేణుగోపాల్‌రావు తెలిపారు. స్థానిక మున్సిపల్ బాలుర పాఠశాలలో క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించారు. డిప్యూటీ డిఈవో మాట్లాడుతూ ఓటుహక్కు ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. డబ్బు, మద్యం ప్రలోభాలకు గురి కాకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్నారు. పోటీలను జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏపి మధుకుమార్ పర్యవేక్షించారు. న్యాయ నిర్ణేతలుగా శివశంకర్, రమేష్, ఆయేషా, సుల్తానా, రంగయ్య, గురుబాబు, బాజీబాబు, హెచ్ఎం టి.రవికాంత్, బాషా తదితరులు వ్యవహరించారు.

## చంద్రన్న కార్మిక చైతన్య బస్సుయాత్ర

రొంపిచర్ల, జనవరి 24 ప్రభాతవార్త : చంద్రన్న కార్మిక చైతన్య బస్సుయాత్రను బుధవారం టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణతో అనేక కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. నిత్యావసర ధరలు పెరగడంతో కార్మికులందరూ ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అదే విధంగా ఉద్యోగులకు 1వతేదీన జీతాలు ఇవ్వడం లేదన్నారు. తెలుగుదేశం హయాంలో 1తేదీనే జీతాలు ఇచ్చేవారని తెలిపారు. టిడిపి, జనసేన ప్రభుత్వం రాగానే అందరికీ న్యాయం చేస్తామని వారు తెలియజేశారు.

## బీసీలకు మేలు చేసింది, చేయబోయేది తెదేపా మాత్రమే : ప్రత్తిపాటి

యడ్లపాడు, జనవరి 24, ప్రభాతవార్త : బీసీలకు మేలు చేసింది, చేయబోయేది తెలుగు దేశం పార్టీ మాత్రమేనని మాజీ మంత్రి, తెదేపా పార్టీ ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలో మంగళవారం రాత్రి నిర్వహించిన బీసీ జయహో సభలో అయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉమ్మడి అంధ్రప్రదేశ్‌లోని బీసీ



నాయకత్వానికి తెలుగు దేశం పుట్టినిల్లు అని, నాటి నుండి నేటికి అదేస్పూర్తితో కొనసాగుతున్న పార్టీ తమది మాత్రమేనని అన్నారు. రాబోయే ఎన్నికలలో బీసీలు అంతా తెదేపా, జనసేన కూటమికి మద్దతుగా నిల్చి గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు తెల్సుకొనేందుకు వారికోసం తెదేపా పార్టీ ఏంచేయబోతుందో తెలియజేసేందుకే జయహో బీసీ కార్యక్రమం నిర్వహించుతున్నామన్నారు. మండల అసెంబ్లీ, పార్లమెంట్ నియోజక వర్గ స్థాయిలో జరుగుతున్న ఈ సమావేశాలలో వస్తున్న అభిప్రాయాలు, వివరాల అధారంగానే ఎన్నికల ముందు బీసీలకు ప్రత్యేక మ్యానిపేస్టు తీసుకురానున్నామని తెలిపారు. బీసీలకోసం చరిత్రలో ఎవ్వరూచేయనంతగా గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు అనేక కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని అయన గుర్తుచేశారు. 2014–19మధ్య రాష్ట్రంలో బీసీల కోసం చంద్రబాబు ప్రభుత్వం 36వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసారని, బీసీ కార్పోరేషన్ ద్వారా 3కోట్ల ఋణాలు అందించారని, ఈ విషయంలో జగన్ ప్రభుత్వం ఏంచేసింది చెప్పాలని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పేరుకు 56కార్పోరేషన్‌లు ఏర్పాటుచేసినా నిధులు, విధులు లేకుండా కార్పోరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్‌లు ఉత్సవ విగ్రహాలుగా చేశారని అవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుతం జరుగుతున్న వైకాపా అసెంబ్లీ, పార్లమెంట్ స్దానాలలో అభ్యర్దుల ఖరారులో కూడా బీసీ సామాజిక వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. వారికి అవకాశాలు ఇచ్చినా పైన పెత్తనం అంతా పెద్ద రెడ్లదేనని, వైకాపా బీసీ నేతలే వాపోతున్న విషయం బహిరంగ రహస్యం అన్నారు. బీసీలకు ఇంతద్రోహం చేయటమే కాకుండా అనేక ప్రాంతాలలో దాడులు చేసి ఊచకోతలు కోసి అమర్‌నాధ్ గౌడ్ అనే బీసీ బాలుడుని పెట్రోలు పోసి కాల్చేసారని, పార్టీకి అసలు వారి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం బీసీ రక్షణకోసం ప్రత్యేక చట్టంచేయటంతో పాటు మరిన్ని సంక్షేమ పధకాలు తీసుకు వస్తామని తెదేపా పార్టీ అధినాయకత్వం ఇప్పటికే ప్రకటించిన విషయాన్ని అందరికీ వివరించాలని పార్టీ శ్రేణులకు అయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా జనసేన పార్టీల నాయకులు తోట రాజారమేష్, బీసీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధచూపాలి : ఎంపీపీ

యడ్లపాడు, జనవరి 24, ప్రభాతవార్త : ప్రజా సమస్యలపై ఎప్పటి కప్పుడు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమీక్షలు నిర్వహించుతూ ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధచూపాలని మండల పరిషత్ అధ్యక్షురాలు పిడతల ఝాన్సీసాగర్ పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధ్యక్షురాలు పిడతల ఝాన్సీసాగర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇవోపిఅర్‌డి వరూధిని ఎజెండాకు సంబంధించిన అంశాలను సభ్యులకు చదివి వినిపించారు. తదుపరి మండల పరిధిలోని వివిధ శాఖలు వారు నిర్వహించుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక పనులను సమీక్షించి అమోదించారు. తదుపరి 2024–25వ సంవత్సరానికి సంబంధించి బ్లాక్ పంచాయితీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను అమోదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల అభ్యున్నతి దేశ ప్రగతికి నాంది : ఎంపీపీ

యడ్లపాడు, జనవరి 24, ప్రభాతవార్త : బాలికల అభ్యున్నతి దేశ ప్రగతికి నాంది అని మండల పరిషత్ అధ్యక్షురాలు పిడతల ఝాన్సీసాగర్ పేర్కొన్నారు. జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని ఐసిడిఎస్ అధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో అమె పాల్గొని ప్రసంగించారు. ఈ ర్యాలీలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని బాలికల దినోత్సవ వివరాలను తెలిపారు. కార్య క్రమంలో మండల పత్యేక అధికారి పి రాధారాణి, ఇవోపిఅర్‌డి వరూధిని, ఏవో సిహెచ్ సరిత, ఎంఈవో నాగరత్నం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎం జోజమ్మ, వెంకటరమణ, సర్పంచ్ కారుచోల హేమ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

తాడేపల్లి, జనవరి 24,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో పాత బస్టాండ్ సెంటర్,అన్నా క్యాంటీన్ వద్ద పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ ఆధ్వర్యంలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా



నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ యువగళం రథసారధి,యువగళం పాదయాత్రతో యువత,రాష్ట్ర ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వాళ్ళకి భరోసా ఇచ్చిన యువ నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు.2019లో మంగళగిరి నియోజకవర్గంలో ఓడిపోయినప్పటికి 23రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రజాసేవకుడు,ప్రజానాయకుడు 2024లో మంగళగిరి నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తామని నారా లోకేష్ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన సంకీర్ణప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు.కార్యక్రమంలో గోవాడ దుర్గారావు,విజయమూరి ఆశాబాల,రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు,నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ ఇబ్రహీం,శిలాయం మాజీ టెస్ట్ బోర్డు చైర్మన్ భోగి కోటేశ్వరరావు,గల్ఫ్ సుభాని,షేక్ నాగూర్ షేక్ ఆరిఫ్,షేక్ ఆసిఫ్ షేక్ మోసిన్,సయ్యద్ సుభాని,షేక్ ఇంతియాజ్,అబు ల్ మజీద్,షేక్ ముజీబ్,షేక్ ఇమామ్,మహ్మద్ ఇబ్రహీం సాహెల్,షేక్ మున్నా తదితర నాయకులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బ్రిటీష్ ప్రభుత్వానికి చెమటలు పట్టించిన భరతమాత వీరపుత్రుడు సుభాష్ చంద్రబోస్

మంగళగిరి, జనవరి 24,ప్రభాతవార్త : స్వతంత్ర సమరయోధుడు,బ్రిటిష్ వారిని గడగడ లాడించి తరిమికొట్టిన వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మంగళగిరి పాతమంగళగిరిలో ఉన్న సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా పుష్పాంజలి నీరాజనాలు అర్పించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ మురుగుడు



హనుమంతరావు,నియోజకవర్గ ఇన్చార్జ్ గంజి చిరంజీవి పాల్గొని,ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా గంజి చిరంజీవి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం మనకు శత్రువులైన బ్రిటిష్ వారిని తరిమికొట్టిన సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఎన్నో అవరోధాలను ఎదుర్కొని తనకంటూ సొంత సైన్యాన్ని ఏర్పాటుచేసుకున్న వీరుడన్నారు.ఇలాంటి సమరయోధులను భావితరాల వారికి తెలియజేయాల్సిన అవసరం బాధ్యత దేశంలో ప్రతి ఒక్కరిపై ఉన్నాయని తెలిపారు.కార్యక్రమంలో పాతమంగళగిరి పద్మశాలి సంఘం అధ్యక్షులు పుట్ట శ్రీనివాసరావు,కొల్లి నాగేశ్వరరావు,గుంటి రాజ్యలక్ష్మీ,కట్టెపోగు ఉదయభాస్కర్,సురేష్,నవీన్,వైసీపీ నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

మంగళగిరి, జనవరి 24,ప్రభాతవార్త : మంగళగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ గంజి చిరంజీవి చేపట్టిన "గుడ్ మార్నింగ్ మంగళగిరి"కార్యక్రమం మూడవ రోజులో భాగంగా,ఆత్మకూరు గ్రామ పంచాయతీ సెంటర్ నుండి పర్యటించారు.గ్రామంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వారి పరిష్కారం కొరకు అధికారులకు ఆదేశాలు జారీచేశారు.సీఎం జగన్మోహనరెడ్డి చేపడుతున్న



పథకాలకు ప్రజలు ఆకర్షితులై మన నాయకులకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.రాష్ట్రంలోని పేద బడుగు,బలహీన వర్గాలకు ఎంతోమేలు చేసి వారి సంక్షేమం కోసం ఈ నాలుగున్నర సంవత్సరాల్లో లక్షల కోట్లు ఖర్చు చేసిన సీఎంను మన అభ్యర్థులను రానున్న శాసనసభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు.ఎక్కడినుంచో వచ్చి మనప్రాంతంలో మనపై పెత్తనం చేద్దాం అనుకుంటున్న నాయకులను రానున్న ఎన్నికల్లో వైసీపీ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రత్యర్థులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.కార ్యక్రమంలో గ్రామపార్టీ నాయకులు బొమ్ము శివరామిరెడ్డి,సాంబిరెడ్డి,జాలాది నాగేశ్వరరావు,మాన్యం నాగేశ్వరరావు,మంగళగిరి పట్టణ నాయకులు మునగాల మల్లేశ్వరరావు,తోటా శ్రీనివాసరావు,గుంటి రాజ్యలక్ష్మి,వైసీపీ శ్రేణులు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## 26న ఆర్యవైశ్య మహాసభ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

మంగళగిరి, జనవరి 24,ప్రభాతవార్త : ఈనెల 26న గుంటూరులో జరగనున్న ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గసభ్యుల ప్రమాణ స్వీకారోత ్సవానికి మంగళగిరి నియోజకవర్గంలోని ఆర్యవైశ్య సోదర,సోదరీమణులు,యువత పెద్దఎత్తున హాజరుకావాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ



అధ్యక్షులు సంకా బాలాజీ గుప్తా కోరారు.26న గుంటూరులోని ఏటుకూరు రోడ్డులోని వివాహ కనె ్వన్షన్‌లో జరగనున్న ప్రమాణ స్వీకార మహోత్సవానికి మాజీమంత్రి టి.జి.వెంకటేష్,మహాసభ మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు,పెనుగొండ సుబ్బరాయుడు,పొలిటికల్ అడ్వైజర్ జేఏసీ ఆర్యవైశ్య ప్రముఖులు అంభికకృష్ణాలతో పాటు రాష్ట్రం నుండి పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు హాజరవుతున్నారన్నారు.కావున కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంకా బాలాజీ గుప్తా పిలుపునిచ్చారు.

## ఆర్.సి.యం.చర్చిలో జిల్లాస్థాయి నృత్యపోటీలు

పెదకాకాని,జనవరి24ప్రభాతవార్త: మండలపరిధిలోని నంబూరుగ్రామములోని ఆర్.సి.యం.చర్చినందు యేసు పవిత్రహృదయ పుణ్యక్షేత్ర దశాబ్ధిమహోత్సవములను ఘనంగా నిర్వహిస్తామని ఎస్‌సిజె కన్వీనర్ నవీన్‌కుమార్ తెలిపారు.ఈనెల 24,25,26వతేదిలలో రాష్ట్రస్థాయి డాన్స్ పోటిలను



నిర్వహిస్తునామన్నారు.ప్రతి ఒక్క యువతి,యువకులు డాన్స్ పోటిలలో పాల్గొన్నాలని ప్రతి ఒక్కరు ఈపోటిలను సద్వినియోపరుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వివిఐటి ఛైర్మన్ విద్యాసాగర్ పాల్గొని,జెండాను అవిష్కరించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఈ రాష్ట్రస్థాయి డాన్స్ పోటిలు,గతపదిసంవత్స రాల నుండి నిర్వహిస్తున ్నరాని,ఈపోటిలను నిర్వహిస్తున్న నిర్వహాలని వాసిరెడ్డివిద్యాసాగర్ ప్రత్యేక అభినందానలు తెలిపారు.ఈకార్యక్రమంలో రెప,ఫా నవీన్‌కుమార్,కన్వీనర్ డాక్టర్ కూచిపూడి మోహన్‌రావు,ఆర్గనైజర్స్ గోపుజోసఫ్ రెడ్డి,హృదయరాజు,కోడూరు కనకరాజు,పవిత్రహృదయ దళసభ్యులు,ఆర్సీ ఎంయూత్,సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## ఘనంగా ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి వర్ధంతి

పొన్నూరు, జనవరి 24,ప్రభాతవార్త: మాజీ రెవెన్యూశాఖామంత్రి స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి 30వ వర్ధంతి వేడుకలు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. తొలుత మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కుటుంబ సభ్యులు వీరయ్యచౌదరి సమాధిపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం చింతలపూడి గ్రామంలోని వీరయ్యచౌదరి విగ్రహాలకు పూలమాలలు వేసి, అక్కడ జరిగిన సభలో నరేంద్రకుమార్ ప్రసంగించారు. ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి సంగం డెయిరీ అభివృద్ధికి విశేషంగా



కృషి చేశారన్నారు. సంగం డెయిరీ అభివృద్ధితో ఈ ప్రాంతంలో క్షీర విప్లవానికి నాంది పలికారన్నారు. ఆనాడు వీరయ్య చౌదరి స్వహస్తాలతో ప్రారంభమైన సంగం డెయిరీ నేడు అంచెలంచెలుగా ఎదిగి ఎంతో మంది ఆదరువుగా నిలిచిందన్నారు. సంగం డెయిరీ మీద ఉన్న నమ్మకంతోనే ఎంతో మంది పాల ఉత్పత్తిదారులు పాలు పోసి అభివృద్ధికి సహకరిస్తున్నారన్నారు. వీరయ్యచౌదరి రెవెన్యూ మంత్రిగా పనిచేసిన సమయంలో ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఆయన చేసిన సంస్కరణల ఫలితంగానే ప్రస్తుతం విశేషమైన ఫలితాలు వస్తున్నాయన్నారు. టిడిపి అభివృద్ధికి వీరయ్యచౌదరి చేసిన సేవలు ఎనలేనివన్నారు. అలాంటి మహనీయుడు ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఈ ప్రాంత ప్రజానీకం కూడా మా కుటుంబంపై ఎనలేని గౌరవాన్ని చూపిస్తున్నారని, ఈ ప్రాంత ప్రజల అభిమానాన్ని మరువలేమన్నారు. అనంతరం పట్టణంలో, నిడుబ్రోలులోని వీరయ్యచౌదరి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అపరాల సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

పొన్నూరు, జనవరి 24,ప్రభాతవార్త: రైతులు అపరాల సాగుపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఎడిఎ వి.రామకోటేశ్వరి సూచించారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు, దండమూడి, మామిళ్ళపల్లి, వెల్లలూరు గ్రామాల్లో జిల్లా వనరుల కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖాధికారుల బృందం మొక్కజొన్న, జొన్న, మినుము, పెసర పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు



చేశారు. మొక్కజొన్న, జొన్న పంటలలో గులాబీ రంగు కాండం తొలిచే పురుగు ఉనికిని గమనించినట్లు చెప్పారు. పంట 20 నుండి 30రోజుల ఉన్న శాఖీయ దశ, ఈ దశలో కాండం తొలిచే పురుగు ఇవమామెట్టిన్ బెంజోయేట్ 5శాతం ఎస్‌జిను ఎకరానికి 80గ్రాములు, క్లోరిస్ట్ర నిలిప్రోలు 60ఎంఎల్ చొప్పున 120లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరానికి మూడు కిలోలు చొప్పున నువ్వు సుడులలో వేయాలన్నారు. అపరాలైన మినుము, పెసర పంటలలో మంచిపూత కాయ రావడం కోసం ఫార్ములేషన్ నెంబర్4, 20గ్రాములు, పొటాషియం నైట్రేట్ ఒక కిలో ఎకరానికి 150లీటర్ల నీళ్ళలో కలిపి పిచికారి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వనాలకేంద్రం పీడి పి.రామాంజనేయులు, శాస్త్రవేత్త సిహెచ్ అనీల్‌కుమార్, వ్యవసాయాధికారులు రాజవంశి, దేగల వెంకట్రామయ్య తదితరులున్నారు.

## రక్తదానం అంటే ప్రాణదానమే

పొన్నూరు, జనవరి 24,ప్రభాతవార్త: రక్తదానం ప్రాణదానంతో సమానమని గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్‌కుమార్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం విద్యార్థులు రక్తదానం చేశారు. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ విభాగం, జీజీహెచ్, నీడ్స్ బ్లడ్ బ్యాంక్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రెండు సెకన్లకు ఎక్కడో ఒక చోట





ఎవరో ఒకరికి రక్తం అవసరం అవుతూనే ఉందన్నారు. విద్యార్థులు తాము రక్తదానం చేయడంతోపాటు మిత్రులను కూడా ఈ మహత్తర కార్య క్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. మరో ముఖ్య అతిథి విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ రక్తదానం చేశాక శరీరం తాను కోల్పోయిన రక్తాన్ని 48గంటల్లోగా తిరిగి భర్తీ చేసుకొంటుందన్నారు. రక్తాన్ని కృత్రిమంగా తయారుచేయలేమని, ఎవరైనా దానం చేస్తేనే లభిస్తుందన్నారు. ప్రమాదాల సమయంలో బాధితులకు రక్తం అవసరం ఎంతో ఉంటుందని చెప్పారు. రక్తదానం వల్ల నేడు ఎంతో మందిని వైద్యులు బతికించగలుగుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీకి చెందిన 500మంది విద్యార్థులు రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డీవిసి సేవలు మరువలేనివి

పొన్నూరు, జనవరి 24,ప్రభాతవార్త: ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అతి తక్కువ ఫీజుతో వైద్య సేవలు అందించడంలో డీవిసి హాస్పటల్ సేవలు మరువలేనివని నియోజకవర్గ ఇన్‌చార్జి బూర్ల రామాంజనేయులు అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి డీవీసి హాస్పటల్‌లో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్‌లో పాల్గొన్న రామాంజనేయులు మాట్లాడుతూ సంగం డెయిరీ అభివృద్ధికి స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి పనిచేస్తే, ఆయన తనయుడు సంగం డెయిరీని దేశంలోనే ప్రథమస్థానంలో ఉండే విధంగా అభివృద్ధి చేశారన్నారు. పాడి రైతులకు, ఈ ప్రాంత పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించేందుకు డీవిసి హాస్పటల్‌ను స్థాపించడం అభినందనీయమన్నారు. ధూళిపాళ్ళ కుటుంబం మొదటి నుంచి పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడి అండగా ఉందన్నారు. ధూళిపాళ్ళ కుటుంబ సేవలను ఈ నియోజకవర్గ ప్రజలు అభిమానించడం వల్లే నాటి వీరయ్యచౌదరి నుండి నేటి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ వరకు ప్రజల హృదయాలను గెలుచుకోగలిగారన్నారు. ఈసారి రానున్న ఎన్నికల్లో నరేంద్రకుమార్ తప్పని సరిగా ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్ ్తం చేశారు. ఈ వైద్య శిబిరంలో 405మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిసి హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ ధూళిపాళ్ళ జ్యోతిర్మయి, మెడికల్ డాక్టర్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, డాక్టర్ నవీన్, వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలి

పొన్నూరు, జనవరి 24,ప్రభాతవార్త: క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటే విధంగా ఆలోచన చేయాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ సూచించారు. స్థానిక ఇండోర్ స్టేడియంలో బుధవారం నియోజకవర్గ ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శోభాచంద్ మాట్లాడుతూ గ్రామీణ, మండలస్థాయిలో ఆటలు ముగిశాయని, నియోజకవర్గ స్థాయిలో క్రీడాకారులు చురుగ్గా



ఆడుతున్నారని చెప్పారు. మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ క్రీడలకు, ఆటలకు అధిక ప్రాధాన్య ఇవ్వాలన్న ఉద్దేశంతోనే ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడం జరిగిందన్నారు. మునిసిపల్ కమిషనర్ సిఎంఎ నయీం అహ్మద్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా పోటీలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులకు ఒక వేదికగా మారిందన్నారు. నియోజకవర్గస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లాస్థాయిలో ఆడుతారని చెప్పారు.

## నేషనల్ సైన్స్ ఓలంపియాడ్‌లో బాష్యం విద్యార్థుల ప్రతిభ

రేపల్లె, జనవరి 24, ప్రభాతవార్త : నేషనల్ సైన్స్ ఒలంపియాడ్‌ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి గాను నిర్వహించిన నేషనల్ సైన్స్ ఒలంపియాడ్‌లో స్థానిక బాష్యం విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారని స్కూల్ జోనల్ అధికారి హృదయరాజు తెలిపారు. బుధవారం భాష్యం పాఠశాలల్లో విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒలంపియాడ్ పరీక్షలో 124 మంది విద్యార్థులు పాల్గొన్నగా 32 మంది జోనల్ స్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించారని వీరు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించారన్నారు. పోటీ పరీక్షలలో పాల్గొనటం వలన విద్యార్థులలోని నైపుణ్యాన్ని వెలికితీయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, హెచ్.యం లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయులు అశ్విని, సుశ్మిత, భూషణం, విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల యువసేన ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

రేపల్లె, జనవరి 24, ప్రభాతవార్త :మాజీ మంత్రి టిడిపి నాయకులు పరిటాల రవి 19వ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏరా ్పటు చేయటం అభినందనీయమని శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. పట్టణంలోని పరిటాల యువసేన కార్యాలయం వద్ద బుధవారం పరిటాల రవింద్ర వర్ధంతి వేడుకలు నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ పరిటాల యువసేన, యన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక ్తదాన శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. గత 17 సంవత్సరాలుగా పరిటాల యువసేన నాయకులు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. కరోనా మహామ్మారి తీవ్రంగ ఉన్నప్పుడు నియోజకవ్గంలోని ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు అందించారన్నారు. రక్తదానం చేయటం ప్రాణదానంతో సమానమన్నారు. ఈ కార్య క్రమంలో పరిటాల యువసేన అధ్యక్షుడు దండమూడి ధరణికుమార్, నాయకులు జీవి నాగేశ్వరరావు, పంతాని మురళీధరరావు, యం.సుబ్బయ్య, వేమూరి అజయ్, ధర్మతేజ, తాతా ఏడుకొండలు, ల్యాబ్‌కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## అనగాని ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

రేపల్లె, జనవరి 24, ప్రభాతవార్త :మాజీ మంత్రి టిడిపి నాయకులు పరిటాల రవి 19వ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏరా ్పటు చేయటం అభినందనీయమని శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. పట్టణంలోని పరిటాల యువసేన కార్యాలయం వద్ద బుధవారం పరిటాల రవింద్ర వర్ధంతి వేడుకలు నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ పరిటాల యువసేన, యన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక ్తదాన శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. గత 17 సంవత్సరాలుగా పరిటాల యువసేన నాయకులు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. కరోనా మహామ్మారి తీవ్రంగ ఉన్నప్పుడు నియోజకవ్గంలోని ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు అందించారన్నారు. రక్తదానం చేయటం ప్రాణదానంతో సమానమన్నారు. ఈ కార్య క్రమంలో పరిటాల యువసేన అధ్యక్షుడు దండమూడి ధరణికుమార్, నాయకులు జీవి నాగేశ్వరరావు, పంతాని మురళీధరరావు, యం.సుబ్బయ్య, వేమూరి అజయ్, ధర్మతేజ, తాతా ఏడుకొండలు, ల్యాబ్‌కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురి వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరిక

రేపల్లె, జనవరి 24, ప్రభాతవార్త : వైసిపిలో ఇమడలేక మనస్థాపానికి గురై తెలుగుదేశంపార్టీలోకి భారీగా చేరుతున్నారని స్థానిక శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని నగరం మండలం తాడివాకవారిపాలెం పంచాయితీ దాసరిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార ్యక్రమంలో పాల్గొన్న మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం నగర మండలం పమిడిమర్రు గ్రామానికి చెందిన పలువురు వైసిపి కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపిలోకి చేరినవారికి అనగాని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీలో చేరటం కాదు రానున్న ఎన్నికల్లో పార్టీ అఖండ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక కార్యదర్శి పంతాని మురళీధరరావు, టిడిపి-జనసేన సమన్వయ కర్త మత్తి భాస్కర్, మాజీ ఎంపిపి విచారపు వీరయ్య, మాజీ జెడ్పిటిసి మేక శివరామకృష్ణ, మండల అధ్యక్షులు చింతల సుబ్బారావు, నిజాంపట్నం మండల జెడ్పిటిసి నర్రా సుబ్బయ్య, లుక ్క గుండారంకయ్య, కొలసాని రాము, మధు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలను పరిరక్షించేందుకు చర్యలు

రేపల్లె, జనవరి 24, ప్రభాతవార్త : తమ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రేపల్లె రూరల్ సర్కిల్ సి.ఐ ఎ.మల్లిఖార్జునరావు అన్నారు. బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ బదిలీలలో భాగంగా రేపల్లెకు వచ్చామన్నారు. సే ్టషన్ సిబ్బంది పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలు కల్పించటంలో అహర్నిశలు కృషి చేస్తానన్నారు. రాజీ లేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. మట్కా , గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎటువంటి పరిస్థితుల్లోను రాజీ పడే పరిస్థితి లేదన్నారు. స్నేహపూరిత వాతావరణంలో నిర్వహిస్తూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా పరిరక్షిస్తానని ఆయన తెలియచేశారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఈ వార్తకు 01 కెఎల్‌పిఆర్ 24 వ ఫొటో వాడగలరు

## పేద ప్రజలను ఆదుకోవటమే ప్రభుత్వం లక్ష్యం

కొల్లిపర,జనవరి 24 ప్రభాతవార్త: పేద ప్రజలను ఆదుకోవటమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర అవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా పథకం లబ్ధిదారుల చెక్కుల విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఎంపిడిఓ విజయలక్ష్మి అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మహిళల పక్షపాతి అని..అమ్మఒడి,వైఎస్సార్ చేయూత,వైఎస్సార్ ఆసరా వంటి పలు సంక్షేమ పథకాలు మహిళల పేరుతోనే ఇస్తున్నామన్నారు.మహిళలు ఆర్థిక పురోభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు.మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు.పారదర్శకతతో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు.మండలంలో నాల్గవ విడత సాయంగా 1246 మంది పొదుపు సంఘాల మహిళల ఖాతాల్లో 9 కోట్ల 82 లక్షలను ముఖ్యమంత్రి జమ చేసినట్లు చెప్పారు.అనంతరం శివకుమార్ స్థానిక నేతలతో కలసి డ్వాక్రా చెక్కును విడుదల చేసారు.కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి,కొల్లిపర,వల్లభాపురం సర్పంచ్‌లు పిల్లి రాధికా గంగాధర్,వేమూరు దీనమ్మ,తెనాలి మార్కెట్ యార్డు చైర్మన్ అవుతు సీత,వైసీపీ కన్వీనర్ అవుతు పోతిరెడ్డి,ఏపిఎం ప్రియదర్శిని,మండల సమాఖ్య అద్యక్షురాలు సుజాత,మండల ఉపాద్యక్షుడు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,ఎంపీటీసీలు ఆళ్ళ శ్రీలక్ష్మీ,కేసన శ్రీలత,మాజీ మండల ఉపాద్యక్షులు కళ్ళం వెంకటప్పారెడ్డి,జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి జొన్నల శివారెడ్డి,నాయకులు భీమవరపు సంజీవరెడ్డి,అన్నవరపు రమేష్,కళ్ళం వీరారెడ్డి,నెర్ల కుటుంబరెడ్డి,చెంచల రామిరెడ్డి,మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం ముసుగులో వైసీపీ ప్రభుత్వం దోపిడి: ఆలపాటి

కొల్లిపర,జనవరి 24 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం ముసుగులో పెద్ద ఎత్తున దోపిడీకి పాల్గొడుతోందని మాజీ మంత్రి..టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు.బుధవారం మాజీమంత్రి ఆలపాటి తలపెట్టిన ప్రజాయాత్రలో బాగంగా మండల పరిధిలోని కొత్తబొమ్మువానిపాలెం,కొల్లిపర వీరభద్రకాలనీలలో స్థానిక నాయకులతో కలసి పర్యటించారు.గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ మాట తప్పను..మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి 99.8 శాతం హామీలను అమలు చేసానని చెప్పుకోవటమే కాని అమలు చేయలేదని ఎద్దేవా చేసారు.సంక్షేమం ముసుగులో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతూ పేదవాడి పొట్టకొడుతున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అని విమర్శించారు.ఇసుక మాఫియా..మట్టి మాఫియా అని..ఇంత దుర్మార్గమైన ప్రభుత్వానికి ప్రజలు బుద్ది చెప్పే సమయం దగ్గలోనే ఉందన్నారు.జగన్ అరాశక పాలనకు చరమగీతం పాడాలని..అవినీతి వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపుదామన్నారు.తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధితో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.రాష్ట్రంలో నిత్యావసర ధరలు చూస్తే ఆకాశాన్నంటుతున్నయని పేదలు బ్రతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు..అక్రమాలు..దౌర్జన్యాలు..దోపిడీలపై నిప్పులు చెరిగారు.కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి,టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,టీడీపీ నేతలు గుదిబండి గోవర్ధనరెడ్డి,దర్శి జీవరత్నం,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,దాసరి నర్సయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అభ్యున్నతికి ఎనలేనికృషి చేసిన బీహార్ కర్పురీ టాకూర్

తెనాలి,జనవరి 24 ప్రభాతవార్త: వెనకబడిన తరగతుల వారీ సామాజిక అభ్యున్నతికి ఎనలేనికృషి చేసిన బీహార్ మాజీమంత్రి కర్పూరీ టాకూర్‌కు అత్యున్నత పురస్కారం భారతరత్నను కేంద్ర ప్రభుత్వం ప్రకటించటం హర్షనీయమని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షుడు కేశన శంకరరావు పేర్కొన్నారు.బీహార్ ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు పనిచేసిన కర్పూరీ ఠాకూర్ శత జయంతిని పురస్కరించుకుని భారతరత్న పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించటం స్వాగతిస్తున్నామన్నారు.

# కమల్‌హాసన్, మణిరత్నం చిత్రం షూటింగ్ స్టార్ట్

కమల్‌హాసన్, మణిరత్నం కాంబినేషన్‌లో గతంలో వచ్చిన నాయకుడు చిత్రం తర్వాత మళ్లీ ఇపుడు కలిశారు. 36 సంవత్సరాల తర్వాత లెజెండ్స్ ఇద్దరు పాన్‌ఇండియా మూవీ థగ్ లైఫ్ కోసం తిరిగి జతకట్టారు. ఇప్పటికే టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో వైరల్ అయ్యింది..బుధవారం



సినిమా షూటింగ్ ప్రారంభమైనట్టు తెలియజేస్తూ, ఒక ప్రత్యేక వీడియోను మేకర్స్ పంచుకున్నారు.. ఈపాన్‌ఇండియా ఎంటర్‌టైనర్‌లో స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, జయం రవి, గౌతం కార్తీక్‌ర, జోజు జార్జ్, త్రిష, ఐశ్వర్య లక్ష్మి నటిస్తున్నారు. ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. కమల్‌హాసన్, మణిరత్నం, ఆర్.మహేంద్రన్, శివ అనంత్‌లు తమ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు.. స్టాలిన్ రెడ్ జెయింట్ మూవీస్ సమర్పిస్తోంది.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు..

# ‘అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్’ ట్రైలర్

సుహాస్ హీరోగా నటిస్తున్న చిత్రం అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్.. జీఏ2 పిక్చర్స్, దృకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్ ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఈసినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమా ఫిబ్రవరి 2న విడుదలకానుంది. ఈనేపథ్యంలో తాజాగా ట్రైలర్ రిలీజ్




వేడుకను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎడిటర్ కొదాటి పవన్ కల్యాణ్, సినిమాటోగ్రాఫర్ వాజిద్ బేగ్, కిట్టయ్య,శరణ్య ప్రదీప్, దర్శకుడు దుశ్యంత్ కటికనేని, నటుడు నితిన్, హీరోయిన్ శివాని నాగరం, నిర్మాత ధీరజ్ మొగిలినేని, హీరో సుహాస్ తదితరులు మాట్లాడారు.

# మంచి ప్రయోగాత్మక చిత్రమిది:

105 మినిట్స్ చిత్రం ఒక గొప్ప ఎక్స్‌పర్మెంటల్ మూవీ అని ఈనెల 26న ప్రేక్షకులముందుకు రాబోతోందని బొమ్మక్ శివ, సుమన్ తెలిపారు. ఈచిత్రం విడుదల సందర్భంగా మీడియాతో మాట్లాడారు. వారిమాటల్లోనే... పుట్టింది పెరిగింది హైదరాబాద్ బోడుప్పల్‌లో . రియల్‌ఎస్టేట్, కన్వెన్షన్ సెంటర్స్ బిజినెస్‌లు ఉన్నాయి. సినిమాలంటే నాకు చాలా ఫ్యాషన్ ఎప్పటికన్నా ఒక సినిమా నిర్మించాలని కల ఉండేది.. అది ఈసినిమాతో నెరవేరింది.. రాజు నాతో ఏడాది నుంచి ట్రావెల్ చేస్తున్నారు... ఈ కథ విన్నప్పటి నుంచి కథ మీద ఇంట్రెస్ట్ బాగా ఎక్కువైంది.. తొలి సినిమా చేస్తే ఈ కథతోనే చేయాలనుకున్నాను.. ముందు వేరు హీరోయిన్‌ను అనుకున్నాం.. తర్వాత ఈ కథకు హన్సిట్ సెట్ అవుతారని అప్రోచ్ అవ్వటం జరిగింది. ఆవిడ కూడా పాజిటివ్‌గా రియాక్ట్ అయి ఒప్పుకున్నారు. సరికొత్త జానర్‌లో కొత్త ఎక్స్‌పరమెంట్‌తో రావాలనుకున్నాం.. అందుకే 105 మినిట్స్ కథను ఎంచుకున్నాం. సింగిల్ ఆర్టిస్ట్ సింగిల్ టేక్ అనేకాన్సెప్ట్ చాలా కొత్తగా అన్పించింది. నార్మల్‌గా షూట్‌కి 20 రోజులు పడితే ట్రైలర్ దాని ప్రాక్టీసు చేసుకుని చేయటానికి 45 రోజులు పట్టింది. గ్లామర్ డాల్ హన్సికను కొత్తగా చూపించాలని అనుకున్నాం.. హన్సికగారు కూడ చేస్తాను అని ఒప్పుకోవటం చాలా పాజిటివ్‌గా అన్పించింది.. సినిమా మొత్తం ఒక క్యారెక్టర్ కానీ ఇంకో వాయిస్ విన్పిస్తుంది. ఆ వాయిస్ కూడ పాన్‌ఇండియా లెవల్‌లో ఉన్న యాక్టర్ హిందీలో మంచి నటుడు, ఆయన వాయిస్ విన్పిస్తూ ఉంటుంది. రిలీజ్ డిస్ట్రిబ్యూషన్‌ను మైత్రీ వాళ్లకు సినిమా ఇచ్చాం.. వాళ్ల డిస్ట్రిబ్యూషన్ అండ్ రిలీజ్ గ్రాండ్‌గా ప్లాన్‌చేశారు. జనవరి 26న 105 మినిట్స్ థియేటర్లలోరాబోతోంది..మంచి సక్సెస్ చేసి మమ్మల్ని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాం.



# ‘నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు అందజేస్తాం’

దేశభక్తిని చాటే చిత్రంగా ‘రామ్’ (ర్యాపిడ్ యాక్షన్ మిషన్) రాబోతోంది.. దీపిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఓఎస్ఎం విజన్‌తోకలిసి ప్రొడక్షన్ నెం1గా ఈ సినిమాను రూపొందించారు. మిహిరామ్ వైనతేయ దర్శకుడిగా పరిచయం అవుతునాననరు. దీపికాంజలి వడ్లమాని నిర్మాణంలో తెరకెక్కుతోంది.. ఈసినిమాతో సూర్య అయ్యల సోమయాజుల హీరోగా పరిచయం అవుతున్నారు. ధన్యా బాలకృష్ణ హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రం జనవరి 26న విడుదల కానుంది.. తాజాగా ఈమూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత వివేక్ కూచిభొట్ల, నిర్మాత బెక్కెం వేణు గోపాల్, హీరో సూర్య అయ్యల సోమా యాజుల, సాయి కుమార్, దర్శకుడు మిహిరాం, ధన్య బాలకృష్ణ తదితరులుమాట్లాడారు. నిర్మాత దీపకాంజలి మాట్లాడుతూ, మాకు ఇది తొలి చిత్రమని, దర్శకుడు కథ చెప్పినట్టు చిత్రాన్ని మలిచారన్నారు. సూర్య చక్కగా నటించారని, ఈసినిమాకు సంబంధించి ప్రతి టిక్కెట్ నుంచి రూ.5 నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు అందిస్తామని తెలిపారు. మన దేశ సైనికులకు ఈ సినిమాను అంకితం చేస్తున్నామని తెలిపారు.







న్యూ ఈవెంట్ లుక్: నమ్రత శిరోద్కర్ బర్త్‌డే వేడుకల్లో నారా బ్రాహ్మణి తదితరులు



# పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ‘ముఖ్యగమనిక’

కాన్ స్టార్ అల్లు అరుజన్ కజిన్ విరాన్ ముత్తంశెట్టి హీరోగా నటిస్తున్న సినిమా ముఖ్యగమనిక... సీనియర్ సినిమాటోగ్రాఫర్ వేణు మురళీధర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. లావణ్య హీరోయిన్‌గా నటిస్తోంది.. శివిన్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రాజశేఖర్, సాయికృష్ణ నిర్మిస్తున్నారు. ఇప్పటికే పస్ట్‌సింగిల్ కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా టీజర్‌ను యూట్యూబ్‌లో విడుదల చేవారు. 12 లక్షలకు పైగా వ్యూస్ సాధించిందఇ.. షూటింగ్ పూర్తిచేసుకుంది.. శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఫిబ్రవరి మొదటి వారంలో గ్రాండ్‌గా ట్రైలర్‌ను విడుదల చేస్తా మని, ఫిబ్రవరి మూడో వారంలో సినిమాను విడు దల చేస్తామని తెలిపారు.. నిర్మాత మాట్లాడుతూ, తమ బ్యానర్‌లో వస్తున్న తొలి చిత్రమన్నారు. ప్రమోషన్స్‌కు మంచి స్పందన వస్తోందన్నారు. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామన్నారు.



# ‘రామమ్ రాఘవం’ ఫస్ట్‌లుక్


స్లేట్ పెన్సిల్ స్టోరీస్ బ్యానర్‌పై ప్రభాకర్ సమర్పణలో పృధ్వీ పోలవరపునిర్మాణంలో ప్రొడక్షన్ నెం1గా తెరకెక్కుతున్న ద్విభాషా చిత్రానికి రామం రాఘవం’ అనే టైటిల్ పెట్టారు.. జనవరి 22న అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠా సందర్భంగా రామం రాఘవం ఫస్ట్‌లుక్‌ను సినీ



ప్రముఖుల సమక్షంలో విడుదల చేశారు.. నటుడు ధనరాజ్ తొలిసారి దర్శకత్వం వహిస్తునానరు. ఈసినిమాలో ప్రముఖ నటుడు సముద్రఖని ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో తండ్రి కొడుకులుగా సముద్రఖని, ధనరాజ్ కన్పించారు. పోస్టర్ ఆకట్టుకుంటోంది.. మోక్ష, హరీష్ ఉత్తమన్, సత్య పృధ్వీ, శ్రీనివాసరెడ్డి, చిత్రం శ్రీను, ప్రమోదిని, రాకెట్ రాఘవ, రచ్చ రవి, ఇంటూరివాసు నటిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. తమిళ, తెలుగు భాషల్లో ఒకేసారి విడుదల కానుంది.

# ‘యానిమల్’ ఓటిటి సమాచారం

బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్‌కపూర్ హీరోగా రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించిన చిత్రం యానిమల్.. అనిల్‌కపూర్, బాబీడియోల్, త్రిప్తిదిమ్రీ ముఖ్యపాత్రల్లో నటించారు. ఈచిత్రం గత ఏడాది చివర్లో విడుదలై బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. తెలుగు దర్శకుడు సందీప్ వంగా ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. ఈచిత్రం ఇపుడు ఓటిటిలో స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఓటిటిలో కొత్త సన్నివేశాలను లేకుండానే స్ట్రీమింగ్ చేసే అవకాశాలున్నాయని తెలిసింది.. యాక్షన్ చిత్రాలను ఇష్టపడేప్రేక్షకులు యానిమల్ చిత్రానికి ఫిదా అయ్యారు.. రూ.వందల కోట్ల వసూళ్లు రాబట్టటంతోపాటు దర్శకుడు సందీప్‌రెడ్డి వంగాకు ఈచిత్రం ద్వారా మరో విజయం అందింది.. ఇదిలా ఉండగా ఈచిత్రానికి సీక్వెల్ కూడ ఉండనుందని మేకర్స్ అధికారికంగా ధృవీకరించారు.



# బడే మియాన్ - చోటే మియాన్..

తీవ్రవాదాన్ని అణచివేసే నేపథ్యంలో ఇప్పటికేచాలా సినిమాలు ప్రేక్షకుల వద్దకు వచ్చిన సంగతి తెలిసిందే.. ఈ జానర్ కు కేరాఫ్ అడ్రస్ ఆలీ అబ్బాస్ అనే చెపఅ్పలి.. టైగర్, జిందా హై సహా పలు భారీ యాక్షన్ చినరతాలతో భారీ హిట్లు అందుకున్న ఆయన ఇపుడు తీవ్రవాదం నేపథ్యంలోనే మరో భారీ చిత్రాన్ని తెరకెక్కించనుండటం ఆసక్తి రేపుతోంది.. అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ వంటి భారీ యాక్షన్ హీరోలతో ఆయన రూపొందిస్తున్న ‘బడే మియాన్ చోటేమియాన్’ చిత్రం టీజర్‌ను తాజాగా విడుదల చేశారు. భారత్‌ను నాశం చేయాలనే లక్ష్యంతో ఉన్న పాక్ ఉగ్రవాది పృధ్వీరాజ్ సుకుమారన్ పై బడయే మియాన్,చోటే మియాన్ పోరాటం ఎలా సాగింది అన్నదే ఈసినిమా కథాంశం.. అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ టైటిల్‌రోల్స్‌లో నటించారు. టీజర్



విడుదలకు ముందు అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్‌లతో ఉన్న పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.దీనికి మంచి స్పందన వచ్చింది.. తాజాగా టీజర్ విడుదలైంది. హిందూస్తాన్‌ను నాశం చేయాలనుకునే భీకరమైన తీవ్రవాదితో తలపడేవారిగా అక్షయ్, టైగర్ అద్భుతపోరాట నైపుణ్యం , భారీ ఆయుధాలతో పోరాటాలతో విజువల్స్ ఆకట్టుకున్నాయి. ఈచిత్రానికి సంబంధించి షూటింగ్ ప్రస్తుతం జోర్డాన్‌లో జరుగుతోంది. ఏప్రిల్ 24న ఈద్ పండుగలకు విడుదల కానుంది.

**శివ కార్తికేయన్ హీరోగా నటించిన ఫాంటసీ సైన్స్‌ఫిక్షన్ ఫిల్మ్ అయలాన్.. రకుల్‌ప్రీత్ సింగ్ హీరోయిన్... ఆర్.రవికుమార్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని కెజెఆర్ స్టూడియోస్ పతాకంపై కోటపాడిజె.రాజేష్ నిర్మించారు.. ఆస్కార్ గ్రహీత ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఈనెల 12న సంక్రాంతి కానుకగా తమిళనాట విడుదలైంది... తెలుగు రాష్ట్రాల్లో ఈనెల 26న గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ద్వారా మహేశ్వర్‌రెడ్డి విడుదల చేస్తున్నారు.. సినిమా విడుదల సందర్భంగా శివకార్తికేయన్ మీడియాతో మాట్లాడారు.**

# ‘అయలాన్’ ఆకట్టుకునేలా ఉంటుంది:

**ఇద్దరు హీరోల సినిమా అని తమిళనాడులోచెప్పారు ఎందుకు?**

అవును అయలాన్ సినిమాలో ఇద్దరు హీరోలున్నారు.. నేను ఓ హీరో అయితే, మరొక హీరో ఏలియన్.

**హీరోగా మీ కెరీర్ చూస్తే ఎక్కువ రోజులు పట్టిన సినిమా ఇది.. దీన్ని తప్పకుండా చేయాలని ఫిక్స్ అవ్వటానికి కారణం ఏంటి?**

దర్శకుడు రవికుమార్ విజన్, అయలాన్ సినిమాలో 4500 విఎఫ్ఎక్స షాట్స్ ఉనాననయి.. రోబో2 ఓ సినిమాల్లో కంటే ఎక్కువ విజువల్ ఎఫెక్ట్స్ ఉన్న చిత్రమిది.. మా బడ్జెట్ తక్కువ. పరిమిత నిర్మాణ వ్యయంలో గనుక సినిమా తీయగలిగితే మరింత పెద్ద కలలు కనవచ్చు..అన్పించింది. అందుకే ఎక్కువ రోజులు పట్టినా ఈసినిమా చేయాలని నిర్ణయించుకున్నాను.



**ఇది తమిళ మూవీ తెలుగులోనూ విడుదల చేస్తున్నారుకాబట్టి నేటివిటీ విషయంలోఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**

యూనివర్సల్ కాన్సెప్ట్ ఉన్న చిత్రమిది... హ్యూమన్ ఏలియన్ మధ్య ఇంటరాక్షన్ అన్ని ప్రాంతాల ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుంది.. మాసినిమా తమిళనాడులో భారీ విజయం సాధించింది.. తెలుగులోకూడ సూపర్‌హిట్‌అవుతుందని నమ్మకం ఉంది. సినిమాచూసిన ప్రతిఒక్కరూ మా ప్రయత్నాన్ని అభినందిస్తారని చెప్పగలను.

**ఐదేళ్ల మేకింగ్ టైంలో మిమనమల్ని మోటివేట్ చేసిన అంశం ఏంటి?**

200, 300 కోట్ల బడ్జెట్ ఉంటే తప్ప ఇటువంటి సినిమా చేయలేమని చెబుతారు. సరైన టీం, ఐడియాఉంటే తక్కువ బడ్జెట్‌లోకూడ చేయవచ్చు.. ఇది హిట్ అయితే ఎక్కువ బడ్జెట్ ఇవ్వటానికి నిర్మాతలు ముందుకు వస్తారు. అపుడు మేం ఇంక ఆపెద్ద కలకనొచ్చు. మమ్మల్ని మోటివేట్ చేసిన అంశం అదే..

**ఈ చిత్రం గురించి ప్రేక్షకులకు ఏంచెబుతారు?**

అయలాన్ సినిమాలా ఉండదు. మీరు థీమ్ పార్క్‌లోకి వెళ్లినట్టుఉంటుంది.. జాలీ రైడ్ కింద ఉంటుంది.. రెండున్నర గంటలు హాయిగా చూసి తర్వాత మీ పని మీరు చేసుకోవచ్చు.

# పార్లమెంటు ఎన్నికల తర్వాత
# రాహుల్‌ను అరెస్టుచేస్తాం




## ఇప్పుడే చేస్తే రాజకీయం చేస్తారు: సిఎం హిమంత బిశ్వశర్మ
## ఎన్నికేసులైనా పెట్టుకోండి భయపడేదిలేదు...రాహుల్

**గువాహతి, జనవరి 24:** ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న అసోం భారత్ జోడో న్యాయ్ యాత్ర రానురాను ఉద్రిక్తంగానూ, ఉత్కంఠభరితంగానూ మారుతోంది. అసోం రాజధాని నగరంలోకి ప్రవేశిస్తే ట్రాఫిక్‌జామ్‌తోపాటు శాంతిభద్రతల సమస్యలు ఎదురవుతాయని చెపుతూ యాత్రకు అనుమతినివ్వకపోవడంతో ఉద్రిక్తతలుచోటుచేసుకున్నాయి. బారికేడ్లనుసైతం తోసివేసి కార్యకర్తలు ముందుకురావడంతో లాఠీ ఛార్జిలు కూడా జరిగాయి. దీనిపై హిమంతబిశ్వశర్మ వెంటనే కేసు నమోదుచేయాలని, రాహుల్‌గాంధీపై ఎఫ్ఐఆర్‌నమోదుచేయాలని డిజిపికి ఆదేశాలిచ్చిన సంగతి తెలిసిందే. వీటిపై రాహుల్ స్వయంగా స్పందిస్తూ ఎన్ని కేసులయినా పెట్టుకోమనండి నాయాత్ర ఆగదు. అసోం ప్రజల సమస్యలపై పోరాటం ఆగదని బదులిచ్చారు. అసోం సిఎం హిమంత్‌బిశ్వశర్మ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల తర్వాత కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టుచేయడం ఆగదని ప్రకటించారు. ఇప్పటికిప్పుడే చర్యలు తీసుకుంటే రాజకీయంగా దుమారం లేస్తుందని అందుకే ఎన్నికల తర్వాతనే రాహుల్‌పై చర్యలు తీసుకుంటామని అన్నారు. మార్గమధ్యంలో చాలా దేవాలయాలు సందర్శించ లేదని, వాటిలో ప్రధానమైన కామాక్ష్య దేవాలయం కూడా ఉందని హిమంత శర్మ గుర్తుచేస్తూ కేవలం వివాదాన్ని రేకెత్తించేందుకే కాంగ్రెస్ లక్ష్యంగా పనిచేస్తోందన్నారు.

అస్సాంలో శాంతికి భగ్నం కలిగించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తోందని సిఎం మండిపడ్డారు. మేం ఒక సిట్‌ను ఏర్పాటు చేస్తామని, సిట్ ఈకేసు దర్యాప్తుచేసి ఎన్నికల తర్వాత రాహుల్‌ను అరెస్టుచేయడం తథ్యమని అన్నారు. ఇప్పటికిప్పుడే తీసుకుంటే రాజకీయం చేస్తారని అందుకే ఎన్నికల తర్వాత జరుగుతుందని సీఎం చెపుతున్నారు. కేసులు నమోదుచేయడం ద్వారా తనను భయపెట్టాలని అస్సాం సిఎం హిమంతబిశ్వ శర్మ చూస్తున్నారని, తాను కేసులకు భయపడేది లేదని, మరో 25 కేసులు పెట్టుకోండి నన్ను భయపెట్టలేరన్నారు.

బిజెపి ఆర్ఎస్ఎస్‌లు ఎంతమాత్రం తనను భయాందోళనలకు గురిచేయలేవని ఆయన అన్నారు. భారీ ఎత్తున అస్సాంలో అవకతవకలకు పాల్పడ్డారని, దేశంలోనే హిమంత్‌బిశ్వశర్మ అత్యంత అవినీతిపరుడని రాహుల్ గాంధీ మరోసారి స్పష్టంచేసారు. మీతో మాట్లాడుతూనే మీభూములు లాగేసుకుంటారని, మీరు వక్కలు నమిలితే సుపారి బిజినెస్ తీసేసు కుంటాడని, కజిరంగా నేషనల్ పార్కులో భూమిని కూడా లాగేసుకున్నాడని రాహుల్ ఆరోపించారు. ప్రధానిమోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షాలు, అసోం సిఎం హిమంత బిశ్వశర్మల గుండెలనిండా మత విద్వేషాలతోనే ఉంటారని ఆరోపించారు. కాగా గువాహతి పోలీసులు రాహుల్‌పై సుమోటోగా ఎఫ్ఐఆర్ నమోదుచేసారు.



## అయోధ్య రామ మందిరంలో
# మరో రెండు రాముడి విగ్రహాలు

**అయోధ్య, జనవరి 24:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామ మందిరంలో ప్రతిష్ఠించిన బాలరాముడి విగ్రహంతో పాటు మరో రెండు విగ్రహాలు కూడా కొలువుదీరనున్నాయి. కర్ణాటకకు చెందిన శిల్పి అరుణ్ యోగిరాజ్ చెక్కిన నల్ల గ్రానైట్ రామ్ లల్లా విగ్రహాన్ని గర్భగుడిలో ప్రతిష్ఠించారు. అలాగే ఇప్పటి వరకు టెంట్‌లో పూజలందుకున్న అసలైన రాముడి చిన్న విగ్రహాన్ని కూడా గర్భగుడిలో ఉంచారు. కాగా, రామ మందిరంలోని గర్భగుడిలో ప్రతిష్టాపన కోసం మరో రెండు రామ్‌లల్లా విగ్రహాలు కూడా పోటీపడ్డాయి. మరో నల్లరాతి బాలరాముడి విగ్రహాన్ని శిల్పిగణేష్ భట్ చెక్కారు. కర్ణాటకలోని మైసూర్‌లో హెగడదవనా కోటే ప్రాంతంలోని వ్యవసాయ భూమిలో దొరికిన నల్లరాతితో ఈ విగ్రహాన్ని రూపొందించారు. కృష్ణశిల అని పిలిచే నల్లని రాతితో చెక్కిన ఈ రామ్‌లల్లా విగ్రహం కూడా ఎంతో ఆకట్టుకుంటున్నది. మరోవైపు రాజస్థాన్‌కు చెందిన సత్యనారాయణ పాండే తెల్లటి పాలరాతితో మరో రాముడి విగ్రహాన్ని చెక్కారు. పాలరాతి నగలు, దుస్తులుధరించిన రామ్ లల్లా కూడా విల్లు, బాణాన్ని కలిగి ఉన్నాడు. అలాగే విష్ణువు అవతారాలను సూచించే చిన్న శిల్పాలతో ఈ విగ్రహం కూడి ఉంది. గర్భగుడిలో కొలువుతీరని ఈ రెండు రాముడి విగ్రహాలను రామ మందిరంలోని మొదటి, రెండో అంతస్తులో ప్రతిష్టాపన చేస్తామని ఆలయ అధికారులు వెల్లడించారు.

**అయోధ్యలో మరో 13 నూతన ఆలయాలు**

అయోధ్యను ప్రపంచ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందుతున్నాయి. దీనిలో భాగంగా 13 నూతన ఆలయాలను నిర్మించనున్నారు. వీటిలోని ఆరు ఆలయాలు ప్రధాన మందిర సముదాయం లోపల, ఏడు ఆలయాలు వెలుపల నిర్మితం కానున్నాయి. రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కోశాధికారి స్వామి గురుదేశ్ గిరిజీ ఈ ప్రణాళిక గురించి తెలియజేశారు. ప్రధాన ఆలయాన్ని పూర్తి చేసే పనులతో సహా అన్ని ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. ప్రధాన ఆలయంలో మొదటి అంతస్తు వరకు మాత్రమే నిర్మాణం పూర్తయిందని, రెండో అంతస్తు పనులు జరుగుతున్నాయని, అనంతరం శిఖరం, మధ్య గోపురం పనులు జరగాల్సి ఉందని గిరిజీ వివరించారు. రాముని కుటుంబానికి చెందిన అయిదు ప్రధాన ఆలయాల పనులు కొనసాగుతున్నాయని, రాముడు స్వయంగా విష్ణువు అవతారం అయినందున గణపతి, శివుడు, సూర్యదేవుడు, జగదంబ ఆలయాలు కూడా నిర్మితం కానున్నాయని తెలిపారు. ప్రధాన ఆలయానికి నలుమూలల్లో ఈ ఆలయాలు ఉండనున్నాయి. హనుమంతునికి ప్రత్యేక ఆలయం కూడా నిర్మితం కానుంది. ఇప్పటికే ఈ ఆలయాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. సీతా రసోయి సమీపంలో అన్నపూర్ణ దేవి ఆలయం నిర్మితం కానుంది. ఆలయ సముదాయం వెలుపల వాల్మీకి, వశిష్ట, విశ్వామిత్ర, శబరి తదితర ఆలయాలు నిర్మించనున్నారు.



## కుర్తా చిరిగిందని
# విరాళమిస్తే..
### కర్పూరీ ఠాకుర్ నిరాడంబరతను గుర్తుచేసుకున్న మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 24:** బీహార్ రాష్ట్రంలో 'జన నాయక్'గా ప్రసిద్ధి పొందిన మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత కర్పూరీ ఠాకుర్‌కు కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న' ప్రకటించిన విషయం విదితమే. బుధవారం ఆయన 100వ జయంతి. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించారు. ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ తన బ్లాగ్‌లో సుదీర్ఘ పోస్ట్ చేశారు. 'సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడి కోట్లాది మంది ప్రజల జీవితాలను మార్చిన జననాయక్ కర్పూరీ ఠాకుర్ శత జయంతి బుధవారం. ఆయనను ప్రత్యక్షంగా కలిసే అవకాశం నాకు ఎన్నడూ రాలేదు. కానీ ఆయన గురించి చాలా విన్నాను. అత్యంత వెనుకబడిన వర్గం నుంచి వచ్చిన ఆయన, ఎన్నో అడ్డంకులను అధిగమించి సమాజ అభివృద్ధి కోసం పాటుపడ్డారు. ఠాకుర్‌జీ తన జీవితాంతం నిరాడంబరత, సామాజిక న్యాయం అనే రెండు స్తంభాలపైనే నిలబడ్డారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండి కూడా తన కుమార్తె పెళ్లిని సొంత డబ్బులతో జరిపించారు' అని ప్రధాని తెలిపారు.

ఈ సందర్భంగా కర్పూరీ ఠాకుర్ నిరాడంబరతను చాటిచెప్పే మరో సంఘటనను ప్రధాని మోడీ గుర్తుచేసుకున్నారు. 'అవి 1977లో జరిగిన సంఘటన. ఠాకుర్‌జీ అప్పుడే బీహార్ సిఎంగా బాధ్యతలు చేపట్టారు. ఆ సమయంలో లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ పుట్టినరోజును జనతా నేతలు ఘనంగా నిర్వహించారు. పెద్ద పెద్ద నాయకులు హాజరైన ఆ వేడుకలో సిఎం ఠాకుర్‌జీ చిరిగిన కుర్తాతో కనిపించారు.

దీంతో అప్పటి జనతా పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌జీ మాట్లాడుతూ, ఠాకుర్‌జీ కొత్త కుర్తా కొనుక్కొనేందుకు విరాళం ఇవ్వాలని తనదైన శైలిలో ప్రజలను అడిగారు. కానీ, ఠాకుర్‌జీ గురించి తెలుసు కదా! విరాళాన్ని అందుకున్న ఆయన ఆ మొత్తాన్ని సిఎం సహాయ నిధికి ఇచ్చేశారు' అని ఆయన నిస్వార్థ సేవానిరతిని ప్రధాని కొనియాడారు.

## పిఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్
# పథకాల్లో కీలక మార్పులు!
### 2024-2025 మధ్యంతర బడ్జెట్‌లో వరాల జల్లు



**న్యూఢిల్లీ, జనవరి 24:** దేశంలో సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్‌లో జరిగే అవకాశం ఉంది. దీంతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1, 2024న ఆరవ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.అయితే ఇది ఎన్నికల సంవత్సరం కాబట్టి మధ్యంతర బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం కొత్త మంత్రివర్గ ఏర్పాటు అయిన తరువాత పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెడతారు. అయితే ఎన్నికల సమయం కావడంతో .. మధ్యంతర బడ్జెట్‌లో కీలక ప్రకటనలు,నిర్ణయాలు ఉండే అవకాశం ఉందని సమాచారం అందుతోంది. వాస్తవానికి .. మధ్యంతర ప్రకటనలో కీలక ప్రకటనలు ఏవీ ఉండబోవని గతంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.అయినప్పటికీ ..ఎన్నికల సీజన్ కావడంతో తప్పకుండా కీలక ప్రకటనలు వచ్చే ఛాన్సు ఉందని అంచనా వేస్తున్నారు. అనధికార సమాచారం ప్రకారం పలు పథకాల్లో మార్పులు చేసే అవకాశం ఉందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం.. ప్రధాని జన్ ఆరోగ్యయోజన కింద ప్రజలకు అందిస్తున్న హెల్త్ కవరేజీ ప్రస్తుతం 5 లక్షల నుంచి 10లక్షలు చేసే ప్రతిపాదనపై కేంద్రం కసరత్తు చేస్తుందని వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించి ఫిబ్రవరి 1న ప్రకటన వెలువడే అవకాశం ఉంది. కేన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు చికిత్సకు పెంచిన మొత్తం సపోర్టుగా ఉంటుందని కేంద్రం భావిస్తోంది. రూ.12,076 కోట్లు అదనంగా కేటాయించే అవకాశం ఉందంటున్నారు. ఉపాధి హామీ పథకం.. దీనికోసం కేంద్ర కేటాయింపులు 47 శాతం పెంచి ప్రస్తుతం ఉన్న రూ.60,000కోట్ల నుంచి రూ.8,000కోట్లకు పెంచే అవకాశం ఉందని, దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం కింద అధిక పని కల్పించే లక్ష్యంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరో పథకం ప్రధానమంత్రి కిసాన్ యోజనా.. ఈ యోజన కింద ఒక్కోరైతుకు సంవత్సరానికి 6,000 చొప్పున ఇస్తుండగా.. ఇప్పుడు దానిని రూ.8,000కి పెంచాలని భావిస్తోంది కేంద్ర ప్రభుత్వం. అయితే దీని గురించి తుది నిర్ణయం తీసుకోలేదని సమాచారం. 16విడుద నిధులను ఫిబ్రవకి గానీ, మార్చిలో గాని విడుదల చేసే అవకాశం ఉంది. రాబోయే బడ్జెట్‌లో ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ పథకం మూడవ దశ ప్రారంభించే అవకాశం ఉందని సమాచారం.దీనికి దాదాపు 12,500కోట్లు కేటాయించే అవకాశం ఉంది.

# ఫ్రెంచ్ జర్నలిస్టుకు భారత్ నోటీసులు



**న్యూఢిల్లీ, జనవరి 24:** భారత్‌లో ఉన్న ఫ్రెంచ్ జర్నలిస్టు వెనెస్సా డౌగ్నాక్‌కి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నోటీసులు జారీచేసింది. డౌగ్నాక్ పని తీరు జాతీయ ప్రయోజనాలకు హాని కలిగిస్తుందని పేర్కొంది. భారత్ పట్ల ప్రతికూల అవగాహనను పెంపొందించేలా ఉన్నాయని ఆరోపించింది. 'వెనెస్సా పాత్రికేయ కార్యకలాపాలు హానికరమైనవి. అవి భారతదేశంపై పక్షపాత భావనను సృష్టించేలా ఉన్నాయి. అంతేకాకుండా శాంతికి భంగం కలిగించే అవకాశం ఉంది' అని హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే విదేశీయుల ప్రాంతీయ నమోదు కార్యాలయం పేర్కొంది. ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా కార్డును ఎందుకు ఉపసంహరించుకోకూడదో వెనెస్సా వివరణ ఇవ్వాలని కోరింది. శుక్రవారం జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు ముఖ్య అతిథిగా ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ భారత్‌కు రానున్న నేపథ్యంలోనే ఈ పరిణామం చోటు చేసుకుంది. గ్రామీణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో నక్సలైట్ల తిరుగుబాటు వంటి సమస్యలపై డౌగ్నాక్ కథనాలు రాసినట్లు తెలుస్తోంది. డౌగ్నాక్ నివేదికలు అన్ని తప్పు అని వాటి ద్వారా సమాజంలో రుగ్మతలు రేకెత్తే ప్రమాదం ఉందని నోటీసులో పేర్కొన్నారు. అయితే వీక్లీ మ్యాగజైన్ లీ పాయింట్‌తో సహా పలు ఫ్రెంచ్ భాషా ప్రచరణలకు పాత్రికేయురాలిగా పనిచేస్తున్న డౌగ్నాక్, 22 యేళ్లుగా భారత్‌లోనే ఉన్నారు. ఈ సమయంలో అనేక సమస్యలపై ఆమె నివేదికలు రూపొందించారు. ఈ నేపథ్యంలో రెండు దశాబ్దాల తర్వాత నోటీసులు జారీ చేయడం విశేషం. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నుంచి నోటీసులు రావడంపై జర్నలిస్టు వెనెస్సా డౌగ్నాక్ స్పందించారు. 'భారత ప్రభుత్వం నుంచి నాకు నోటీసు వచ్చింది. కానీ నోటీసులో పేర్కొన్న ఆరోపణలన్నీ అవాస్తవం. వాటన్నింటినీ తిరస్కరిస్తున్నా. భారతదేశం నా ఇల్లు, నేను గాఢంగా ప్రేమించే, గౌరవించే దేశం. భారతీయ ప్రయోజనాలకు విఘాతం కలిగించే చర్యల్లో ఎప్పుడూ పాల్గొనలేదు' అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



# అయోధ్యకు ఇప్పుడే వెళ్లొద్దు
## కేంద్ర మంత్రులకు మోడీ సూచన

**న్యూఢిల్లీ, జనవరి 24:** అయోధ్య రామమందిర దర్శనానికి ఇప్పుడు వెళ్లొద్దని మంత్రి వర్గానికి ప్రధాని మోడీ సూచించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అయోధ్యలో నూతనంగా బాలరాముడిని దర్శించుకునేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు పోటెత్తడంతో విపరీతమైన రద్దీ నెలకొంది. ఈ పరిస్థితుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన కేబినెట్ మంత్రులకు కొన్ని సూచనలు చేసినట్లు సమాచారం. రద్దీ దృష్ట్యా ప్రస్తుతానికి అయోధ్య దర్శనాన్ని వాయిదా వేసుకోవాలని కోరినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అయోధ్యలో రద్దీ ఎక్కువగా ఉంది. ఇలాంటి సమయంలో విఐపి ప్రోటోకాల్స్ వారికి అసౌకర్యం కలిగిస్తాయి. అందువల్ల కేంద్ర మంత్రులు మార్చిలో బాలరాముడిని దర్శించుకుంటే మంచిదని భావిస్తున్నా. ప్రస్తుతానికి మీరు అక్కడికి వెళ్లొద్దు అని బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో మోడీ సూచించినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ అనంతరం సాధారణ భక్తులను అనుమతించడంతో అయోధ్యలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. తొలిరోజు సుమారు ఐదు లక్షల మంది దర్శించుకోగా బుధవారం కూడా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

రద్దీని తగ్గించేందుకు లఖ్‌నవ్ నుంచి అయోధ్యకు బస్సు సర్వీసులు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.ప్రైవేటు వాహనాలను అనుమతించడం లేదని తెలిపారు.



# జోడోయాత్రలో ఉద్రిక్తతలు..
## రాహుల్ భద్రతపై కాంగ్రెస్ ఆందోళన

**న్యూఢిల్లీ, జనవరి 24:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో అస్సాంలో జరుగుతున్న భారత్ జోడో న్యాయ యాత్రలో ఉద్రికత్త పరిస్థితులు చోటు చేసుకున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో రాహుల్ భద్రతపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఇటీవల చోటు చేసుకున్న భద్రతాపరమైన లోపాలను దానిలో ఎత్తిచూపారు. భారత్ జోడో న్యాయ యాత్ర గువాహటి నగరంలోకి ప్రవేశించకుండా పోలీసులు భారీగా బారికేడ్లను అడ్డుపెట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలు వీటిని తోసుకుని ముందుకు దూసుకెళ్లారు. దీంతో రెండు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుని ఉద్రిక్తతకు దారితీసింది. హింసాత్మక ఘటనలు, రెచ్చగొట్టడం, ప్రజా ఆస్తులకు నష్టం కలిగించడం, పోలీసు సిబ్బందిపై దాడి వంటి చర్యలకు కారణమయ్యారంటూ రాహుల్, ఇతర నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈక్రమంలోనే కేంద్ర హోంమంత్రికి ఖర్గే లేఖ రాశారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. పార్టీ పోస్టర్లను చించివేయడం, బిజెపి కార్యకర్తలు యాత్రను అడ్డుకోవడం, నేతలపై దాడి చేయడం వంటి అంశాలను లేఖలో ప్రస్తావించారు. సాక్ష్యాలు ఎదురుగా కనిపిస్తున్నప్పటికీ, ఈ ఘటనల్లో ప్రమేయం ఉన్న వ్యక్తుల్ని అదుపులోకి తీసుకోలేదని హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. 'ద్వేషం, భయాన్ని అస్సాం సిఎం వ్యాప్తి చేస్తున్నారు.

దేశంలో అత్యంత అవినీతిపరుడైన సిఎం ఆయన. ఆయన కోరుకునేదే మీడియా చూపిస్తోంది. ఈ రాష్ట్రాన్ని నడిపిస్తున్నది హిమంత కాదు. దీని రిమోట్ అమిత్‌షా చేతుల్లో ఉంది' అంటూ బుధవారం యాత్రలో భాగంగా రాహుల్ కార్యకర్తలతో మాట్లాడారు.

# అన్నివర్గాల అభ్యున్నతికి కృషిచేసిన కర్పూరీ ఠాకూర్



## ఎన్నికలముందు ప్రకటించి సొమ్ముచేసుకుంటున్న బిజెపి
## 1988 నుంచే జెడియు భారతరత్న ఇవ్వాలని డిమాండ్‌చేస్తోంది: బీహార్ సిఎం నితీష్‌కుమార్

**పాట్నా,జనవరి 24:** దివంగత ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి అని 1988లో ఆయన కన్నుమూసినప్పటినుంచి తాము ఆయనకు భారత రత్న ఇవ్వాలని డిమాండ్‌చేస్తున్నామని బీహార్ సిఎం నితీష్‌కుమార్ వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికలకు మూడునెలల ముందు ఎన్డీయే ప్రభుత్వం ఆయనకు ఇప్పటికయినా భారత రత్న ప్రకటించిందని సీఎం చెణుకులు విసిరారు. ఠాకూర్ కుమారుడు రామ్ నాథ్‌తో కలిసి ఆయన 100వ జయంతిని పురస్కరించుకుని నివాళులర్పించిన నితీష్ నిరుపేదలు, వెనుకబడిన తరగతులు, అణగారిన వర్గాలకోసం ఎక్కువ పనిచేసారని, మద్యం నిషేధించారని, ఆయన చేసిన సేవలకు అనుగుణంగానే మనం ఆయన్ను స్మరించుకుంటున్నామని, ఆయన చూపించిన మార్గంలోనే ముందుకువెళుతున్నట్లు బీహార్ సిఎం వెల్లడించారు. ఆయన పదవిలో ఉన్నంతకాలం తన వారసుడిగా కుమారుడిని ప్రకటించలేదని, కనీసం ఆయన్ను మంత్రిగా కూడా చేయలేదని నితీష్‌కుమార్ గుర్తుచేసారు. నా సోదరుడు రామ్‌నాథ్‌ఠాకూర్ 2005నుంచి 2010వరకూ నామంత్రివర్గంలో సభ్యునిగా కొనసాగారని ప్రస్తుతం రాజ్యసభ సభ్యునిగా ఉన్నారని అన్నారు. కర్పూరి ఠాకూర్‌కు అవార్డు ఇవ్వడం ద్వారా ఆఘనత తామే కొట్టేయాలని ప్రధాని నరేంద్రమోడీ, ఆయన పార్టీ భావిస్తున్నాయని ఎద్దేవాచేసారు. అవార్డుప్రకటించిన తర్వాత ప్రధానిమోడీ ఆయన కుమారుడికి కాల్‌చేసారని చెప్పాడని, అయితే ప్రధానిమాత్రం ఇప్పటివరకూ తనకు కాల్‌చేయలేదన్నారు. అయితే బీహార్‌లోని బిజెపి ఇతర ఎన్డీయే మిత్రపక్షాలు మాత్రం దివంగత ఠాకూర్‌సేవలను తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయని విమర్శించాయి. ఆర్జేడి నేత లాలూప్రసాద్‌యాదవ్ కూడా కర్పూరీ ఠాకూర్ సన్నిహితుడే మాజీ ముఖ్యమంత్రి కూడా జన్‌నాయక్‌కు ఈ పురస్కారం అంతకుముందే దక్కాల్సి ఉందన్నారు. లాలూ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రామ్‌ప్రసాద్ ఆయన కేబినెట్‌లో మంత్రిగా ఉన్నారు. లోక్‌సభ ఎన్నికలకుముందు మాత్రమే కర్పూరీ ఠాకూర్‌సేవలు బిజెపికి గుర్తుకు వచ్చాయని ఎద్దేవాచేసారు. ఠాకూర్ చేసిన సేవలకు గుర్తుగా రాష్ట్రవ్యాప్తంగా కులగణనకు ఎందుకు వ్యతిరేకం అని ప్రశ్నించారు. 13.1 కోట్లమందిప్రజలు ఇప్పటికీ పూర్తి వెనుకబడిన కులాలకు చెందినవారే ఉన్నారన్నారు. కర్పూరీ ఠాకూర్‌పై నిజమైన గౌరవం ఉన్నట్లయితే కేంద్రం వెంటనే దేశవ్యాప్త కులగణన సర్వేకు ఆదేశించాలని రాహుల్ గాంధీ డిమాండ్‌చేసారు. దేశానికి న్యాయం జరగాలని, ఏదో చేసామన్న రాజకీయాలు కాదని అన్నారు. విపక్ష విమర్శలపై కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ మాట్లాడుతూ నితీష్‌కుమార్, లాలూ యాదవ్‌లు కాంగ్రెస్ ఒడిలో ఏళ్లతరబడి ఉన్నారని, అప్పుడు ఎందుకు చేయలేకపోయారని వారు పట్టుబట్టారు. రాష్ట్రంలో గతంలో ఉన్న ప్రభుత్వాలు ఏంచేసాయని కేంద్ర మాజీ మంత్రి రవి శంకర్‌ప్రసాద్ ప్రశ్నించారు.

# జనసేనలో చేరిన జానీ మాస్టర్, నటుడు పృధ్వీరాజ్



**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** చలనచిత్ర నృత్యరూపకర్త జానీ మాస్టర్ బుధవారం జనసేన పార్టీలో చేరారు.ఆయనను పవప్ కల్యాణ్ జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.జానీ మాస్టర్ పవన్ కల్యాణ్‌కు స్వతహా అభిమాని,ఆయన కొంత కాలం నుంచి రాజకీయాలపట్ల ఆసక్తి చూపిస్తున్నారు.పవన్ కల్యాణ్ ఏ బాధ్యతలను అప్పగించిన స్వీకరిస్తానన్నారు.తన విషయంలో నిర్ణయం పవన్‌దన్నారు.జానీ మాస్టర్‌ను అనుసరించి నటుడు పృధ్వీరాజ్ జనసేనలో చేరారు.గతంలో పృధ్వీరాజ్ వైకాంగ్రెస్‌లో ఉన్నారు.వైకాంగ్రెస్ పార్టీ నుంచి లైంగిక వేధింపులకు పాల్పడిన అభియోగాలపై బహిస్కృతుడైన పృధ్వీరాజ్‌కుడా జనసేనలో చేరారు.ఆయనకు కండువా కప్పి పార్టీలో పవన్ కల్యాణ్ చేర్చుకున్నారు.తాను ఈ ఎన్నికల్లో జగన్ బండారం బయటపెడతానని పృధ్వీ వ్యాఖ్యానించారు.జనసేన విజయాన్ని ఎవ్వరు ఆపలేరన్నారు.

**జనసేనకు టీ గ్లాస్ కేటాయించిన ఎన్నికల సంఘం :** జనసేన పార్టీ కేంద్ర ఎన్నిలక సంఘం మరో పర్యాయం టీ(గాజు) గ్లాస్‌ను కేటాయించింది.ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ఒక దశలో ఎన్నికల సంఘం గ్లాసు గుర్తు కేటాయింపును నిలిపివేసింది.ఈ ఎన్నికల్లో అధికారికంగా తిరిగి గ్లాస్ గుర్తును కేటాయించింది.ఆ మేరకు ఎన్నికల సంఘం సమాచార ఉత్తర్వులను పంపించింది. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వపన్ కల్యాణ్‌కు ఈ ఉత్తర్వులను పార్టీ లీగల్‌సెల్ ఇ.సాంబశివ ప్రతాప్ అందజేసారు.



విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి జిల్లా నేతలు

# 27న ఉరవకొండకు చంద్రబాబు

## - రా..కదిలిరా..పేరుతో బహిరంగ సభ

## - సభను విజయవంతం చేయాలని టిడిపి జిల్లా నేతలకు పిలుపు

**అనంతపురం, జనవరి 24 ప్రభాతవార్త బ్యూరో** రా కదలిరా అంటూ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఈ నెల 27వ తేదిన ఉరవకొండలో కనీవిని ఎరుగని రీతిలోభారీ బహిరంగ సభ నిర్వహించాలని అనంతపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ నిర్ణయించింది. ఈసభకు అనంతపురం పార్లమెంట్‌లోని అన్ని నియోజకవర్గాల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని టిడిపి జిల్లా నేతలు పిలుపునిచ్చారు. అనంతపురంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం అనంతపురం పార్లమెంట్ టిడిపి సమన్వయకమిటీ సమావేశం తర్వాత సమావేశం వివరాలను తెలుగుదేశం పార్టీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు విలేకరులకు వివరించారు. 27వ తేదిన ఉరవకొండకు టిడిపి అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వస్తున్నందుకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో చర్చించి సభ విజయవంతంకు సన్నాహాలు చేసినట్లు తెలిపారు. వైఎస్ఆర్‌సిపి పార్టీ అరాచక పాలనలో నలిగిపోయిన జనంకు బాసటగా నిలిచేందుకు తమ నేత చంద్రబాబునాయుడు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలోనూ కదలిరా సభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉరవకొండ సభకు లక్షల మంది జనం హాజరయ్యే విధంగా అరాచకపాలనను ప్రజలకు వివరించేందుకు చేపడుతున్నట్లు చెప్పారు. అన్ని వర్గాల ప్రజలను సమీకరించి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలపై వారికి తెలియ చెప్పడం, అవగాహన కల్పించడం ఈ సభ ప్రధాన ఉద్దేశం అన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందించేందుకు రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ సభలకు నిర్వహిస్తుందని చెప్పారు. ఇప్పటి దాకా జరిగిన అన్ని ప్రాంతాల్లో కంటే మిన్నగా ఉరవకొండలో జరిగే రా కదలిరా కార్యక్రమానికి జన సమీకరణ చేస్తామని కాలవ శ్రీనివాసులు తెలిపారు. టిడిపి సమన్వయ కమిటీ సమావేశానికి కర్నూలు జిల్లా టిడిపి అద్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్,మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్‌చౌదరి, హనుమంతరాయ చౌదరి,జితేంద్రగౌడ్, కళ్యాణదుర్గం నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు, సింగనమల సమన్వయ కమిటీ సభ్యులు కేశవరెడ్డి, ఆలం నర్సనాయుడు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, అనంతపురం మార్కెట్‌యా

# సీమ రైల్వే ఎడిఆర్ఎం రిటైర్

**గుంతకల్లు రైల్వే, జనవరి 24 ప్రభాతవార్త** రాయలసీమలని దక్షిణమధ్యరైల్వే గుంతకల్లు ఆపరేషన్స్ విభాగం అదనపు డిఆర్ఎంగా పనిచేస్తున్న కె.సూర్యనారాయణ తన విధుల నుంచి నిష్క్రమించారు. ఆయనకు గతంలో పలు మార్లు బదిలీలు వచ్చినప్పటికీ, డిఆర్ఎంలు ఆయన పనితీరును సమర్ధత, నైపుణ్యాలను గుర్తించి ఆయనను రిలీవ్ చేయకుండా ఆయన సేవలను గుంతకల్లు డివిజన్‌లోనే వినియోగించుకునేవారు.. గతంలో గుంతకల్లు డివిజన్‌కు ఒకే ఒక్క అదనపు డిఆర్ఎం పోస్టు ఉండేది. డివిజన్ పరిధిలో డబ్లింగ్, విద్యుదీకరణపనులు పూర్తికావడంతో రానున్న రోజుల్లో డివిజన్ పరిధిలో రైళ్ల నిర్వహణ పెరిగేందుకు అవకాశం ఉన్నందున, మౌలిక సదుపాయాల కల్పన, నిర్వహణ విధులను చూసేందుకు ఒకరు,రైళ్ల నిర్వహణ బాధ్యతలను చూసేందుకు మరొక అదనపు డిఆర్ఎం పోస్టులను రైల్వే బోర్డు మంజూరు చేసింది. దీంతో ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజినీరింగ్ క్యాడర్‌కు చెందిన కె.సూర్యనారాయణను గుంతకల్లు ఆపరేషన్స్ విభాగం అదనపు డిఆర్ఎంగా నియమించడంతో ఆయన 2019 జులై 07న, బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి తన ప్రతిభా సామర్థ్యాలతో విధులు నిర్వర్తిస్తూ మంచి పరిపాలన దక్షత, సమర్థత గల అధికారిగా పేరుగాంచారు. గత ఏడాది అక్టోబర్ 10న రైల్వే బోర్డు యాజమాన్యం ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే, ఆయనను బదిలీ చేసినప్పటికీ డిఆర్ఎంలు విజ్ఞప్తి మరకు ఆయన ఇక్కడే కొనసాగారు. ప్రస్తుం డిఆర్ఎం మనీష్ అగర్వాల్ కూడా నాగ్ పూర్‌కు బదిలీకావడంతో, సూర్యనారాయణ కూడా తన విధుల నుంచి నిష్క్రమించి, రవీందర్ పాండే జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆయన సికింద్రాబాద్ జోనల్ ప్రధాన కేంద్రంలో ప్లానింగ్, డిజైన్ విభాగంచీఫ్ ఇంజినీర్‌గా వెళ్లారు. ఇదిలా ఉండగా ఆయన స్థానంలో ప్లానింగ్ విభాగం చీఫ్ సిగ్నల్, టెలికాం ఇంజినీరింగ్‌గా పనిచేస్తునన ఐఆర్ఎస్ఎస్ఇ అధికారి ఎన్.భూపతి సింగ్‌ను గత ఏడాది నవంబర్ 02న, గుంతకల్లు డివిజన్ ఆపరేషన్స్ విభాగం అదనపు డిఆర్ఎంగా నియమిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది.

ఈ మేరకు సంబంధిత జోనల్ ఉన్నతాధికారులు పోస్టింగ్ ఉత్తర్వులను నవంబర్ 21న జారీ చేసిన ఆదేశాలను సైతం ఈ ఏడాది జనవరి 05న,రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు సమాచారం.

# అనంతలో శాంతి సద్భావన యాత్రకు భారీ సన్నాహాలు: అశ్వర్థనాయక్

**అనంతపురం, జనవరి 24 ప్రభాతవార్త బ్యూరో** సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జనవరి 26వ తేదిన శుక్రవారం రోజు అనంతపురం పట్టణంలో శాంతి సద్భావన యాత్ర నిర్వహిస్తున్నట్లు సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి తిరుమల తిరుపతి దేవస్థానం పాలక వర్గం సభ్యులు అశ్వర్థనాయక్ తెలియజేశారు. గత 8 ఏళ్లుగా రిపబ్లిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనవరి 26వ తేదిన అనంతపురం నగరంలో శాంతి సద్భావన యాత్రను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులను వివిధ సంఘాల వారిని ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. మహోన్నత ఆశయంతో శాంతి సద్భావన యాత్రను సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్టు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తిరుమల తిరుపతి దేవస్థానం పాలక వర్గం సభ్యులు అశ్వర్థనాయక్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.బాలాజీ నాయక్ తెలిపారు. సద్భావన యాత్రలో పెద్ద ఎత్తున ప్రజలు, అభిమానులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదే విధంగా సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ 285 జయంతి మహోత్సవాలు అనంతపురం జిల్లా గుత్తి మండలం సేవా ఘడ్‌లో ఈ నెల ఫిబ్రవరి 13వ తేది నుంచి 15వ తేది వరకు వివిధ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. సేవా ఘడ్‌లో నిర్వహించే ఈ ఉత్సవాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి



బంజారీలు, సుగాలిలు, లంబాడీలు ఇతర కులాల వారు పెద్ద ఎత్తున తరలి వస్తారని వారు తెలియజేశారు. దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా 14 కోట్ల మంది బంజారీలు, సుగాలిలు, లంబాడీలు ఇతర కులాల వారు ఈ సేవా గడ్‌కు భక్తులుగా ఉన్నారని వారు తెలియజేశారు. అంగరంగ వైభవంగా సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ జయంతి మహోత్సవాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వారు తెలియజేశారు.

జయంతి మహోత్సవాలను పురస్కరించుకుని వివిధ పూజా కార్యక్రమాలు, హోమాలు, సేవా ఘడ్‌లో జరుగుతాయని ఈ కార్యక్రమాలకు కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి అతిథులు రానున్నారని వారు తెలియజేశారు. ఈ ఉత్సవాల నిర్వహణకు జిల్లా ప్రజలందరూ చేయూతనివ్వాలని నిర్వహకులు విజ్ఞప్తి చేశారు.

# బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి : కలెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ(గన్నవరం), జనవరి 24, ప్రభాతవార్త :** సమాజంలో బాలికలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్ ఎస్.డిల్లీరావు పిలుపునిచ్చారు. బాలికాదినోత్సవం సందర్భంగా విజయవాడలోని బిషప్ అజరయ్య పాఠశాల్లో బుధవారం ఉదయం బాలికాదినోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ జ్యోతివెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సభలో ప్రసంగిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపధకాలను అందిపుచ్చుకుని బాలికలు ముందడుగు వేయాలని సూచించారు. బాలికలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తగు ప్రోత్సాహం ఇవ్వాలని తద్వారా వారి అభ్యున్నతికి కృషిచేయాలన్నారు. నేడు ప్రభుత్వ పరంగా బాలికలకు విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో తగు ప్రోత్సాహం అందుతుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాలికలపై వివక్షత తగదని, ఆకాశమే హద్దుగా అంతరిక్షంలోకి సైతం మహిళలు అడుగుపెట్టిన సంగతిని గుర్తు చేసారు. ఈకార్యక్రమంలో జిల్లాస్త్రీశిశుసంక్షేమశాఖ అధికారి జి.ఉమాదేవి, గ్రామీణ అభివృద్ధిసంస్థ ప్రాజెక్టుడైరెక్టర్ కె.శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో విశాఖ శారదా పీఠం చేపట్టిన నిర్మాణాలు నిలిపివేయాలి హైకోర్టు ఆదేశాలు

విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో విశాఖశారదా పీఠం చేపట్టిన నిర్మాణాలు నిలిపివేయాలని ఏపీహైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.టీటీడీ, శారదాపీఠంలకు హైకోర్టు నిర్మాణాలను ఆపాలని నోటీసులు జారీ చేసింది. నిర్మాణాల్లో జరిగిన అతిక్రమణలు తేల్చేందుకు అడ్వకేట్ కమిషనర్‌ను నియమించింది.భవన నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.భద్రత విషయంలో రాజీపడలేమని కోర్టు తెల్చిచెప్పింది.శారదా పీఠం అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాచ టీటీడీ స్పందించి చర్యలు తీసుకోవడం లేదనిఇ తిరుక్షేత్ర రక్షణ ప్రతినిధి తమ్మా ఓంకార్ హైకోర్టు పిల్ వేసారు.సెట్ బ్యాక్: వదలకుండా అదనపు అంతస్తుల నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. వాదనలు విన్న హైకోర్టు విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

# ధర్మవరం నుంచి పోటీ చేస్తా - లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపొందుతా

## - ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూర్యనారాయణ

**అనంతపురం, జనవరి 24 ప్రభాతవార్త బ్యూరో** వచ్చే ఎన్నికల్లో ధర్మవరం స్థానం నుంచి పోటీ చేస్తా.. లక్ష మెజార్టీతో గెలుస్తానను ఏ పార్టీ నుంచి అన్నది వెయిట్ అండ్ సీ అంటూ ధర్మవరం మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత గోనుగుంట్ల సూర్యనారాయణ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ధర్మవరం టిడిపి టికెట్టుకు ఇటు పరిటాల శ్రీరామ్, అటు గోనుగుంట్ల సూర్యనారాయణ ఎవరికి వారు తీవ్రంగా ప్రయత్నిస్తున్న నేపథ్యంలో బుధవారం రోజు గోనుగుట్ల సూర్యనారాయణ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి కార్యాలయంలో సూపరింటెండెంట్ ఓబుల్‌రెడ్డిని కలిసి ధర్మవరం పట్టణంలో అధ్వాన్న రహదారులపై ఆయన మండి పడ్డారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్సీ దృష్టికి తీసుకెళ్లారు. మీరు రోడ్లను మరమ్మత్తులు చేయిస్తారా లేక మేమే సొంతంగా మరమ్మత్తులు చేసుకోవాలా అని ఆయన ఎస్సీని ప్రశ్నించారు. వెంటనే అధ్వానపు



రహదారులకు మరమ్మత్తులు చయోలని మాజీ ఎమ్మెల్యేప్రత్యక్షంగా అధికారులను కోరారు. ధర్మవరంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అవినీతి అక్రమాలు ఎక్కువ అయ్యాయని, చెరువును కబ్జా చేశారని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆరోపించారు. చెరువను కబ్జా చేసిన గెస్ట్ హౌస్ కట్టించారని అసాంఘీక కార్యకలాపాలు జరుగుతున్నాయని, తాము అధికారంలోకి వచ్చి వాటన్నింటికీ చెక్ పెడతామని ఆయన అన్నారు.

# టాటాస్టీల్ ఆటోమేటెడ్ సేవాకేంద్రం ప్రారంభం

**హనుమాన్‌జంక్షన్(కృష్ణా), జనవరి 24, ప్రభాతవార్త :** టాటాస్టీల్ ఆటోమేటెడ్ నిర్మాణ సేవా కేంద్రాన్ని కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం మల్లవల్లి పారిశ్రామికవాడలో టాటాస్టీల్ లాంగ్ ప్రోడక్ట్స్ విభాగం వైస్ ప్రెసిడెంట్ ఆశిష్‌అనుపమ్ బుధవారం మధ్యాహ్నం ప్రారంభించారు. నిర్మాణరంగానికి అవసరమైన నాణ్యమైన ఇనుము ఉక్కు ఉత్పత్తులను అందించేందుకు తమ సంస్థ విశేషంగా కృషిచేస్తుందని ఇందులో భాగంగా దేశంలోనే మూడవదయిన ఈప్లాంటును 5ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయగా, నెలకు 3వేల మెట్రిక్‌టన్నుల సామర్ధ్యంతో పనిచేస్తుందని అనుపమ్ ఈసందర్భంగా తెలిపారు. ఇక్కడ నిర్మాణరంగానికి అవసరమైన టిస్కాన్ రెడీబిల్డ్, టాటా టిస్కాన్ టియంటి రిబార్లు ఉత్పత్తి చేస్తామన్నారు. ఈప్లాంట్ ద్వారా నిర్మాణ రంగంలో ఎదురయ్యే పలు సమస్యలకు పరిష్కారాన్ని చూపించేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ తమ కంపెనీ భాగస్వామి అయిన స్మార్ట్ ఐరన్స్ సహకారంతో దీనిని ఏర్పాటు చేసామన్నారు. ఇక్కడ వెల్డెడ్ వైర్‌మెష్, బోర్‌పైల్‌కేజ్‌లను తయారు చేయనున్నట్లు తెలిపారు. దక్షిణాదిలో ఇదే తొలిప్లాంటు అని ఆయన పేర్కొన్నారు. ఇంతకు ముందు కటక్, ఘజియాబాద్‌లో ఏర్పాటు చేసామని వివరించారు. వచ్చే ఏడాది చివరికి దేశవ్యాప్తంగా ఇటువంటి కేంద్రాలు 10కి పైగా ఏర్పాటు చేయాలని తమ సంస్థ యోచిస్తున్నట్లు అనుపమ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఆర్కిటెక్ట్స్ సీనియర్ అసోసియేట్ డైరెక్టర్ చార్లెస్ అర్నాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



సేవాకేంద్రం ప్రారంభోత్సవంలో అతిథులతో టాటాస్టీల్ ఉపాధ్యక్షులు ఆశిష్ అనుపమ్

# టిటిడి ఇఒ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిపై సిబిఐ విచారణ జరగాలి

## - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** హైకోర్టు జడ్జికి రూ.2 కోట్ల విలువైన వజ్రాలు పొదిగినవాచ్ ఇవ్వజూపిన వ్యవహారంలో టిటిడి ఈవో ధర్మారెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడినడపై సిబిఐ విచారణ జరగాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్ చేవారు.. జగన్‌రెడ్డి తన కేసుల నుంచి బయటపడేందుకు వీర్దిరి ద్వారా జడ్జిని ప్రలోభపెట్టేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతోమాట్లాడారు.. ఈ వ్యవహారంలో జగన్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.. గాలి జనార్ధన్‌రెడినడ బాటలోనే జగన్‌రెడ్డి పయనిస్తున్నారని వర్ల రామయ్య పేర్కొన్నారు. జగన్‌రెడ్డి పలుకేసుల్లోనిందితుడని, కాలం , కర్మం సరిగా కలిసిరాకపోతే విచారణ సరిగా సాఇదతే యావజ్జీవ శిక్ష పడుతుందన్నారు. ఆయన కేసుల నుంచి బయటపడేందుకు ఎక్కడి గడప లేదనాననరు. మొక్కని దేవుడు లేడదన్నారు..ఎలాగైనా ఈ కేసుల నుంచి బయటపడాలని ప్రయత్నిస్తున్నారన్నారు. ఆ ప్రయత్నంలో భాగంగానే 2021 ఏడాది కరోనా సమయంలో ఏపి హైకోర్టు జడ్జికి ఇద్దరుపెద్ద మనుషులు టిటిడి ఈవో ధర్మారెడ్డి, రాజ్యసభసభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఓ గిఫ్ట్ ఇవ్వబోయారన్నారు. వజ్రాలు పొదిగిన బంగారు వాచ్ అది. రూ.2కోట్లపైనే దాని విలువ ఉంటుందన్నారు. ఢిల్లీలో పిలవని పేరంటానికి వెళ్లి ఆయనకు బంగారు వాచ్ ఇవ్వబోయారని, ఆయన నిజాయితీపరుడు కాబట్టి జగన్‌రెడ్డి తరపున లంచం ఇవ్వబోయిన ఆ ఇద్దరిపై మండిపడ్డారన్నారు.. లంచం ఇవ్వజూపిన ఇద్దరిపై సుప్రీంకోర్టుకు ఫిర్యాదు చేయటం కూడ జరిగిందన్నారు. 2021లో జరిగింది ఇపుడు బయటకు వచ్చిందన్నారు.. దీనిపై జగన్‌రెడినడ సమాధానం ఇవ్వాలని అనాననరు. సుప్రీం కోర్టు కూడ సమాధానం చెప్పాల్సిన అవసరంఉందనాననరు.. సిబిఐతో సుప్రీం కోర్టు విచారణ జరిపించాలన్నారు. ఇప్పటికైనా హైకోర్టు జడ్జి ఫిర్యాదుపై సిబిఐ విచారణ జరిపించాలన్నారు. జడ్జి రాసిన లేఖపైనా విచారణ జరిపించకపోతే న్యాయంఎక్కడ? అని నిలదీశారు.. టిటిడి ఈవో ధర్మారెడ్డి కింగ్ ఆఫ్ లాబీయింగ్ అని పైరవీ స్మార్ట్ అని అన్నారు. ఆయన బతుకంతా అంతే అన్నారు. తిరుమలకు వచ్చే ప్రతి వ్యక్తిని ప్రసన్నం చేసుకునే వ్యక్తి ధర్మారెడ్డి అని అన్నారు.

ఢిల్లీలో వైఎస్ కుటుంబానికి పైరవీలు చేస్తుంటారని అన్నారు. వివేకా కూతురు సునీతను హోం సెక్రటరీ వద్ద సమావేశం పెట్టించింది ధర్మారెడ్డే అని అనాననరు.. రఘురామకృష్ణరాజు వ్యవహారంలో మిలిటరీ ఆసుపత్రిని మేనేజ్ చేశారనే ఆరోపణలున్నాయన్నారు.

ధర్మారెడ్డి లాంటి వ్యక్తి టిటిడిలో ఉండటం సిగ్గుచేటన్నారు. పైరవీకారుడు టిటిడి ఈవోగా ఉండొచ్చా? ఢిల్లీ కంటోన్మెంట్‌లో పనిచేస్తున్నపుడు ఆయనపై14 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారన్నారు.

ఇలాంటి వ్యక్తి టిటిడిలో ఉండొచ్చా? అని నిలదీశారు. టిటిడి డాలర్ల కుంభకోణంలో ధర్మారెడ్డి పేప ఆత్మహత్యచేసుకోలేదా? అని ప్రశ్నించారు.

# సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన అర్జున అవార్డు గ్రహీతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి24:** తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్జున అవార్డు గ్రహీతలు,ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన విజేతలు బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రతి క్రీడాకారుడిని పలకరించి వారి విజయాలు,భవిష్యత్తు టోర్నీలను అడిగి తెలుసుకున్నారు. విజేతలందరినీ సిఎం శాలువాలతో సత్కరించి,వారి విజయాలకు గుర్తుగా పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. హుసాముద్దీన్(బాక్సింగ్,కామన్వెల్త్ గేమ్స్ కాంస్య పతక విజేత), ఈషాసింగ్(షూటింగ్,ఆసియా క్రీడలు 2023 బంగారు పతక విజేత), ఆసియా క్రీడలు 2023లో పాల్గొన్న నిఖత్ జరీన్(బాక్సింగ్‌లో కాంస్యపతకం),కినాన్ చెనై దారియన్(షూటింగ్‌లో బంగారు పతక విజేత),అగసర నందని(అథ్లెటిక్స్‌లో కాంస్య పతక విజేత),ఎన్.సిక్కిరెడ్డి(బ్యాడ్మింటన్ పార్టిసిపెంట్), పి.గాయత్రి గోపిచంద్(బ్యాడ్మింటన్ పార్టిసిపెంట్), పారా అథ్లెట్,పారా గేమ్స్‌లో గోల్డ్ మెడలిస్ట్ అయిన జీవన్‌జీ దీప్తి ముఖ్యమంత్రిని కలిశారు.

# సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమలను ఆదుకుంటాం

## ఇండస్ట్రీయల్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తాం

## భారత ఆర్థిక వృద్ధిలో ఇవే కీలకం

## వెండర్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో డిప్యుటీ సీఎం భట్టి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తుందని డిప్యుటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో ఆయా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఇండస్ట్రీయల్ క్లస్టర్లను పెంచుతామని వెల్లడించారు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం వెండర్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ అండ్ ఫెసిలిటేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా ఉత్పత్తి రంగమైన వ్యవసాయంనుంచి పారిశ్రామికరంగం దిశగా గత ప్రభుత్వ పెద్దలు ప్రణాళికలు రచించారన్నారు. నాడు వేసిన బలమైన పునాదులపై దేశం నేడు పురోగమిస్తున్నదన్నారు. ఉత్పత్తిరంగం, పంచవర్ష ప్రణాళికలు, మిశ్రమ ఆర్థిక వ్యవస్థలే భారత ఆర్థిక పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పన, సామాజిక న్యాయం, సమానత్వాలకు సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు ఆవశ్యకమని పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా ఆయా రంగాలకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. సంపద సృష్టించే రంగాలలో అందరినీ భాగస్వామ్యం చేయకపోతే దేశంలో అసమానతలు పెరుగుతాయని ఆందోళన వెలిబుచ్చారు. ఇది సమాజానికి ఏమాత్రం మంచిది కాదన్నారు.ఈ సందర్భంగా వివిధ కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రారంభించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ చంద్రశేఖర్,ఎఫ్ఈటిఎస్ఐఏ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, పార్ధసారథి, శ్రీనివాస మూర్తి,దీపక్‌కుమార్‌శ్రీవాస్తవ,శ్రీనివాసరావు,నానాజీ తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ఎపి కాంగ్రెస్ సన్నద్ధం,ఎమ్మెల్యే ,ఎంపి అభ్యర్థుల ఎంపిక దరఖాస్తుల స్వీకరణ

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల కోసం ఏపీ కాంగ్రెస్ పార్టీ సన్నద్ధమవుతుంది.ఇందులో భాగంగా అభ్యర్దుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుంది.పలువురు కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిత్వం కోసం దరఖాస్తులు చేస్తున్నారు.అభ్యర్దులుగా ఎన్నికల రంగంలో నిలిచేవారు విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రరత్న భవనంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణికం ఠాగూర్‌కు దరఖాస్తులు అందించారు.మడకశిర నుంచి సుధాకర్, గుంటూరు తూర్పు నుంచి మస్తాన్‌వలీ,బద్వేలు నుంచి కమలమ్మ ఆయనకు దరఖాస్తులు అందించారు.ఈ సందర్భంగా మాణికం ఠాగూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయాలనుకునే నాయకులు,కార్యకర్తలు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ సూచనలు మేరకు అభ్యర్దుల ఎంపిక ఉంటుందన్నారు.కాంగ్రెస్ ఎన్నికల కమిటీ త్వరలోనే ఏపీలో పర్యటిస్తుందని చెప్పారు.భావసారూప్యత కలిగిన పార్టీలతో కలిసి పనిచేసేందుకు కాంగ్రెస్ సిద్దంగా ఉందన్నారు.

పీసీసీ అధ్యక్షురాలు షర్మిల పర్యటనకు ఏపీలో మంచి స్పందన లభిస్తోందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదాను ఇస్తోందని ప్రజలు నమ్ముతుందన్నారు.

# బడ్జెట్ ప్రతిపాదనలపై ప్రభుత్వ శాఖల సూచనలు కోరిన ఆర్థికశాఖ

**విజయవాడ.జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ మాసాంతానికి,కాని పక్షంలో ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్దమవుతుంది.ఈ సమావేశాల్లో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు అవకాశం ఉంది.ఈ క్రమంలోబడ్జెట్ ప్రతిపాదనలపై వివిధ ప్రభుత్వ శాఖల అధిపతులు,హెచ్‌వోడీల నుంచి ఆర్థిక సూచనలను ఏపీ ఆర్థిక శాఖ కోరింది.202-25 ఆర్థిక సంవత్సరానికి గాను వాస్తవిక అంచనాలు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల కోసం వాస్తవిక గణాంకాలను సమర్పించాలని ఆదేశించింది.

బడ్జెట్ సవరించిన అంచనాల రూపకల్పన కోసం కొత్త పథకాలను సంబంధించిన గణాంకాలు మినహాయించాలని స్పష్టం చేసింది. కొత్త పనులు, ఈఏపీ,ప్రాజెక్టులు, నాబార్డు, కోర్టు కేసులకు సంబంధించిన గణాంకాలు మినహాయించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో ఆ దిశలో ఆయా శాఖల అధికారులు సన్నద్ధ మవుతున్నారు. బడ్జెట్ సమావేశాలకు ముందుగా ఏపీ ప్రభుత్వం మూడు కొత్త పథకాలను అమలులోకి తీసుకుని రానున్నది.ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై సాధ్యాసాధ్యాల గురించి ఆర్టీసీతో సమాలోచనలు జరుపుతుంది.

# కాంగ్రెస్‌కు టీఎంసీ, ఆప్ షాక్..!

## పంజాబ్, బెంగాల్‌లో ఒంటరిగానే పోటీ

**న్యూఢిల్లీ, జనవరి24:** ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల్లో లుకలుకలు బయలుదేరాయి. ప్రధానంగా జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌కు ఇతర భాగస్వామ్య పార్టీలమధ్య సీట్లపంపకంలో ఎక్కడా పొసగడంలేదు. పశ్చిమ బెంగాల్‌లోని 42 స్థానాల్లో తృణమూల్‌కాంగ్రెస్ ఒంటరిగానే పోటీచేస్తుందని, కాంగ్రెస్‌తో కలిసి చేయడంలేదని ఇప్పటికే టిఎంసి అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ ప్రకటించగా ఉత్తరాదిలోని పంజాబ్‌లోకూడా ఆప్ అదే బాటను అనుసరిస్తోంది. పంజాబ్‌లో ఆప్ ఒంటరిగానే పోటీచేయాలని పార్టీచేసిన తీర్మానాన్ని జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ ఆమోదించారన్నారు.

# హైకోర్టుకు చేరిన అవిశ్వాస తీర్మానాల పంచాయతీ

## ఆయా జిల్లాల కలెక్టర్లకు నోటీసులు జారీ

**ప్రభాతవార్త ప్రతినిధి ,హైదరాబాద్,జనవరి 24:** రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో మున్సిపాలిటీల్లో కూడా పాలక మండళ్లు మారుతున్నాయి. అధికార కాంగ్రెస్ చేరేందుకు బిఆర్ ఎస్ కౌన్సిలర్లు ప్రయత్నాలు చేయడంతో పలు మున్సిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానాలు పెడుతున్నారు. తమపై పెడుతున్న అవిశ్వాస తీర్మానాలకు కలెక్టర్లు నోటీసులు జారీ చేస్తుండడంతో చైర్‌పర్సన్స్ హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. ఈ పిటీషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాదే,జస్టిస్ అనిల్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలను విన్న ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరించింది.



సింగూరు నుంచి నీటిని విడుదల చేసిన దృశ్యం

# సింగూరు నుంచి ఘనపూర్‌కు నీరు

**పుల్కల్, జనవరి 24 ప్రభాతవార్త:** సంగారెడ్డిజిల్లా పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టునుంచి బుధవారం మంజీరా బ్యారేజీకి (ఘనపూర్ ఆయకట్టు) నీటివిడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ సింగూరు ప్రాజెక్టు అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జెన్‌కో ఔట్‌ఫ్లో 2667 క్యూసెక్కులని అధికారి వివరించారు. ప్రాజెక్టునుంచి నీటిని విడుదల చేసినందున మంజీరా పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,పశువుల, గొర్రెల,మేకల కాపర్లు,వేటలేవారు వెళ్ళే వారు నదిలోకి వెళ్లకూడదని సూచించారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి

## డిప్యూటీ సిఎంకు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల వినతి

**హైదరాబాద్,జనవరి 24,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్కను రాష్ట్రప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోరింది. ఈమేరకు బుధవారం అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, సెక్రటరి జనరల్ సి.చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు వారి మూలపెన్షన్ నుంచి 1శాతం సొమ్మును మినహాయించి పూర్తిస్థాయిలో వైద్యసదుపాయం కల్పించేందుకు పిఆర్‌సి కమిటి సూచించిన విధంగా గత ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ అది అమలుకు నోచుకోలేదన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న 3డిఆర్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు. అంతేకాకుండా ప్రతినెలా ఒకటో తేదీన పెన్షన్ చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలోని 85శాతం పెన్షనర్లు సభ్యులు గా ఉన్న తమ సంఘ భవన నిర్మాణానికి జిహెచ్‌ఎంసి పరిధిలో వెయ్యి గజాల స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ నరసింహారావు, పబ్లిక్‌సిటీ సెక్రటరీ ప్రహల్లాద్‌రావు, నల్గొండ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, హైదరాబాద్ అధ్యక్షుడు ఇందర్ సింగ్, రంగారెడ్డి అధ్యక్షులు గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్కకు వినతిపత్రం అందచేస్తున్న పెన్షనర్ల సంఘం ప్రతినిధులు

# యూరియా సరఫరాలో కోత

## కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** వ్యవసాయ పంట భూములను కాపాడాలనే లక్ష్యంతో రాష్ట్రాలకు యూరియా సరఫరాను తగ్గించాలని కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానంగా తెలంగాణతో పాటు, వివిధ రాష్ట్రాల్లో యూరియా వినియోగం భారీగా జరుగుతుండటంతో భూసారం తగ్గిపోతోంది. ఫలితంగా దాని ప్రభావం పంటల దిగుబడిపై తీవ్రంగా చూపుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రాలకు సరఫరా చేసే యూరియాలో కోత పెట్టనుంది. ఈ విషయాన్ని రాష్ట్రాలకు తెలియచేస్తూ సాధ్యమైనంత వరకూ వ్యవసాయంలో పంటల సాగుకు సంబంధించి యూరియా వాడకాన్ని వీలైనంత వరకూ తగ్గించేలా చూడాలని తెలంగాణతో పాటు, వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలను ఎరువులు, రసాయనాల మంత్రిత్వశాఖ ఆదేశించింది. రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రియ ఎరువులు వినియోగించాలని సూచించింది.ఇదే సమయంలో యూరియా వినియోగం తగ్గించితే ఆమేరకు ప్రోత్సాహకాలు ఇస్తామని స్పష్టం చేసింది.

# వచ్చే బడ్జెట్లో రూ.40 వేల కోట్లు కేటాయించండి

## ఉద్యాన శాఖకు రూ. వెయ్యి కోట్లు

## ఆర్థిక శాఖకు వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రానున్న 2024–25 వార్షిక అంచనా బడ్జెట్‌లో వ్యవసాయానికి 40 వేల కోట్ల రూపాయలను కేటాయించాలని ప్రతిపాదించింది. ఈ మేరకు ఆర్థికశాఖకు వ్యవసాయశాఖ ప్రతిపాదనలు సమర్పించింది. ప్రస్తుత 2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేసీఆర్ సర్కార్ 26,831 కోట్ల రూపాయలను కేటాయించింది. రైతు బంధు పథకం కింద ఏడాదికి వానాకాలం, యాసంగి సీజన్లకు ఎకరానికి 10వేలరూపాయలను రైతులకు గత ప్రభుత్వం పెట్టుబడి సాయంగా అంద చేసింది. అయితే రేవంతరెడ్డి ప్రభుత్వం దాన్ని 15 వేల రూపాయలకు పెంచుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాల్సి ఉంది. అంతే కుండా వ్యవసాయ రుణాలను 2 లక్షల రూపాయల వరకూ మాఫీ చేస్తామని మ్యానిఫెస్టోల్లో స్పష్టం చేసింది.

గత ప్రభుత్వం లక్ష రూపాయ లను మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించినా, అంతంత మాత్రంగానే అమలు చేసింది. దాదాపు 22 వేల కోట్ల రూపాయలు చొప్పున పంట రుణాలను మాఫీ చేయల్సి ఉండగా, ఐదేళ్లలో 13 వేల కోట్ల రూపాయలను మాత్రమే చేసింది. ప్రస్తుత ప్రభుత్వం వీటిని 2 లక్షల రూపాయలకు రద్దు చేయాల్సి ఉండటంతో పాటు, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపా యలు, వరి పంటకు బోనస్‌గా 500 రూపా యలు ఇస్తామని వాగ్దానం చేసింది. అంతేకా కుండా ఇప్పటికే రైతు బీమా అమల్లో ఉండగా, కొత్తగా వానాకాలం నుండి పంటల బీమా పథకాన్ని కొత్తగా అందుబాటులోకి తీసుకురావాలని కాంగ్రెస్ సర్కార్ నిర్ణయించింది. దీంతో వీటన్నింటికీ అదనంగా భారం కానున్న నేపథ్యంలో 2024–25 వార్షిక అంచనా బడ్జెట్‌లో గత బడ్జెట్ కంటే అదనంగా మరో 14 వేల కోట్ల రూపాయల అతో మొత్తం 40వేల కోట్ల రూపాయలను కేటాయించాలని వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు చేసింది. ఇక ఉద్యానవన శాఖ వెయ్యి కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపగా, ఇందులో ఆయిల్ పామ్ సాగుకు 481 కోట్ల రూపాయలు అవసరమని ప్రతిపాదనల్లో పేర్కొంది.

# శ్రీ నిధి ఎండి పదవికి ఐఏఎస్

## సర్కార్‌కు స్త్రీనిధి ఉద్యోగుల సంక్షేమ సంఘం లేఖ

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** స్త్రీ నిధి క్రెడిట్ కోపరేటివ్ ఫెడరేషన్ ఎండి పదవికి ఐఎఎస్‌ను నియమించాలని స్త్రీ నిధి ఉద్యోగుల సంక్షేమ సంఘం తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్‌సింగ్ ఒక ప్రకటనలో గత కొన్ని సంవత్సరాల నుండి నాబార్డ్ రిటైర్డ్ అధికారి విద్యాసాగర్‌రెడ్డి ఎండీగా కొనసాగుతున్నారని తెలిపారు. ఆయనపై నిధుల మళ్లింపు వంటి అభియోగాలు ఉన్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఎండీతో సహా మరో 6గురు రిటైర్డ్ అధికారులు ఉన్నత పదవుల్లో ఏళ్లతరబడి కొనసాగుతున్నారని వివరించారు. దీంతో సీనియర్ అధికారులకు పదోన్న తులు రాకుండా పదవీ విరమణ చేస్తున్నారన్నారు. అలాగే స్త్రీ నిధిలో పనిచేస్తున్న 300 మంది ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర విభజన తదుపరి ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీనిధి ఫెడరేషన్‌లో 5గురు ఎండిలు మారినా, తెలంగాణలో మాత్రం 2011సంవత్సరంనుండి ఎండిగా విద్యాసాగర్ రెడ్డిఒక్కరే వ్యవహరిస్తున్నారు. రెండేండ్ల కాంట్రాక్టుపై వచ్చిన ఆయన 2022లో పదవీ విరమణ వయస్సు దాటినా అదే పదవిలో కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రత్యేక అజెండా హైకోర్టు తరలింపు వద్దు

## ప్రచారం ప్రారంభించిన అభ్యర్థులు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** వచ్చే మార్చిలో జరగనున్న తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ఎన్నికలు ఈ సారి గతం కంటె భిన్నంగా అత్యంత ఆసక్తికరంగా జరగనున్నాయి. మునుపు జరిగిన ఎన్నికలు న్యాయవాదుల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన అజెండాగా జరిగేవి. అభ్యర్థులు తామేం చేస్తామో చెబుతూ ప్రచారం చేసే వారు. కానీ, ఈ సారి అజెండా పూర్తిగా మారింది. ఇప్పుడున్న హైకోర్టును తరలించకుండా అడ్డుకునే వారికే ఓటు అంటూ నినాదం తెరపైకి వచ్చింది. హైకోర్టును రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బుద్వేలకు తరలింపుకు నిర్ణయం తీసుకోవడంతో పాటు 100 ఎకరాలు కేటా యిస్తూ ప్రభుత్వం జీవో 55 జారీ చేయడం ప్రధాన అంశంగా మారనుంది. హైకోర్టు తరలింపును ప్రస్తుత అడ్వకేట్స్ అసోసియేషన్‌తో పాటు మెజారిటి బార్ కౌన్సిల్ మెంబర్స్ సమర్థిస్తున్నారు. ఈ రెండు ప్రధాన సంఘాలు అభ్యంతరం చెప్పక పోవడంతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే హైకోర్టు తరలిం పుపై వేగంగా నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో రెండు దఫాలు చర్చించి భూకేటాయింపులు జరిపేందుకు కృషి చేశారని అంటున్నారు. హైకోర్టుకు భూకేటాయింపులు జరపడంతో న్యాయవాదుల్లో చీలిక వచ్చింది. తరలింపును సమర్థించే లాయర్లు, వద్దనే అడ్వకేట్లుగా విభజన రేఖ ఏర్పడింది. హైకోర్టును తరలించరాదని చెబుతున్న న్యాయవాదులు ఏకంగా హైకోర్టు పరిరక్షణ సమితిని ఏర్పాటు చేసి అందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇప్పటికే పలు దఫాలు హైకోర్టును తరలించరాదని అందోళన కార్యక్రమాలను ఉధృతం చేశారు. నల్ల బ్యాడ్జీలు తరలించి నిరసన ప్రకటించారు. ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి న్యాయవాదుల ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అంతేగాక, త్వరలో జరగబోయే బార్ అసోసియే షన్ ఎన్నికల్లో హైకోర్టు తరలింపును నిలిపివేసేం దుకు కృషి చేసే వారినే గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఎన్నికల్లో పోటి చేయాలని నిర్ణయం తీసుకుని ప్రచారం చేస్తున్న అభ్యర్థులు కొందరు ఇప్పటికే ఉన్నత న్యాయస్థానాన్ని తరలించకుండా అడ్డుకుంటామని హామీలు గుప్పిస్తున్నారు. అసోసియేషన్ ఎన్నికల్లో 15 పోస్టులకు ఎన్నికలు జరుగుతాయి. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, మూడు కార్యదర్శులు పోస్టులు ( ఒకటి క్రీడా విభాగం ), కోశాధికారి, సంయుక్త కార్యదర్శి, 8 ఎగ్జిక్యూటివ్ కమిటి (ఈసి) పోస్టులు ఉంటాయి. ఈసీ పోస్టుల్లో ఒకటి మహిళలకు రిజర్వు చేశారు. మొత్తం 5 వేలకు పైగా సభ్యులున్నారు. ఇదిలా ఉండగా, వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాలకు చెందిన భూములను హైకోర్టుకు కేటాయించరాదని సంబంధిత వర్సిటీల విద్యార్థులు ఆందోళన బాట పట్టిన విషయం తెలిసిందే.

# రక్త హీనతపై తల్లిదండ్రులు అవగాహన ఏర్పరచుకోవాలి: మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** రక్త హీనతపై తల్లిదండ్రులు అవగాహన ఏర్పరచుకోవాలనీ, తద్వారా పిల్లలకు ఈ లోపం లేకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 13నుంచి 18 సంవత్సరాల బాలికలు ఆరోగ్యంగా ఉండాలంటే అందరూ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బుధవారం రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రక్త హీనత లేని భారత్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్, డీఎంహెచ్‌వో డా.వెంకటి, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయా రెడ్డి పాల్గొన్నారు. రక్త పరీక్షలు చేయించుకుని కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ జాతీయ బాలికల దినోత్సవం రోజు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు రక్తహీనత లేని తెలంగాణ కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాను 8 భాగాలుగా విభజించారని చెప్పారు. ఆరోగ్యకరమైన బలమైన ఆహారం తీసుకోవాలనీ, ఆకు కూరలు, పండ్లు, విటమిన్లు లభించే ఆహారం తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో ఇప్పుడు 51 వేల మందికి రక్తహీనత ఉందనీ, వచ్చే సంవత్సరానికి 20 వేలకు తగ్గించాలని సూచించారు. ప్రభుత్వం అవసరమైన మందులు తయారు చేస్తుందనీ, భవిష్యత్తులో ఎవరూ మందులు వాడే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్‌ను చంపి ప్రజాస్వామ్యాన్ని బ్రతికించిన కాంగ్రెస్

## మోడీ వద్ద మెప్పుపొందేందుకు రాహుల్ అడ్డుకుంటున్న అస్సోం సిఎం

## అద్వానీ త్యాగం గుర్తించని బిజెపి

## బిజెపి శాశ్వతంగా అధికారంలో ఉంటుందనేది భ్రమ

## టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్,జనవరి24,ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌ను చంపి ప్రజాస్వామ్యంను కాంగ్రెస్ బ్రతికించిందని, ప్రతిపక్షాల గొంతు బిఆర్ఎస్ నొక్కేస్తే మేం ప్రజాస్వామ్యయుతంగా అందరికి మాట్లాడే స్వేచ్ఛ ఇస్తున్నామని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ బిజెపి శాశ్వతంగా అధికారంలో ఉంటుందని భ్రమలో ఆ పార్టీ నాయకులు ఉన్నారని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గతంలో సిఎంను కలిసే ఛాన్స్ లభించేంది కాదు అందుకే వారు ఇప్పుడు అవకాశం కల్పించిన ముఖ్య మంత్రిని కలిసేందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వచ్చారని అన్నారు. తొమ్మిదేళ్ళలో దక్కని అవకాశం సిఎం రేవంత్‌రెడ్డి రెండు నెలలోనే వారికి కల్పించాడని అన్నారు. రేవంత్‌గురించి మాట్లాడే అర్హత కెటిఆర్‌కు లేదు. రాహుల్‌గాంధీ న్యాయ యాత్రపై అస్సాం ముఖ్యమంత్రి ఆంక్షలు పెట్టడం మోడి మెప్పు పొందడానికే అని ఆయన ఆరోపించారు. అయోధ్య గుడికోసం అద్వాని దేశమంతా తిరిగారని రామాలయం కట్టాలని ప్రచారం చేశారని అలాంటి అద్వానిని కనీసం ఎందుకు సన్మానించలేదని ఆయన ప్రశ్నించారు. సొంత పార్టీ నేతలు అద్వాని త్యాగం గుర్తించేదు ఇక కాంగ్రెస్ నాయకుల త్యాగం గుర్తిస్తుందా అన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో యుత్‌కాంగ్రెస్ క్రియాశీలంగా పనిచేయాలి

## తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జి దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్,జనవరి 24,ప్రభాతవార్త :** లోక్‌సభ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు క్రియాశీలంగా పనిచేయాలని దేశంలో 2024 ప్రతి గ్రామానికి ఒక యూత్ నాయ కుడిని ఇంచార్జ్‌గా నియమిస్తామని తెలిపారు. గ్రామాల్లో యువతకు దేశంలో జరిగే పరిస్థితి తెలుపాలని



ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ తెలంగాణ నుంచి రావడానికి తోడ్పడాలని తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి కోరారు. గాంధీ భవన్‌లో బుధవారం తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. 2023లో అసెంబ్లీ ఎన్నికల్లో క్రియాశీలంగా పనిచేసినవారికి సర్టిఫికెట్ ఆమెపంపిణీ చేశారు. ఈ సందర్భంగా దీప మాట్లాడుతూ పార్లమెంట్ నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో చేంజ్‌ఏ జెంట్లుగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పనిచే యాలని ఆమె కోరారు. 2024 లోక్‌సభ ఎన్ని కలకు దిశను నిర్దేశనం చేశారు.

ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి మెంబర్ నాసర్, పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ మాజీ ఎమ్మెల్యే వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ పాల్గొన్నారు.

# క్రికెట్ అభిమానులకు టిఎస్ఆర్టీసి శుభవార్త

# ఉప్పల్ స్టేడియంకు ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** క్రికెట్ అభిమానులకు టీఎస్ ఆర్టీసీ శుభవార్త తెలిపింది. ఉప్పల్‌లో జరిగే టెస్ట్ మ్యాచ్‌ను వీక్షించేందుకు వీలుగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ ఎక్స్‌వేదికగా ప్రకటించారు. ఈనెల 25 నుంచి ఐదురోజుల పాటు ఉప్పల్ వేదికగా భారత్ ఇంగ్లండ్‌జట్ల మధ్య క్రికెట్ టెస్ట్ మ్యాచ్ జరుగనుంది. ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు సిద్దపడుతున్న అభిమానుల రాకపోకలను సులభతరం చేసేందుకు ఐదురోజుల పాటు ఉప్పల్ స్టేడియంకు 60 ప్రత్యేక బస్సులను నడుపనుంది. స్టేడియం మీదుగా ఉప్పల్‌కు సాధారణ సర్వీసులతో పాటు మ్యాచ్ కోసం ఈ ప్రత్యేక బస్సులను కూడా నడుపుతున్నట్లు సజ్జన్నార్ వెల్లడించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి స్టేడియంకు ప్రతీరోజు ఉదయం 8 గంటలకు ప్రారంభమై తిరిగి సాయంత్రం 7 గంటలకు స్టేడియం నుంచి బయలుదేరతాయి. మ్యాచ్‌ని వీక్షించేందుకు ఈ ప్రత్యేక బస్సులను ఉపయోగించుకోవాల్సిందిగా క్రికెట్ అభిమానులను టీఎస్ఆర్టీసీ అభ్యర్థిస్తోందని సజ్జన్నార్ తన పోస్ట్ ద్వారా ప్రకటించారు.

# మేడారం జాతరకు చురుగ్గా ఏర్పాట్లు : గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** మేడారం సమక్క, సారక్క జాతరకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. సందర్శకుల సౌకర్యార్థం చేపట్టిన పనుల్లో వేగం పెంచి, త్వరతగతిన పూర్తి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ శరత్ అధికారులకు సూచించారు. క్యూలైనట్లు, తాగు నీరుత తదితర పనులును పర్యవేక్షించారు. మేడారంలో జరుగుతున్న పనులను క్షేత్ర స్థాయిలో ఆయన పరిశీలించినట్లు గిరిజన సంక్షేమ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. సివిల్ పనులు మరో ఏడు రోజుల్లో పూర్తవుతాయని, రద్దీ నిర్వహణపై కేంద్రీకరించాలని పేర్కొన్నారు. జంపన్నవాగులో లోతైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రమాదాలు జరగకుండా పటిష్టచర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర వైద్యం కోసం ఎక్కువ సంఖ్యలో మినీ అంబులెన్స్ వంటి వాటిని అందుబాటులో ఉంచాలని చెప్పారు.

# టిబెట్ సమగ్రత సార్వభౌమత్వానికి కాంగ్రెస్ మద్దతు

## దురాక్రమణలు ప్రోత్సహించని పంచశీల సూత్రాలకు కట్టుబాటు

## టిబెట్ ఎంపిలకు ఎఐసిసి కార్యదర్శి తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, మంత్రి పొంగులేటి హామీ

**హైదరాబాద్, జనవరి 24,ప్రభాతవార్త :** టిబెట్ సమగ్రత సార్వభౌమత్వానికి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని టిబెట్ ఎంపిలకు ఏఐసిసిసి కార్యదర్శి తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ హామీ ఇచ్చారు. బుధవారం గాంధీభవన్‌లో టిబెట్ ఎంపిలు తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరీ, మన్సూర్ అలీఖాన్ లను కలిసి టిబెట్‌లో చైనా దురాగతాలను వివరించారు. చైనా దురాక్రమణ చేసిన ప్రాంతాల్లో కనీస పౌరహక్కులు కూడా లేకుండా నియంతృత్వవైఖరిని అవలంభిస్తున్నారని వారు తెలిపారు. మాట్లాడ టానికి కూడా అక్కడ హక్కులేదని, పత్రికా స్వేచ్ఛ వుండదని వారు తెలిపారు. చైనా దురాక్రమణలో అత్యంత దయనీయమైన నిర్బంధాల మధ్య చైనా ఆక్రమిత టిబెట్ ప్రజలు జీవిస్తున్నారని సభ్యసమాజం ఈ చైనా పోకడను ఖండించాలని అక్కడి ప్రజల పోరాటాలకు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. కాంగ్రెస్ తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి మాట్లాడుతూ పంచశీలను ప్రపంచానికి నెహ్రూ బోధిం చారని శాంతియుత సహజీవనం కాంగ్రెస్ మూల సిద్ధాంతమని ఆమె తెలిపారు. పొరుగు దేశాలపై దురాక్రమణకు దిగకుండా సమానత్వం ఉమ్మడి ప్రయోజనాలు పెంపొందించుకోవాలనే సంకల్పం కాంగ్రెస్ పార్టీ విధానమని అన్ని రాజ్యాల ప్రాదేశిక సమగ్రతను గౌరవిస్తామని ఆమె వారికి హామీ ఇచ్చారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, ఎమ్మెల్సీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌లకు చైనా దురాక్రమణలో టిబెట్ బాధలు వివరించే పుస్తకాన్ని అందించారు.

# అత్యంత అవినీతి శాఖలో అబ్కారీ విభాగం

## ఎసిబి చీఫ్ ఆనంద్ ట్వీట్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** అబ్కారీ విభాగంపై ఎసిబి బాస్ సి.వి ఆనంద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అత్యంత అవినీతిగా మారిన సర్కారీ విభాగాలలో అబ్కారీ శాఖ కూడా చేరిందని బుధవారం ఆయన తన ట్విటర్‌లో తెలిపారు. పోలీసు, రవాణా, రెవెన్యూ విభాగాలు ఇప్పటికే అత్యంత అవినీతి విభాగాలుగా ముద్రపడగా ఇప్పుడు అబ్కారీ కూడా ఇందులో చేరిందని ఎక్స్ వేదికగా సి.వి. ఆనంద్ తెలిపారు. ఇంతకు ముందు సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా, సిటీ పోలీసు విభాగం అధిపతిగా, పౌర సరఫరాల విభాగం కమిషనర్‌గా పనిచేసి తనదైన ముద్రవేసిన ఆనంద్ అబ్కారీ విభాగంపై ఈ తరహా కామెంట్ చేయడం సంచలనం రేపుతోంది. అబ్కారీశాఖ పర్యవేక్షకుడుగా ఒక ఐఎఎస్ అధికారి, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి మరో ఐపిఎస్ అధికారిని సర్కారు నియమించడం తెలిసిందే. వీరిద్దరు సీనియర్ బ్యూరోక్రాట్లే కావడం గమనార్హం. ఈ క్రమంలో అబ్కారీ శాఖపై ఒక సీనియర్ ఐపిఎస్ అధికారి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆ శాఖ అధికారులు జీర్ణించుకోలేక పోతున్నారు.

# రిజర్వాయర్లలో సోలార్ విద్యుత్ కేంద్రాలు వద్దు

## ప్రభుత్వానికి ఫిషరీస్ ఫెడరేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న వివిధ జలాశయాలపై నీటిపై తేలియాడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయవద్దని తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అటువంటి ప్రతిపాదనలను విరమించుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని 130 రిజర్వాయర్లలో దాదాపు 2 లక్షల మంది మత్స్యకారులు ఉపాధి పొందుతున్నారని చెప్పారు. వీటిపై ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేసినట్లయితే మత్స్యకారుల చేపల వేటకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది.

# మాకు న్యాయం చేయండి

## సీఎం రేవంత్‌కు తొలగించిన ఆర్టీసీ ఉద్యోగుల మొర

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** అకారణంగా ఉద్యోగాల నుంచి తొలగించిన తమను ఆదుకోవాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆర్టీసీ కార్మికులు మొర పెట్టుకున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చిన్నచిన్న కారణాలతో తమను ఉద్యోగాల నుంచి తొలగించారంటూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 1500 మంది కార్మికులు బుధవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ నివాసానికి వచ్చారు. తమ గోడు చెప్పుకునేందుకు సీఎంను కలవాలని సెక్యూరిటీ సిబ్బందిని కోరగా వారు నిరాకరించారు. సీఎంను కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు కేవలం ముగ్గురికి మాత్రమే అనుమతించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తమకు అన్యాయం జరిగిందనీ, న్యాయం చేయాలని కోరారు. తమ సమస్యపై సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించారనీ, త్వరలోనే ఉద్యోగాలు వస్తాయన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా కార్మికులు వ్యక్తం చేశారు.

# అణగారిన వర్గాల ఆర్థికాభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**హైదరాబాద్, జనవరి 24,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అణగారిన వర్గాలుగా ఉన్న ఎస్సీ,ఎస్టీ, బిసి,మైనార్టీలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని దానికి అనుగుణంగా పార్టీపరంగా నేను ప్రభుత్వ పరంగా ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క విధానాలు రూపొందించి అమలు చేస్తామని ఎస్సీ,ఎస్టీ, బబిసి మైనార్టీ వర్గాల రాష్ట్రప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. గాంధీభవన్‌లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అద్యక్షతన బుధవారం టిపిసిసి దళిత కాంగ్రెస్ ఓబిసిసెల్ మైనార్టీ సెల్ చైర్మన్‌లతో ఆయన సమావేశమైనారు. ఈ సమావేశంలో బిసి సెల్‌చైర్మన్ నూతి శ్రీకాంత్, డిసిసి అధ్యక్షుడు సమీరుల్లా పాల్గొన్నారు.అనతంరం విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణలో 85శాతం మంది ఎస్సీ,ఎస్టీ బసి మైనార్టీలే అని ఆయన తెలిపారు. ఆ తరగతులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామిలు అమలు చేస్తాం అని ఆయన వివరించారు.

# తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు కృషి

## ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లురవి

**హైదరాబాద్, జనవరి 24,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రయోజనాలు పరిరక్షణకు కేంద్రం నుంచి అనుమ తులు వెంటనే తీసుకొచ్చేందుకు కృషిచేస్తానని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా పనిచేస్తామనని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి అన్నారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ నా పదవి స్వీకరణకు అందరు రావాలనికోరారు. జాతీయ స్థాయిలో పాలమూరు రంగారెడ్డి క్లియరెన్స్ చేయాల్సి వుంది దానికి ప్రాధాన్యత ఇస్తాను. ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు డిఫెన్స్‌క్లియరెన్స్ పనులు విభజనహామిలు పైస్పష్టత తీసుకొచ్చేలా కృషిచేస్తా అని తెలిపారు. తెలంగాణకు శబరీహౌజ్, పటౌడీ హౌజ్ భూమికేటాయింపులు సెంట్రల్‌మినిస్టర్‌వద్ద పెండింగ్‌లో ఉన్నాయని వాటి కోసం ప్రయత్నిస్తామని తెలిపారు.

# నామినేటెడ్ ఎమ్మెల్సీల నియామకాలపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

## విచారణ ఫిబ్రవరి 8కి వాయిదా

**హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త :** గవర్నర్ కోటాలో నామినేటెడ్ ఎమ్మెల్సీల నియామకాలను నిలుపుదల చేస్తూ గవర్నర్ తీసుకున్న నిర్ణయంపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 8 కి వాయిదావేసింది. నామినేటెడ్ కోటాలో రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరి నియామకానికి సంబంధించిన ఫైలును గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు పంపగా ఆమె తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్ , కుర్ర సత్యనారాయణ దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం మరోమారు విచారించింది. గవర్నర్ చర్య రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, ఆర్టికల్ 171 ప్రకారం మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ నిలిపివేయడానికి వీలుకాదని న్యాయవాది విన్నవించారు. గవర్నర్‌తన పరిధి దాటి వ్యవహరించారని తెలిపారు. వెంటనే ఆ ఇద్దరి నియామకాలను ఆమోదించాలని అభ్యర్థించారు. గవర్నర్ నియామ కంపై స్టే ఇవ్వాలని కోరారు. ఆ తర్వాత గవర్నర్ తరపు న్యాయవాది వాదిస్తూరాజ్యాంగంలోని ఆర్టికల్ 361 ప్రకారం పిటిషన్‌కు విచారణార్హత లేదని విన్నవించారు.నామినేటెడ్ ఎమ్మెల్యేలుగా నియామకాలకు సంబంధించి కొన్ని మార్గద ర్శకాలు ఉంటాయని, వాటి ప్రకారమే గవర్నర్ తిరస్కరించారని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇదిలాఉండగా , నామినేటెడ్ ఎమ్మెల్సీల ఫైలును నిరుడు సెప్టెంబర్ 19న గవర్నర్ తిరస్కరించిన విషయం తెలిసిందే.

# పార్లమెంట్ ఎన్నికలపై మంత్రులతో చర్చలు

## పొంగులేటి ఇంటికి వెళ్లిన దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్,జనవరి24,ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ రెవెన్యూ, గృహనిర్మాణ,సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటికి బుధవారం వెళ్ళారు. పొంగులేటి ఆమెను అతిథి మర్యాదలతో సత్కరించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహంపై వారిద్దరు చర్చించారు. ముఖ్యంగా తెలంగాణలో సమకాలిన రాజకీయాలు కాంగ్రెస్‌కు అనుకూల పరిస్థితులు కార్యకర్తలను ఎన్నికలకు సమాయత్త పరచడం అంశంపై వారిద్దరు చర్చించారు. అసెంబ్లీ ఎన్నికల కంటే రెట్టింపు ఉత్సాహంతో పనిచేసేలా కార్యకర్తలను తయారిస్తామని శ్రీనివాసరెడ్డి హామి ఇచ్చారు. శ్రీనివాసరెడ్డి ఆహ్వానం మేరకు ఆమె ఆయన నివాసంకు వెళ్ళారు.

# పలువురు ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో ఓ వెలుగు వెలిగి కీలక స్థానాల్లో పనిచేసి ప్రస్తుతం వెయిటింగ్‌లో ఉన్న పలువురు ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లనిస్తూ ప్రభుత్వం ఉతనతర్వులు జారీ చేసింది. 1997 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి ఎన్ శ్రీధర్‌ను ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమిస్తూ బుధవారం ప్రభుత్వం జీవో జారీ చేసింది. అదేవిధంగా డి.అమోయ్‌కుమార్‌ను పశుసంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీగా నియమించగా, టి వినయ్ కృష్ణారెడ్డిని వైద్యఆరోగ్య శాఖ జాయింట్ సెక్రటరీగా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న హరీష్‌ను ఆర్ అండ్ బీ జాయింట్ సెక్రటరీగా, పి కాత్యాయనీదేవిని టీఎస్ఐఆర్డీ సీఈవోగా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న మరో నాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి సుశీల్‌కుమార్‌ను గనుల శాఖ డైరెక్టర్‌గా నియమిసూనత సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆస్ట్రేలియా ఓపెన్‌లో చైనా స్టార్ రికార్డుల జోరు!

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో చైనా యువతి కిన్వెన్‌జెంగ్ చెలరేగింది. టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో 12వ సీడ్‌గా ఉన్న 21 ఏండ్ల జెంగ్ మెల్‌బోర్న్‌లోని రాడ్ లీవర్ ఎరీనా వేదికగా బుధవారం ముగిసిన మహిళల సింగిల్స్ రెండో క్వార్టర్స్‌లో నెగ్గి సెమీఫైనల్స్‌కు అర్హత



పొందింది. క్వార్టర్స్‌లో చైనాయువతి 6-7, 6-3,6-1 తేడాతో ఆన్‌సీడెడ్ రష్యా క్రీడాకారిణి అన్నా కలిన్స్కియాను ఓడించింది. ఈ విజయంతో జెంగ్ తొలిసారి గ్రాండ్ స్లామ్ సెమీస్‌కు అర్హత సాధించింది. గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో ఆమె అత్యుత్తమ ప్రదర్శన యుఎస్ ఓపెన్‌లో క్వార్టర్స్‌కు చేరడమే. క్వార్టర్స్‌లో నెగ్గడంతోజెంగ్ పలు రికార్డులు బ్రేక్‌చేసింది. గ్రాండ్ స్లామ్ చరిత్రలో సెమీస్‌చేరిన నాలుగో చైనాటెన్నిస్‌క్రీడాకారిణిగా నిలిచింది. అంతకు ముందు జెంగ్‌జీ, లినా, పెంగ్‌షుయ్‌లు మాత్రమే ఈరికార్డుసాధించారు. అత్యంత పిన్నవయస్కురాలిగా మరో రికార్డుసాధించింది. కిన్వెన్ సెమీస్‌చేరడంతో ఆసియానుంచి పురుషులు,మహిళల గ్రాండ్‌స్లామ్ టోర్నీలో 22 ఏళ్లకంటేముందే సెఓమీస్‌చేరిన నాలుగోటెన్నిస్ ప్లేయర్‌గా నిలిచింది. అంతకుముందు కజుకో సవమత్సు(జపాన్), దక్షిణకొరియాకు చెందిన చుంగ్ హీయోన్, జపాన్‌కు చెందిన నవోమి ఒసాకాల తర్వాత కిన్వెన్ నిలిచింది. క్వార్టర్స్‌లో గెలిచిన జంగ్ సెమీస్‌లో ఉక్రెయిన్ ప్లేయర్ దయానా యెస్ట్రెమ్‌స్కాతో తలపడుతుంది. మరో సెమీస్‌లో నాలుగో సీడ్ కోకోగాఫ్ రెండోసీడ్ డిఫెండింగ్ ఛాంపియన్ అరీనా సబలెంకతో ఢీకొడుతుంది.

# ఇంగ్లండ్‌తో తొలిటెస్ట్‌కు టీమిండియా రెడీ!

## నేడు ఉప్పల్‌లో భారత్ వర్సెస్ ఇంగ్లండ్



**హైదరాబాద్:** సఫారీ గడ్డపై దక్షిణాఫ్రికా సిరీస్ సమంచేసి ఆఫ్ఘన్‌ను 3-0తో చిత్తుచేసిన రోహిత్‌సేన మరో పోరుకు రెడీ అయింది. ఇంగ్లండ్‌తో స్వదేశంలో ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా నేటినుంచి తొలిటెస్టుప్రారంభం అవుతుంది. అయితే భారత్‌లో భారత్‌ను ఓడించాలంటే ఏజట్టు కయినాకష్టమే. పుష్కరాలనుంచి టీమిం డియాకు తిరుగు లేదు. చివరిగా మన జట్టు ఓడింది ఇంగ్లండ్‌చేతిలోనే. ఇంగ్లండ్ బాజ్‌బాల్ విధానం భారత్‌లోని స్పిన్ పిచ్‌లపై ఎలా పనిచేస్తుందని క్రికెట్ ప్రపంచమంతా ఉత్కంఠగా ఎదురు చూస్తోంది. ఇంగ్లండ్ ఈసారి వ్యూహాత్మ కంగా బరిలోకి దిగుతోంది. తొలిటెస్టు ప్రారంభంకు ఒకరోజు ముందే తుదిజట్టు ప్రకటించింది. ఒకే ఒక్క పేసర్‌తోముగ్గురు స్పిన్నర్లతో ఆడుతుంది. 1962 తర్వాత ఒకపేసర్‌తో బరిలతోకి దిగడం ఇదేప్రథమం. వ్యక్తిగత కారణాలపై కోహ్లీ తొలి రెండు టెస్టులకు దూరం కావడంతోభారత జట్టు కూర్పుగురించే అందరి ఆలోచన. గతంలోలాగా కెప్టెన్ రోహిత్‌శర్మ, యశస్వి జైస్వాల్‌లు ఓపెనర్లుగా వస్తున్నారు.

గిల్ మూడోస్థానంలో వస్తాడు. కోహ్లీప్లేస్‌లో శ్రేయస్ అయ్యర్ బరిలోకి దిగొచ్చు. స్పిన్‌లో సమర్థవంతంగా బ్యాటింగ్‌చేస్తాడు. దీనితోశ్రేయస్ నాలుగో స్థానం సుమారు ఖరారయినట్లే. కెఎల్‌రాహుల్ ఐదోప్లేస్, కీపర్‌గా కెస్‌భరత్ తుదిజట్టులో ఉండొచ్చని అంచనా. ధ్రువ్‌జురేల్‌కూడా కీపర్‌గా అందుబాటులోఉంటాడు. ఆరోస్థానంలో భరత్, ఏడెనిమిదిస్థానాల్లో రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్ బరిలోకి వస్తారు. మూడో స్పిన్నర్‌గా జట్టులో చోటుకోసం అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్‌లమధ్య పోటీ ఉంది. ఇద్దరు పేసర్లుగా బుమ్రా, సిరాజ్‌లు బరిలోకి వస్తున్నారు. తుదిజట్టుగా రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్,కెఎల్‌రాహుల్, కెస్‌భరత్, రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌లుంటారు. ఇంగ్లండ్ తుదిజట్టులో జాక్‌నరకాలే, బెన్‌డకెట్, ఒల్లీపోప్, జోరూట్, జానీ బెయిర్‌స్టో, బెన్‌స్టోక్స్, బెన్‌ఫోక్స్, రెహ్మాన్ అహ్మద్,మార్క్‌వుడ్, టామ్ హార్ట్లీ, జాక్‌లీచ్‌లుంటారు.



# ఒకే ఒక్క పేసర్‌తో ఇంగ్లండ్ జట్టు తొలిటెస్ట్‌కు రెడీ

**హైదరాబాద్:** ఒకే ఒక్క పేసర్‌తో ఇంగ్లండ్‌జట్టు భారత్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో తొలిటెస్టుమ్యాచ్‌కు సిద్ధం అవుతోంది. ఉప్పల్ స్టేడియంలోజరిగే తొలిటెస్టుకు పిచ్‌స్పిన్‌కు అనుకూలించే ఛాన్స్ ఉందని ముగ్గురు స్పిన్నర్లకు ఫైనల్ ఎలెవన్‌లో చోటుఇచ్చింది. ఇంగ్లండ్ వెటరన్ పేసర్‌జేమ్స్ ఆండర్సన్ తోపాటు రాబిన్సన్‌కూడా బెంచ్‌కే పరిమితం కానున్నారు. బెన్‌స్టోక్స్ సేన తరపున ఒక్కడే స్పెషలిస్టుపేసర్‌ను ఎంచుకోడం అందుకు మార్క్‌వుడ్‌ను ఎంపికచేయడం గమనార్హం. స్పిన్‌కు అనుకూలం అంచనాలతో బెన్‌స్టోక్స్, రిహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీ, జాక్‌లీచ్‌ను తుదిజట్టులో ఉంచాడు. జాక్‌లీచ్‌కు భారత్‌పిచ్‌లపై ఆడిన అనుభవం ఉంది. అహ్మద్ రెండేళ్లక్రితమే టెస్టుల్లో ఎంట్రీ ఇచ్చాడు. 24 ఏళ్ల టామ్ హార్ట్లీ నేటి టెస్టుతోనే అరంగేట్రంచేస్తున్నాడు. జట్టులో జోరూట్‌కూడా పార్ట్‌టైమ్ స్పినర్‌గా వచ్చేఛాన్స్ ఉంది. ఇక స్పెషలిస్టు బానయటర్లుక్రాలే, డకెట్, పోప్, రూట్, బెయిర్‌స్టోలు ఉన్నారు. ఆల్‌రౌండర్‌గా బెన్‌స్టోక్స్, వికెట్‌కీపర్‌బ్యాటర్ బెన్‌ఫోక్స్, ముగ్గురు స్పిన్నర్లు ఒకనకపేసర్‌తో ఉప్పల్‌లో బజ్‌బాల్‌మోగించనుంది. తొలిటెస్టుకోసం మ్యాచ్‌ముందు రోజుమాత్రమే ఇసిబి జట్టుప్రకటించింది. జాక్‌నరకాలే, బెన్‌డకెట్, ఓలీపోప్, జోరూట్, జానీ బెయిర్‌స్టో,బెన్‌స్టోక్స్, బెన్‌ఫోక్స్, రిహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీ, మార్క్‌వుడ్, జాక్‌లీచ్‌లుంటారు.

# పిసిబి తాత్కాలిక చైర్మన్‌గా షాఖవార్



**కరాచి:** పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు తాత్కాలిక చైర్మన్‌గా సుప్రీం కోర్టు న్యాయవాది షాఖవార్ నియమితులయానయరు. షాఖవార్ పీసీబీ ఎన్నికల కమిషనర్‌గా కూడా పనిచేస్తున్నారు. ఈనెల 20వతేదీ పీసీబీ ఛైర్మన్ పదవికి జకా అష్రఫ్ రాజీనామాచేసారు. పదవి చేపట్టి ఏడాది కాకముందే పీసీబీ మేనేజ్‌మెంట్‌కమిటీనుంచి అష్రఫ్ వైదొలిగారు. ఆతడి స్థానాన్ని షాఖవార్ భర్తీచేయనున్నారు. పాక్ తాత్కాలిక ప్రధానమంత్రి అన్వరుల్ హక్ కాకర్ ఆదేశాలు జారీచేసారు. వచ్చేనెలలో జరగనున్న పీసీబీ ఎన్నికలవరకూ షాఖవార్ ఈ పదవిలో కొనసాగనున్నారు. పీసీబీ కొత్త అధ్యక్షుడి రేసులో పంజాబ్‌ప్రావిన్స్ తాత్కాలిక ముఖ్యమంత్రి మొహ్సిన్ నఖ్వీముందంజలో ఉన్నారు. ఇక పాకిస్థాన్‌క్రికెట్ జట్టు విషయానికి వస్తే గత కొన్నిరోజులుగా దారుణప్రదర్శన కనబరుస్తోంది. వన్డే వరల్‌నడకప్ 2023నుంచి పాకిస్థాన్ చెప్పుకోదగ్గప్రదర్శన చేయలేదు. ప్రపంచ కప్ తర్వాత ఆస్ట్రేలియా, విండీస్ పర్యటనల్లోను ఘోర ఓటమిలను చవిచూసింది.



# టెన్నిస్ స్టార్ బోపన్నకు అరుదైన రికార్డు

**మెల్‌బోర్న్:** భారత టెన్నిస్‌స్టార్ రోహన్ బోపన్న రికార్డు సాధించాడు. పురుషుల డబుల్స్ టెన్నిస్ చరిత్రలో ప్రపంచ నంబర్‌వన్‌గా నిలిచిన అతిపెద్ద వయస్కుడిగా రికార్డు పొందాడు. 43 ఏళ్ల బోపన్న ఆస్ట్రేలియా ఓపెన్‌లో సెమీఫైనల్స్‌కు అర్హత సాధించి ఈ ఘనత అందుకున్నాడు. అయితే ఆస్ట్రేలియా ఓపెన్‌ముగిసిన అనంతరం తాజా ర్యాంక్‌లను అధికారికంగా ప్రకటిస్తారు. ఆసీస్ ఓపెన్‌లో మెన్స్ డబుల్స్‌లో మాథ్యూ ఎబ్డెన్‌తోకలిసి రోహన్ బోపన్న బరిలోకిదిగాడు. తన కెరీర్‌లో ఉత్తమ ర్యాంక్ అయిన మూడో స్థానంతో ఈగ్రాండ్‌స్లామ్‌లోకి వచ్చాడు. తన భాగస్వామితో వరుస విజయాలతో దూసుకుపోతున్నాడు. క్వార్టర్‌ఫైనల్‌లోనూ ఈ జోడీ అదరగొట్టింది. అర్జెంటీనా జంట మాక్సిమో గొంజాలెజ్, ఆండ్రూ మోల్టెనిపై బోపన్నజోడి 6-4, 7-6 వరుస సెట్లతో ఆధిపత్యం చెలాయించారు. 46 నిమిషాలపాటు సాగిన ఈపోరులో ప్రత్యర్థికి బోపన్నజోడీ ఛాన్స్ ఇవ్వకుండా సెమీఫైనల్స్‌కు వెళ్లారు. ఈ క్రమంలో బోపన్న ప్రపంచ నంబర్‌వన్ ర్యాంకును అందుకున్నాడు. అయితే డబుల్స్‌లో వరల్డ్‌నంబర్‌వన్ ర్యాంక్‌ను సాధించిననాలుగో భారతక్రీడాకారుడిగా రోహన్ బోపన్న రికార్డుసాధించాడు. అంతకుముందు భారత్‌తరపున లియాండర్‌పేస్ మహేశ్‌భూపతి, సానియా మీర్జాలు ఈ ఘనత సాధించారు. సెమీస్‌కు చేరడంతో మాథ్యూ ఎబ్డెన్‌కూడా తన ర్యాంకు మెరుగుపరుచుకున్నాడు. రెండో ర్యాంక్‌కు చేరాడు.

# బంగ్లాబౌలర్ మరుఫ్‌మ్రిదాకు ఐసిసి ఝలక్



**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాలో జరుగుతున్న అండర్19 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ బౌలర్ మరుఫ్ మ్రిదాపై ఐసిసి క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. జనవరి 20న మాంగాంగ్ ఓవల్‌లో ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో మరుఫ్ ఐసిసి నిబంధనలోని 2.5 అధికరణాన్ని ఉల్లంఘించాడు. ఈప్రకారం బ్యాటర్‌ను ఔట్‌చేసినపుడు వారిని అవమానించేలా ప్రవర్తించినా దూకుడుగా స్పందించినా అసభ్యకరమైన భాష వాడినా చర్యలు తీసుకుంటారు. భారత ఇన్నింగ్స్‌లోని 44వ ఓవర్‌లో వికెట్‌కీపర్ అరవెల్లి అవినాశ్‌ను ఔట్‌చేసిన తర్వాత మరుఫ్‌మ్రిదా వాడిన అసభ్య పదజాలంపై అంపైర్లు ఐసిసికి ఫిర్యాదుచేయగా ఆతడు తప్పును అంగీకరించడంతో విచారణలేకుండానే చర్యలు తీసుకుంది. గడచిన 24 నెలల్లో ఇది మొదటి ఉల్లంఘన కావడంతో ఒక డీమెరిట్‌పాయింట్‌ను ఆతనికి జోడించినట్లు ఐసిసి ప్రకటించింది. ఈమ్యాచ్‌లో మరుఫ్ మ్రిదా ఐదు వికెట్లు తీసినా ఇండియా ఏడు వికెట్లనష్టానికి 251 పరుగులుచేసింది. ఛేదనలో బంగ్లా టీమ్ 167 పరుగులకే కుప్పకూలింది.

# వాణిజ్యం

# డిహెచ్‌ఎఫ్‌ఎల్ బ్యాంకు లోన్ స్కామ్..

## నిందితులకు బెయిల్ రద్దు చేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, జనవరి 24:** దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (డిహెచ్‌ఎఫ్‌ఎల్), దాని మాజీ ప్రమోటర్లు కపిల్ వాధ్వాన్, దీరజ్ వాధ్వాన్‌పై సిబిఐ కేసు నమోదు చేసిన విషయం విదితమే. యూనియన్ బ్యాంకు నేతృత్వంలోని కన్సార్షియాన్ని రూ.34,615 కోట్ల మేర డిహెచ్‌ఎఫ్‌ఎల్ మోసగించిందన్న అభియోగాలపై సిబిఐ గతంలో కేసు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించి కపిల్, ధీరజ్‌లకు ఢిల్లీ హైకోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను సుప్రీంకోర్టు బుధవారం రద్దు చేసింది. జస్టిస్ బేల ఎం త్రివేదితో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. నిందితులకు బెయిల్ మంజూరు చేయడంలో హైకోర్టు, ట్రయల్ కోర్టు ఇంకాస్త మెరుగ్గా స్పందించాల్సిందని సుప్రీంకోర్టు తెలిపింది. డిహెచ్‌ఎఫ్‌ఎల్ లోన్ స్కామ్‌కు సంబంధించి సమగ్ర దర్యాప్తు జరిపిన సిబిఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. సిఆర్‌పిసి ప్రకారం 90 రోజుల దర్యాప్తు గడువు లోపు క్రిమినల్ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయడంలో విఫలమైతే నిందితులకు బెయిల్ మంజూరు చేసే అవకాశం ఉంది. అయితే ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన 88వ రోజు సిబిఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా, ట్రయల్ కోర్టు నిందితులకు కోర్టు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేసింది. దాన్ని సవాలు చేస్తూ అధికారులు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఈ తీర్పు వెలువడినట్లు తెలిసింది.



అసలేం జరిగిందంటే, డిహెచ్‌ఎఫ్‌ఎల్ మోసాలు 2019 జనవరి నుంచి వెలుగులోకి రావడం మొదలైంది. ఈ సంస్థ నిధులు మళ్లిస్తోందంటూ ప్రసార మాధ్యమాల్లో వార్తలు వచ్చాయి. డిహెచ్‌ఎఫ్‌ఎల్‌పై 'ప్రత్యేక ఆడిట్' నిర్వహించాలంటూ కెపిఎమ్‌జి సంస్థను 2019 ఫిబ్రవరి 1న బ్యాంకులు నియమించాయి. 2015 ఏప్రిల్ 1-2018 డిసెంబరు మధ్యకాలానికి, ఆ సంస్థ ఖాతా పుస్తకాలపై సమీక్ష నిర్వహించాలని కెపిఎమ్‌జిని అప్పట్లో కోరారు. కపిల్, ధీరజ్ వాధ్వాన్‌లు దేశం విడిచిపెట్టకుండా ఉండేందుకు 2019 అక్టోబరు 18న 'లుక్‌అవుట్ సర్క్యులర్'లను బ్యాంకులు జారీచేశాయి. కెపిఎమ్‌జి నిర్వహించిన ఆడిట్‌లో రుణాలు, అడ్వాన్సులు పొందిన తర్వాత డిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెందిన సంస్థలు, వ్యక్తులు, డైరెక్టర్ల ఖాతాలకు నిధుల మళ్లింపు జరిగిందని తేలినట్లు యూనియన్ బ్యాంకు పేర్కొంది.

## ఉద్యోగులపై మితిమీరిన నిఘా..

### అమెజాన్‌కు భారీ జరిమానా

**పారిస్, జనవరి 24:** ఇ-కామర్స్ సంస్థ అమెజాన్‌కి ఫ్రాన్స్ డేటా ప్రొటెక్షన్ ఏజెన్సీ సిఎన్ఐఎల్ భారీ జరిమానా విధించింది. ఉద్యోగుల పనితీరుపై మితిమీరిన నిఘా ఉంచినందున 32మిలియన్ యూరోలు అంటే దాదాపు రూ.280కోట్లు చెల్లించాలని ఆదేశించింది. యూరోపియన్ యూనియన్ జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్ (జిడిపిఆర్) ప్రకారం ఉద్యోగుల వ్యక్తిగత డేటా సేకరణ, వినియోగంపై వారి అనుమతి తప్పనిసరి. నిబంధనలకు విరుద్ధంగా అమెజాన్ డేటాను సేకరించినట్లు సిఎన్ఐఎల్ ఆరోపించింది. దీనిపై ఉద్యోగుల నుంచి అందిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపి జరిమానా విధించినట్లు తెలిపింది. వినియోగదారులు ఆర్డర్ చేసే ఉత్పత్తుల వివరాలను నమోదు చేసే స్కానింగ్ యంత్రాల ద్వారా నిఘా ఉంచినట్లు తెలిపింది. పది నిమిషాల కంటే ఎక్కువ సమయం అవి పనిచేయకుంటే యాజమాన్యానికి అలర్ట్ మెసేజ్ పంపుతాయని, వాటి ఆధారంగా ఉద్యోగి పనితీరుని విశ్లేషిస్తున్నట్లు వెల్లడించింది. దాంతోపాటు పని ప్రదేశంలో ఉద్యోగులు ఎంతసేపు ఉంటున్నారనే సమాచారం సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ తరహా నిఘా వల్ల సిబ్బంది తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని వెల్లడించింది. కాగా దీనిపై అమెజాన్ తనచర్యలను సమర్థించుకుంది. వినియోగదారులకు మెరుగైన సర్వీసులను అందించేందుకు, డెలివరీలో నిఘా వ్యవస్థ తప్పనిసరిగా ఉండాలని సంస్థ అధికార ప్రతినిధి తెలిపారు. ఉద్యోగులపై నిఘా కోసం ఈ డేటా ఉపయోగిస్తున్నారనే ఆరోపణలను తోసిపుచ్చారు.

## జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ వాటాల కొనుగోలుకు కాంపిటీషన్ కమిషన్ ఓకే!

**ముంబై, జనవరి 24:** చాలా కాలంగా జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఆటోమోటివ్ రంగంలోకి ప్రవేశించాలని చూస్తున్నట్లు కొన్ని కథనాలు వస్తున్నాయి. అయితే తాజాగా ఇందుకు సంబంధించిన చట్టపరమైన అనుమతులు లభించాయి. జెఎస్‌డబ్ల్యూ వెంచర్స్ సింగపూర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎంజీ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వాటాల కొనుగోలుకు కాంపిటీషన్ కమిషన్‌ఆఫ్ ఇండియా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ సుమారు 38 శాతం వాటా మూలధనాన్ని కొనుగోలు చేసేందుకు ఆమోదం లభించింది. జెఎస్‌డబ్ల్యూ వెంచర్స్ అనేది జెఎస్‌డబ్ల్యూ ఇంటర్నేషనల్ ట్రేడ్‌కార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ పూర్తి-యాజమాన్య అనుబంధ సంస్థ. భారతదేశంలో విలీనం చేయబడిన ఎంజి మోటార్ ఇండియా ప్రాథమికంగా 'ఎంజి' బ్రాండ్ కింద ప్యాసింజర్ కార్లు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, విక్రయాల్లో నిమగ్నమై ఉంది. గత యేడాది నవంబర్‌లో చైనాకు చెందిన సయిక్ మోటార్, జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఒక వ్యూహాత్మక జాయింట్ వెంచర్‌ను ప్రకటించాయి.



జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఎంటి మోటార్ ఇండియాలో 35శాతం వాటాను దక్కించుకుంది. ఇండియాలో ఎంజి మోటార్ వృద్ధి, పరివర్తనపై దృష్టిసారించడం, ఆటోమొబైల్స్‌లో వనరులను, కొత్త సాంకేతికతను ఒకచోట చేర్చడం అనే లక్ష్యంతో జాయింట్ వెంచర్ సంతకం చేయబడింది. స్థానికంగా సోర్సింగ్, ఛార్జింగ్ మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉత్పత్తి సామర్థ్యం విస్తరణ, గ్రీన్ మొబిలిటీకి ప్రాధాన్యతనిస్తూ విస్తృత శ్రేణి వాహనాలను ప్రవేశపెట్టడంపై దృష్టిసారించాలని నిర్ణయించారు.

## బీమా రంగంలో మరిన్ని విలీనాలు, కొనుగోళ్లు

**న్యూఢిల్లీ, జనవరి 24:** బీమా రంగం నుంచి రానున్న కాలంలో మరికొన్ని కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్ట్ కావొచ్చని, విలీనాలు, కొనుగోళ్ల లావాదేవీలు చోటు చేసుకుంటాయని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ అంచనా వేసింది. 2022-23లో బీమా రంగంలో రూ.1,930 కోట్ల లావాదేవీలు నమోదైనట్లు తెలిపింది. ఈ మేరకు ఒక నివేదికను విడుదల చేసింది. భారత్ మెరుగైన వృద్ధి అవకాశాలు బీమా కంపెనీల నిధుల సమీకరణకు మద్దతునిస్తోందని, దీంతో బలహీన అండర్ రైటింగ్ లాభదాయకతను అవి అధిమించగలుతున్నాయని తెలిపింది. 2022-23లో బీమా రంగం చెల్లించిన మూలధనం రూ.75,300 కోట్లకు పెరిగిందని, 2021-22 నాటికి ఇది రూ.73,400 కోట్లుగా ఉన్నట్లు పేర్కొంది. 2.6 శాతం వృద్ధి



చెందింది. ఇదే తరహాలో మరిన్ని విలీనాలు, కొనుగోళ్లు, ఐపిఒలు వస్తాయని అంచనా వేస్తున్నట్లు, దీంతో భారత బీమా రంగం కేపిటల్ అడెక్వెసీ, ఆర్థిక సౌలభ్యత మెరుగుపడుతుందని తెలిపింది. విదేశీ బీమా సంస్థలు భారత భీమా మార్కెట్లో తమ పెట్టుబడులను కొనసాగిస్తాయని, ఇప్పటికే భారత కంపెనీలతో ఉన్న జాయింట్ వెంచర్లలో వాటా పెంచుకునేందుకు ఆసక్తి చూపిస్తాయని అంచనా వేసింది.

## టెక్ మహీంద్రా లాభం 510.4 కోట్లు

**ముంబయి, జనవరి 24:** కార్పొరేట్ ఐటి సేవల సంస్థ టెక్ మహీంద్రా నికరలాభాల్లో క్షీణత నమోదయింది. నికరలాభం 510.4 కోట్లుగా ఉంది. డిసెంబరు త్రైమాసికంలో కంపెనీ పనితీరు ఎంతమాత్రం ఆశాజనకంగా లేదు. మహీంద్రాగ్రూప్ కంపెనీ అయిన టెక్ మహీంద్రా నికరలాభం 1296.6 కోట్లుగా గత ఏడాది ఉంది. అలాగే గత త్రైమాసికంలో 493.9 కోట్లుగా నమోదయింది. మొత్తం కార్యకలాపాలనుంచి రాబడులు 4.6శాతం క్షీణించి 13,101 కోట్లుగా ఉంది. గత ఏడాది ఇదే కాలంలో 13,734 కోట్లుగా ఉన్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. నిర్వహణ లాభంలో కూడా భారీ క్షీణత ఉంది. మార్జిన్ గత ఏడాది 12శాతం నుంచి 5.4శాతానికి దిగజారింది. కంపెనీ షేర్లు 3.09శాతం పెరిగి 1407.05 చొప్పున బిఎస్ఇలో ట్రేడ్ అయ్యాయి.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, జనవరి 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. సూచీల్లో అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లలో అమ్మకాల ఒత్తిడితో మంగళవారం భారీగా నష్టపోయిన సూచీలు, ఆయా షేర్లలో కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో తిరిగి బుధవారం కోలుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 689.76 పాయింట్లు పెరిగి 71,060.31 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 215.15 పాయింట్లు పెరిగి 21,453.95 పాయింట్ల పెరిగింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.12గా ఉంది. టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా వంటి షేర్లు లాభపడ్డాయి. ఐసిఐసిఐ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. యూరప్ మార్కెట్లు కూడా లాభాల్లోనే ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.88 డాలర్ల వద్ద, బంగారం ధర 2033 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. సోనీతో డీల్ రద్దవ్వడంతో మంగళవారం నష్టాపోయిన జీ ఎంటర్‌టైన్ మెంట్ షేర్లు



ఇవాళ కాస్త కోలుకున్నాయి. ఎన్ఎస్ఇలో జీ షేర్లు 6.28 శాతం పెరిగి 165.75 వద్ద ముగిసాయి.


## అంచనాలను అధిగమించిన బజాజ్ ఆటో

**ముంబై, జనవరి 24:** బజాజ్ ఆటో నికరలాభాలు 37శాతం పెరిగాయి. మార్కెట్ అంచనాలను సైతం అధిగమించాయి. దేశీయ మార్కెట్‌లో జరిగిన టూ వీలర్ అమ్మకాలు ఎగుమతులు తగ్గినా కొంత మద్దతునిచ్చాయి. కంపెనీ నికరలాభం 37శాతం పెరిగి 2042 కోట్లుగా ఉంది. మార్కెట్ సర్వే ప్రకారంచూస్తే 1932 కోట్లు వస్తుందన్న అంచనాలను అధిగమించింది. రాబడులు 30శాతం పెరిగి 12,113.5 కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంలో 11,777 కోట్లుగా ఉంది. నిర్వహణ లాభం కూడా 37 శాతం పెరిగి 2430 కోట్లకుచేరింది. గతంలో ఈ లాభం 2285కోట్లుగా మాత్రమే ఉంది. నిర్వహణ మార్జిన్ కూడా 19.07శాతం నుంచి 20.05శాతానికి పెరిగింది. దేశీయ మార్కెట్లలో టూవీలర్ సేల్స్ భారీగా పెరిగాయి. బజాజ్ ఆటో టూవీలర్ అమ్మకాలు 22శాతం పెరిగి 10.4 లక్షల యూనిట్లు ఈ త్రైమాసికంలో అమ్మకాలు జరిగాయి. దేశీయంగా అమ్మకాలు 44 శాతం పెరిగితే ఎగుమతులు 3శాతం దిగజారాయి. త్రీవీలర్ బిజినెస్‌లో కూడా దేశీయ డిమాండ్ భారీగానే ఉంది. మొత్తం త్రీవీలర్ అమ్మకాలు 22శాతం పెరిగి 1.61 లక్షల యూనిట్లకు చేరాయి. ఈ త్రైమాసికంలోనే 38శాతం పెరిగాయి. ఎగుమతులు మాత్రం 12శాతం క్షీణించాయి. ఇపుడు విద్యుత్ త్రీవీలర్లకు డిమాండ్ పెరగడంతో ఆ రంగంవైపు బజాజ్ ఆటో ఫోకస్ పెంచింది. త్రైమాసిక ఫలితాలు ఆశించినస్థాయిలో ఉండటంతో బజాజ్ ఆటో 1.55శాతం షేర్లు పెరిగి 7205.75 చొప్పున ట్రేడ్ అయ్యాయి. బెంచ్‌మార్క్ నిఫ్టీ ఒకటిశాతం పెరిగితే బజాజ్ 1.55 శాతం పెరిగింది.



## వేడుక్కుతున్న డిస్నీ-రిలయన్స్ డీల్..

**ముంబై, జనవరి 24:** జీ ఎంటర్‌టైన్‌మెంట్ సోనీ గ్రూపుల భారతీయ వ్యాపార విలీన ఒప్పందం రద్దు అయిన తర్వాత ఇప్పుడు డిస్నీ స్టార్ రిలయన్స్ ఇండస్ట్రీస్ డీల్‌పై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది డిస్నీ విలువపై ప్రభావం చూపుతుందని భయపడుతున్నట్లు తెలుస్తోంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ కోసం జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్




ద్వారా 1.5 బిలియన్ డాలర్ల సబ్-లైసెన్సింగ్ ఒప్పందంపై వివాదం రిలయన్స్ డిస్నీ స్టార్‌ను డౌన్ గ్రేడ్ చేయడంపై ఆందోళన రేకెత్తించింది. డిస్నీ స్టార్‌తో జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఐసిసి ఒప్పందం సందిగ్ధంలో ఉంది. డిస్నీ స్టార్ 2024 నుంచి 2027 వరకు భారతదేశం కోసం ఐసిసి టివి, డిజిటల్ హక్కులను 3 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన విషయం విదితమే. సబ్-లైసెన్స్‌కు బదులుగా డిస్నీకి అవసరమైన బ్యాంకు గ్యారెంటీని జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వలేదని ఇటీవల నివేదించబడింది. సోనీ-జెడ్ విలీన వివాదాన్ని ఐసిసి టివి డీల్‌కు సంబంధించిన డిస్నీ స్టార్ వాల్యుయేషన్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపే దృష్ట్యా రిలయన్స్ ఇండస్ట్రీస్ నిశితంగా పరిశీలిస్తోందని సోర్సెస్ తెలిపింది. డిస్నీ స్టార్ కోసం రిలయన్స్ రెండు వాల్యుయేషన్ అవుట్‌లుక్‌లను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. దీనిపై రెండు కంపెనీలు కామెంట్ చేసేందుకునిరాకరించాయి. ఇటీవల రిలయన్స్-డిస్నీ భారతీయ వ్యాపార విలీనానికి గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ కంపెనీ వాల్ట్ డిస్నీతో నాన్-బైండింగ్ ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఒప్పందంలో 51శాతం నగదు చెల్లింపు రూపంలో మిగిలిన 49శాతం వాటా బదిలీ ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14